## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:302 | మంగళవారం , జూన్ 3, 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00




# పదేళ్లలో నిర్లక్ష్యానికి గురైన
## వ్యవస్థలను చక్కదిద్దుతున్నాం: సీఎం రేవంత్‌రెడ్డి




హైదరాబాద్: రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే తమ అజెండా అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తాము బాధ్యతలు చేపట్టేనాటికి ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని చెప్పారు. పదేళ్లపాటు నిర్లక్ష్యానికి గురైన వ్యవస్థలను చక్కదిద్దుతున్నామన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో సీఎం పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆ తర్వాత పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రేవంత్‌రెడ్డి మాట్లాడారు.

### మహిళలకు క్యూఆర్ కోడ్.. ఉచితంగా వైద్యపరీక్షలు

"తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు మహిళలు మూలస్తంభాలు. కోటిమంది మహిళలను కోటీశ్వరులుగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. వారికి రూ.21వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు ఇచ్చాం. పాఠశాలల నిర్వహణ మహిళలకే అప్పగించాం. రుణాలిచ్చి బస్సులు కొనుగోలు చేయించాం. మహిళా సంఘాల బస్సులను ఆర్టీసీకి అద్దెకు తీసుకుని వాళ్లకి ఆదాయం కల్పిస్తున్నాం. క్యూఆర్ కోడ్ కార్డు ఇచ్చి మహిళలకు ఉచితంగా వైద్యపరీక్షలు చేయించే పథకాన్ని తీసుకొస్తాం. 2లో..

- »కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.
- »మహిళలకు ?21 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు అందించారు.
- »పాఠశాలల నిర్వహణను మహిళలకు అప్పగించారు.
- »మహిళా స్వయం సహాయక సంఘాల బస్సులను ఆర్టీసీకి అద్దెకు ఇవ్వడం ద్వారా వారికి ఆదాయం కల్పిస్తున్నారు.
- »క్యూఆర్ కోడ్ కార్డు ద్వారా మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు చేయించే పథకాన్ని ప్రవేశపెట్టనున్నారు.

## తెలంగాణ అవతరణ దినోత్సవం







### ఆగస్టు 15 నాటికి భూసమస్యలు పరిష్కరిస్తాం: పొంగులేటి




## 'జనసేన'కు జన్మ..
### నాకు పునర్జన్మ ఇచ్చిన నేల తెలంగాణ:

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ రాష్ట్ర ప్రజలకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు.




### 'జై తెలంగాణ' నినాదం ఓ పార్టీది కాదు: మంత్రి శ్రీధర్‌బాబు

'జై తెలంగాణ' రాష్ట్ర ప్రజల నినాదమని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. 'జై తెలంగాణ' నినాదంపై ఒకరు పేటెంట్ ఏమీ తీసుకోలేదన్నారు.




## కొల్లేరు వాసుల సమస్యను
## మానవీయ కోణంలో పరిష్కరించాలి:

**పర్యావరణ పరంగా కీలకమైన కొల్లేరు సరస్సును తప్పక రక్షించుకోవాలని సీఎం చంద్రబాబు అన్నారు.**



- కొల్లేరు పరిరక్షణ ప్రాధాన్యత: పర్యావరణం పరంగా కీలకమైన కొల్లేరు సరస్సును తప్పక రక్షించుకోవాలని సీఎం చంద్రబాబు అన్నారు.
- కొల్లేరు వాసుల సమస్యలు: కొల్లేరు వాసుల సమస్యలను మానవీయ కోణంలో పరిష్కరించాలని సూచించారు.
- కాంటూరు పరిధి వల్ల 3 లక్షల మంది ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు.
- కాలుష్య నివారణ: కొల్లేరు కాలుష్యం కాకుండా డ్రైన్ వాటర్‌కు ట్రీట్‌మెంట్ జరగాలని ఆదేశించారు.
- ఆక్రమణల తొలగింపు: కొల్లేరు నీటిని

అమరావతి: పర్యావరణం పరంగా కీలకమైన కొల్లేరు సరస్సును తప్పక రక్షించుకోవాలని సీఎం చంద్రబాబు అన్నారు. కొల్లేరు వాసుల సమస్యలను మానవీయ కోణంలో పరిష్కరించాల్సి ఉందన్నారు. కొల్లేరుపై కేంద్ర సంస్థల ఆదేశాలు, పర్యావరణం, కాంటూరు అంశాలపై సోమవారం సీఎం సమీక్ష నిర్వహించారు. కాంటూరు పరిధి వల్ల 3 లక్షల మంది ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. కొల్లేరు కాలుష్యం కాకుండా డ్రైన్ వాటర్‌కు ట్రీట్‌మెంట్ జరగాలన్నారు.

"కొల్లేరు నీటిని సముద్రంలోకి తీసుకెళ్లే ఉప్పుటేరులో ఆక్రమణలు తొలగించాలి. కొల్లేరు పరిధిలో 20 వేల ఎకరాల జిరాయితీ, డీ పట్టా భూములు ఉన్నాయి. కాంటూరు సమస్య ఉన్నందున ముందుగా వీరికి న్యాయం జరిగేలా చూడాలి. రాష్ట్ర ప్రతిపాదనలను సీఈసీ, సుప్రీంకోర్టు ముందుంచి వారిని ఒప్పించాలి. పర్యావరణంతోపాటు ప్రజలకూ న్యాయం జరిగేలా

# సంపాదకీయం

## ఆదిమ జాతుల అస్తిత్వ పెనుకేక

కెన్యాలో బ్రిటిష్ వలస పాలనకు, వలస పాలన అనంతరం పాలించిన స్వదేశీ పాలకుల దాష్టీకానికి వ్యతిరేకంగా పోరాడిన యోధుడు, చింతనాపరుడు, సామాజిక శాస్త్రవేత్త, విప్లవ రచయిత గూగీ వా థియాంగో మే 28న అమెరికా లోని జార్జియాలో కన్ను మూసాడు. ఐరోపా కేంద్రీకృత చర్చల ఆధిపత్య...

కెన్యాలో బ్రిటిష్ వలస పాలనకు, వలస పాలన అనంతరం పాలించిన స్వదేశీ పాలకుల దాష్టీకానికి వ్యతిరేకంగా పోరాడిన యోధుడు, చింతనాపరుడు, సామాజిక శాస్త్రవేత్త, విప్లవ రచయిత గూగీ వా థియాంగో మే 28న అమెరికా లోని జార్జియాలో కన్ను మూసాడు. ఐరోపా కేంద్రీకృత చర్చల ఆధిపత్య ధోరణులను తమ రచనలతో, మేధా సంపత్తితో తుత్తునియలు చేసిన వారిలో ఎడ్వర్డ్ సయీద్, గూగీ వా థియాంగో ముందు వరసలో ఉంటారు. సయీద్ 1935లో పాలస్తీనాలో, గూగీ 1938లో కెన్యాలో పుట్టారు. విషాదం ఏమిటంటే, ఇద్దరూ పుట్టిన నేల మీద రక్షణ లేక, దశాబ్దాలపాటు ప్రవాసులు గానే బతికారు. 'ఓరియంటలిజం' రచనతో ఎడ్వర్డ్ సయీద్బీ 'డీకాలనైజింగ్ ద మైండ్', 'మూవింగ్ ద సెంటర్' రచనలతో గూగీ తమవైన మేధా తాత్విక మార్గాల్ని రహదారులుగా వేసారు. ఈ ఇద్దరి ప్రస్తావనా లేకుండా ఆధునిక సామాజిక శాస్త్రాలు అసంపూర్ణం.

మూల వాసుల మౌఖిక గాథలను పారవశ్యంతో ప్రపంచ యవనిక మీద నిలబెట్టిన సాహసి గూగీ. తండ్రి థియాంగో 'గికుయు' తెగకు చెందిన ఒక విస్తాపితుడు, ఇద్దరు అన్నలు 1950ల్లో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన మౌ మౌ సాయుధ పోరాటంలో అమరులు. గూగీ బాల్యం ఈ సాయుధ పోరాటం నేపథ్యంగా గడిస్తే, యవ్వనం స్వీయపాలన వచ్చాక కొనసాగిన నియంతల పాలన నేపథ్యంగా గడిచింది. ఆంగ్ల సాహిత్యం చదువుకుని నైరోబి విశ్వవిద్యాలయంలో అధ్యాపకుడిగా వృత్తి జీవితం మొదలుపెట్టాడు. అధ్యాపకుడిగా ఉన్న కాలంలోనే ఆయనపై రాజ్యం కన్నెర్ర చేసింది. దీనికి కారణం వలస పాలన అనంతరం కెన్యా పాలకుల దాష్టీకాలపై ఆయన చేసిన రచనలు. మొదట 'జేమ్స్ గూగీ' పేరుతో ఇంగ్లీషులో రచనలు చేసిన గూగీ తదనంతరం కాలంలో వలసవాద చిహ్నమైన 'జేమ్స్'ను తన పేరు నుండి తొలగించుకున్నాడు. ఇంగ్లీషును వదిలి మాతృభాషలైన 'గికుయు', 'స్వాహిలి' భాషలలో రాయటం మొదలుపెట్టాడు. ఈ నిర్ణయం తోనే ఆయన సాహిత్య రాజకీయ కార్యాచరణ మొదలైంది. ఆ క్రమంలో స్థానిక భాషలకు మౌఖిక సాహిత్యం ఎంత ముఖ్యమో బలంగా వాదించాడు. ఒక దశలో ఇంగ్లీష్ డిపార్టుమెంటులను రద్దు చేయాలి అనేదాకా పోయాడు.

పంతొమ్మిది వందల యాభైలలో సాయుధ రాజకీయాల తర్వాత, కెన్యా వలస పాలన నుంచి విముక్తం అయ్యాక, డెబ్బయ్యవ దశకంలో తన సహచర నాయకులు పాలకులుగా మారడం మూలంగా, గూగీ బలవంతపు ప్రవాసిగా మారాల్సి వచ్చింది. మాతృదేశాన్ని వదిలిన తర్వాత దశాబ్దాలపాటు ప్రవాసి గానే బతికాడు. అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియాలో తులనాత్మక సాహిత్యం %-% అనువాద విభాగానికి అధిపతిగా పనిచేశాడు.

పూర్వీకులు వారసత్వంగా కాపాడుకున్న అపారమైన జానపథ కథలు, ఇతిహాసాలతోపాటు, కెన్యా సాయుధ పోరాటం భూమికగా పనిచేసిన గెరిల్లా వీరుల సాహస గాథలే గూగీ రచనల సారం. కెన్యా దేశంపై వలస పాలన తెచ్చిమోపిన ఆంగ్ల విద్య ఎలా స్థానిక భాషలను, సంస్కృతులను ధ్వంసం చేసిందో ఆయన ప్రతి రచన లోనూ చూడగలం. వలసవాద అణచివేతను ఆయనతోపాటు ఆయన సృష్టించిన పాత్రలూ ఎదుర్కోవటం ఒక విశేషం. 'మాటిగిరి' అనే నవలలో మాటిగిరి పాత్ర మీద పోలీసులు లుక్ అవుట్ నోటీసు కూడా ఇచ్చారు! ఆయన రచనల్లోని పాత్రలు కూడా పాలకులను వణికించాయంటే వాటి బలాన్ని, ప్రాసంగికతను అర్థం చేసుకోవచ్చు.

'వీప్ నాట్, చైల్డ్', 'ద రివర్ బిట్వీన్', 'అ గ్రైన్ ఆఫ్ వీట్', 'పెటల్స్ ఆఫ్ ద బ్లడ్', 'డెవిల్ ఆన్ ద క్రాస్', 'మాటిగిరి', 'విజార్డ్ ఆఫ్ క్రౌ' వంటి నవలలతో బాటు కథలు, నాటకాలు, 'డి కాలనైజింగ్ ద మైండ్', 'పెన్ పాయింట్స్ అండ్ గన్ పాయింట్స్', 'బారెల్ ఆఫ్ పెన్', 'మూవింగ్ ద సెంటర్' వంటి నాన్ ఫిక్షన్, జైలు డైరీ, యుద్ధకాలం నాటి జ్ఞాపకాలు... మొదలైనవి గూగీ ప్రసిద్ధ రచనలు. "చరిత్రలో భాష సంస్కృతులనేవి ప్రజల సామూహిక జ్ఞాపకాల నిధి" అంటాడు గూగీ. పూర్వీకులు వారసత్వ సంపదగా కాపాడుకుంటూ వచ్చిన ఆ నిధిని పాశ్చాత్య వలసవాదం, భాషా సామ్రాజ్యవాదం కబళిస్తున్నాయి అంటూ, ఆంగ్ల భాషా సాహిత్యాల స్థానే అంతరించిపోతున్న స్థానిక మూలవాసుల భాషలను అధ్యయనం చేయాలి అని బలంగా వాదించాడు.

వలస వాదం తెచ్చిన క్రైస్తవ మతం, పాశ్చాత్య విద్య స్థానిక తెగల మధ్య ఎలాంటి అంతర్గత విభేదాలను, సాంస్కృతిక వైరుధ్యాలను పెంచి పోషిస్తున్నాయో, ఆ రెండు సమాజాల మధ్య పారుతున్న నది సజీవమైన జీవన విధానాన్ని ఎలా కాపాడుకుంటూ వస్తున్నదో 'ద రివర్ బిట్వీన్' నవలలో చూడగలం. ఇది కెన్యా దేశ కథ మాత్రమే కాదు, ప్రపంచవ్యాప్తంగా అంతరించిపోతున్న జాతులు, వారి బాషా సంస్కృతుల వలపోత. ఈ ప్రపంచంలో నల్లవాడిని తెల్లవాడు, స్త్రీని పురుషుడు, కూలీని రైతు క్రమానుగతంగా దోపిడీ చేస్తున్నారుబీ వీరందరిలోనూ నల్ల జాతి స్త్రీ, వ్యవసాయ కూలీ అత్యంత వ్యవస్థీకృత హింసకు బలవుతున్నారు అంటాడు 'విజార్డ్ ఆఫ్ క్రౌ' నవలలో.

ఇరవై తొమ్మిదేళ్ళ కిందట హైదరాబాద్‌లో అఖిల భారత విప్లవ సాంస్కృతిక సంస్థ జాతుల సమస్య మీద నిర్వహించిన సదస్సులో పాల్గొనటానికి గూగీ ఈ దేశం వచ్చాడు. హుస్నాబాద్‌లో అమరుల స్మృతిలో నిర్మించుకున్న ఆసియాలోనే అతిపెద్దదైన స్థూపాన్ని పారవశ్యంతో చూసాడు. మళ్ళీ ఏడేళ్ళ క్రితం 2018లో హైదరాబాద్ వచ్చాడు. అప్పుడు తన బాల్య యాది చద్దిమూటను వెంట పెట్టుకుని వచ్చాడు. గూగీ కథ వింటుంటే బస్తర్ అడవుల్లోని ఆదివాసీ గూడేల్లో, తెలంగాణ మారుమూల పల్లెల్లో నీకూ నాకూ ఎదురైన ఆకలి, అవమానం, పీడన అంతా అద్దం ముందు నిలబడినట్టు ఉంటుంది.

భాషా సామ్రాజ్య వాద పెత్తనం, యూరో సెంట్రిక్ ఆలోచనల శవ పేటికకు కొట్టిన మేకులు గూగీ రచనలు. స్వాభిమాన, ప్రతిఘటన పోరాటాలు ఉన్న ప్రతిచోటా ఆయన రచనలు అనువాదం అయ్యాయి. లక్షలాది అభిమానులకు, వేలాదిమంది పరిశోధకులకు కరదీపికగా మారాయి. ఆయన పరంపరకు వేలాదిమంది వారసుల పుట్టుకొచ్చారు. ఆయన స్ఫూర్తితో ఛిద్రమైన తమ మూలాలను, కోల్పోయిన పూర్వీకుల జాడలను అక్షరీకరిస్తున్నారు. అంతేకాదు, ఆయన నలుగురు పిల్లలు కూడా రచనలను ప్రచురించారు. ఆయన కొడుకు ముకోమా వా థియాంగో పేరు మోసిన అకడమిక్. ఆఫ్రికన్ నవలా వికాసం, అస్తిత్వ రాజకీయాల మీద సాధికారత కలిగిన బుద్ధిజీవి.

"నిన్ను నీవు సజీవంగా ఉంచుకోవటానికి ప్రతిఘటన ఉత్తమమైన మార్గం. అన్యాయాన్ని తిరస్కరించటమనే చిన్నపాటి రూపంలోనైనా సరే ప్రతిఘటించాలి. నీ మార్గం సరైనదని నువ్వు నమ్మితే, నీ నమ్మకాలపై నువ్వు స్థిరంగా నిలబడితే, అవే నీ ఉనికిని కాపాడతాయి," అని గూగీ బలంగా నమ్మాడు. ప్రపంచవ్యాప్తంగా పోరాడే జనుల పక్షాన తన రచనలను ఒక మద్దతు వాక్యంగా నిలబెట్టాడు. బాధిత స్వరంలో ఆయన రాజేసిన కొలిమి కెన్యన్ వాడల నుంచి బస్తర్ అడవుల దాకా సజీవం గానే ఉంది.

# పదేళ్లలో నిర్లక్ష్యానికి గురైన వ్యవస్థలను చక్కదిద్దుతున్నాం: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

**ఏడాదిలోపే రుణమాఫీ చేశాం**

రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజాప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపట్టింది. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే రూ. 2లక్షలలోపు రుణాలను మాఫీ చేశాం. ఆ పథకం కింద రైతుల ఖాతాల్లో రూ. 26వేల కోట్లు జమ చేశాం. సన్నవడ్లు పండించిన రైతులకు క్వింటాల్‌కు రూ. 500 బోనస్ ఇస్తున్నాం. దీనివల్ల రాష్ట్రంలో సన్నవడ్ల సాగు గణనీయంగా పెరిగింది. ఇవాళ రూ. 2.75 లక్షల మెట్రిక్ టన్నుల సన్నధాన్యం ఉత్పత్తి అవుతోంది. రైతుల భూములపై వివాదాలు లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యం. అందుకే భూభారతి తీసుకొస్తున్నాం.

**తెలంగాణ విప్లవాత్మక నిర్ణయంతో కేంద్రంలో కదలిక**

ఉద్యోగ నియామకాల్లో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉంది. నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేరుస్తూ వారి విశ్వాసాన్ని పొందాం. సివిల్స్‌కు ఎంపికైన వారికి ప్రోత్సాహకంగా రూ.లక్ష అందజేస్తున్నాం. విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. గురుకుల విద్యార్థులంతా ఒకే ప్రాంగణంలో ఉండాలనేది మా ప్రభుత్వ ఉద్దేశం. ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నాం. రూ. 200 కోట్లతో ఆయా చోట్ల భవన నిర్మాణాలు చేపట్టాం. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్య, వైద్య రంగాన్ని ప్రక్షాళన చేశాం. ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ ఛార్జీలను పెంచాం. ఉస్మానియా ఆసుపత్రికి పూర్వవైభవం తీసుకొస్తాం. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రూ. 10లక్షలకు పెంచాం. వందేళ్లలో జరగని కులగణను తెలంగాణ ప్రభుత్వం చేపట్టింది. ఈ విప్లవాత్మక నిర్ణయంతో కేంద్ర ప్రభుత్వంలోనూ కదలిక వచ్చింది. వచ్చే జనగణనలో కులగణన కూడా చేర్చుతామని కేంద్రం ప్రకటించింది" అని సీఎం వివరించారు.

**9 మంది ఉద్యమకారులకు నగదు బహుమతి అందజేసిన సీఎం**

తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన తొమ్మిది మందికి రూ.కోటి నగదును సీఎం రేవంత్‌రెడ్డి అందజేశారు. ఉద్యమ సమయంలో ప్రజల గుండెల్లో నిలిచిన కవులు, కళాకారులు సాహితీవేత్తలకు నగదు పురస్కారం అందిస్తామని తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సమయంలో సీఎం ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఎక్కా యాదగిరిరావు, అందెశ్రీ, సుద్దాల అశోక్‌తేజ, జయరాజు, పాశం



యాదగిరికి నగదు పురస్కారాన్ని అందించారు. దివంగత గూడ అంజయ్య, గద్దర్, బండి యాదగిరి తరపున వారి కుటుంబసభ్యులు అందుకున్నారు. విదేశీ పర్యటనలో ఉన్న గోరటి వెంకన్న తరపున ఆయన కుమార్తె పురస్కారాన్ని స్వీకరించారు.

## 'జై తెలంగాణ' నినాదం ఓ పార్టీది కాదు: మంత్రి శ్రీధర్‌బాబు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: 'జై తెలంగాణ' రాష్ట్ర ప్రజల నినాదమని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. 'జై తెలంగాణ' నినాదంపై ఒకరు పేటెంట్ ఏమీ తీసుకోలేదన్నారు. ఇది ఓ పార్టీకి సంబంధించిన నినాదం కాదని స్పష్టం చేశారు. " కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చింది కాళేశ్వరంపై వేసిన ఓ దర్యాప్తు కమిషన్. స్వతంత్ర దర్యాప్తు కమిషన్‌ను రాజకీయంగా విమర్శించడం ఏంటి? భారాస, భాజపా కలిసి నడుస్తున్నాయని కవిత చెప్పారు. అదే మాట గతంలో మేం చెప్తే.. భారాస, భాజపా నేతలు హడావుడి చేశారు. ఆ రెండు పార్టీల మధ్య బంధాన్ని కేసీఆర్ కుమార్తె స్వయంగా చెప్పారు. కవిత వ్యాఖ్యలపై భాజపా, భారాస నాయకులు సమాధానం చెప్పాలి." అని శ్రీధర్‌బాబు డిమాండ్ చేశారు.

## ఆగస్టు 15 నాటికి భూసమస్యలు పరిష్కరిస్తాం: పొంగులేటి

మొదటిపేజీ తరువాయి

జనగామ: ఆగస్టు 15 నాటికి భూసమస్యలు పరిష్కరిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. పాలకుర్తిలో పర్యటిస్తున్న ఆయన భూసమస్యలపై మాట్లాడారు. భూభారతితో రెవెన్యూ సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. "జూన్ 3 నుంచి ఈ నెల 20 వరకు అధికారులే ప్రజల వద్దకు వస్తారు. రెవెన్యూ వ్యవస్థ గ్రామాలకు వచ్చి సమస్యలు పరిష్కరిస్తుంది. అన్ని మండలాల్లో శిక్షణ ఇచ్చిన సర్వేయర్లతో సర్వే నిర్వహిస్తాం. ఇళ్లు ఇచ్చే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది. రాబోయే రోజుల్లో కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తాం"అని మంత్రి తెలిపారు.

## ఏపీలో అద్భుతంగా అభివృద్ధి.. తెలంగాణ వెలవెల: ఎంపీ ఈటల రాజేందర్



హైదరాబాద్: తెలంగాణ ఉద్యమాన్ని కాంగ్రెస్ పార్టీ అణచివేసిందని.. తప్పనిసరి పరిస్థితుల్లో ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిందని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మూడు తరాల ఉద్యమంలో అసువులు బాసిన విద్యార్థులకు నివాళు లర్పిస్తున్నట్లు తెలిపారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

"తెలంగాణ మలిదశ ఉద్యమంలో అన్ని పార్టీలూ ఏకమై సంఘటితంగా పోరాటం చేశాయి. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు భాజపా అన్ని విధాలుగా సహకరించింది. కేసీఆర్ తొమ్మిదిన్నరేళ్లలో నిరంకుశ పాలన చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్నా అమరుల కుటుంబాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు. భారాస పేరు చెప్పి కాంగ్రెస్ తప్పించుకుంది. తెలంగాణ కంటే ఏపీ జీడీపీ, ఆదాయం తక్కువ. ఏపీ అద్భుతంగా అభివృద్ధి చెందుతుంటే తెలంగాణ వెలవెలబోతోంది. సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీకి వెళ్లి ప్రధానిని పెద్దన్న అంటారు.. గల్లీకి వచ్చి విమర్శిస్తారు. తెలంగాణ ప్రజల ఆశలను భారాస, కాంగ్రెస్ కల్లలు చేశాయి. ఇక్కడ భాజపా అధికారంలోకి రావడం ఖాయం.. అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్రాన్ని గట్టెక్కించడం తథ్యం. భారాస నేత హరీశ్‌రావు, నేను ఎందుకు కలుస్తాం? ఫోన్ ట్యాపింగ్ కేసు ఏమైంది? భారాస హయాంలోని ఒక్క అవినీతి, అక్రమాలపైనైనా చర్యలు తీసుకున్నారా?" అని ఈటల ప్రశ్నించారు.

## తెలంగాణ అవతరణ దినోత్సవం

మొదటిపేజీ తరువాయి

**శుభాకాంక్షల తెలిపిన రాష్ట్రపతి,ప్రధాని అమిత్ షా, చంద్రబాబు**

రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఆర్థికంగా, సాంకేతికంగా అభివృద్ధి సాధిస్తోంది. ఈ రాష్ట్రం శక్తిమంతమైన పర్యావరణ వ్యవస్థ కలిగి ఉంది. తెలంగాణ ప్రజలు పురోగతిలో మరింత ముందుకు సాగాలని కోరుకుంటున్నానని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ.. రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ పురోగతికి లెక్కలేనంత కృషి చేసేలా తెలంగాణ ప్రసిద్ధి చెందింది. గత దశాబ్ద కాలంలో రాష్ట్ర అభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టింది. తెలంగాణ ప్రజల మెరుగైన జీవన సౌలభ్యానికి కేంద్రం కృషి చేస్తోందని ప్రధాని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు. రాష్ట్ర అభివృద్ధిలో కొత్త శిఖరాలను చేరుకోవాలని కోరుకుంటున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. గొప్ప సంస్కృతి, కష్టపడి పనిచేసే ప్రజలతో తెలంగాణ ప్రకాశిస్తోందని షా అన్నారు. తెలుగు రాష్ట్రాలు వేరైనా.. తెలుగు ప్రజలు, తెలుగు జాతి ఒక్కటే. తెలుగువారు ఎక్కడున్నా సమున్నతంగా ఎదగాలన్నదే నా ఆలోచన, ఆకాంక్ష. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్న తెలంగాణ ప్రజలకు ఏపీ సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు.

## 'జనసేన'కు జన్మ.. నాకు పునర్జన్మ ఇచ్చిన నేల తెలంగాణ:

మొదటిపేజీ తరువాయి

అమరావతి: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ రాష్ట్ర ప్రజలకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. తనలో ఉద్యమ స్ఫూర్తిని నింపిన నేల తెలంగాణ అని పేర్కొన్నారు.

"జనసేన పార్టీకి జన్మనిచ్చిన నేల.. నాకు పునర్జన్మను ఇచ్చిన నేల.. నాలో ఉద్యమ స్ఫూర్తిని నింపిన నేల.. నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ దాశరథి కృష్ణమాచార్య కీర్తించిన నేల నా తెలంగాణ. మూడున్నర కోట్ల ప్రజల ఆశలు, ఆకాంక్షలతో పాటు దశాబ్దాల పోరాటాలకు ప్రతిరూపంగా విద్యార్థులు, యువత బలిదానాలతో ఏర్పడిన రాష్ట్రం తెలంగాణ. రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని 12వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలని, ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని కోరుకుంటున్నాను" అని పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు.

## తెలంగాణను దేశంలోనే సుసంపన్నంగా నిలిపేందుకు సీఎం రేవంత్ కృషి: భట్టి విక్రమార్క

మొదటిపేజీ తరువాయి

ఖమ్మం: తెలంగాణను దేశంలోనే సుసంపన్నంగా నిలిపేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఎందరో అమరవీరుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణపై దేశంలోని అన్ని రాష్ట్రాల చూపు ఉండేలా చేశామని చెప్పారు. ఖమ్మంలో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో భట్టి విక్రమార్క మాట్లాడారు.

"తెలంగాణ ఆవిర్భవించి నేటితో 11 ఏళ్లు పూర్తయింది. రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు నివాళులర్పిస్తున్నాను. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ మాటలను స్ఫూర్తిగా తీసుకుని యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను తీసుకొచ్చాం. కులమతాలకు అతీతంగా విద్యను అందిస్తున్నాం. మధిర నియోజకవర్గం బోనకల్ మండలాన్ని రెండో పైలట్ మండలంగా తీసుకున్నాం. రెవెన్యూ శాఖను పటిష్ఠం చేసేందుకు ప్రతి గ్రామానికి పరిపాలనాధికారిని నియమిస్తున్నాం. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం.

ఆడబిడ్డల ప్రయాణ ఖర్చుల గురించి ఆలోచించి ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్లను కేటాయించాం. ప్రస్తుత యాసంగికి బోనస్ చెల్లించనున్నాం. బాలిక పుట్టడం అదృష్టంగా భావించాలని 'మా పాప.. మా ఇంటి మణిదీపం' అనే కార్యక్రమాన్ని చేపట్టాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందిస్తున్నాం. ఖమ్మం నగరం చుట్టూ జాతీయ రహదారులు రానున్నాయి. రింగ్ రోడ్డుకు చర్యలు చేపట్టాం.

# కరీంనగర్‌లో ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు

● జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ పమేలా సత్పతి.

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా రిపోర్టర్ జూన్ 2// కరీంనగర్

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని కరీంనగర్ జిల్లాలో అధికారికంగా ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని వివిధ కార్యాలయాలలో అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి రాష్ట్ర పురోగతికి కట్టుబడి పనిచేయాలనే సంకల్పం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సోమవారం ఉదయం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలకు శ్రీకారం చుట్టారు. అనంతరం జిల్లా



పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి హోదాలో ఆమె జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కలెక్టరేట్‌లో జరిగిన రాష్ట్ర అవతరణ వేడుకల్లో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఎస్సీ సంక్షేమ అధికారి పవన్ కుమార్, వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, ఏవో సుధాకర్, గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఖాలీ చరణ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఇదే సందర్భంలో కరీంనగర్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్, మెప్మా సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అడిషనల్ కమిషనర్ సువార్త, అసిస్టెంట్ కమిషనర్ వేణు, మెప్మా పీడీ వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘట్కేసర్ లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం

● జాతీయ జెండా ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల్ యాదవ్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.02) జనసముద్రం న్యూస్

ఘట్కేసర్ మున్సిపల్ లోనీ డా.అంబేద్కర్ చౌరస్తా వద్ద తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఘట్కేసర్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు మామి%శీ%డ్ల ముత్యాల్ యాదవ్ చే జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,ఘట్కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్,మేడ్చల్ జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్ మాజీ



సర్పంచ్ మేడబోయిన వెంకటేష్ ముదిరాజ్,మాజీ కౌన్సిలర్ లు కడపోల్ల మల్లేష్,కుతాడి రవీందర్,కీసర గుట్ట దేవాలయ డైరెక్టర్లు సగ్గు అనిత,సామల అమరేందర్,రైతు సమన్వయ కమిటీ మాజీ అధ్యక్షుడు కొంత%శీ% అంజిరెడ్డి,డిసిసి కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు యాదవ్,వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్క సుధాకర్ రెడ్డి,ఉపాధ్యక్షులు కోరుబోతు నాగరాజు ముదిరాజ్,ఘనపూర్ మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి,మాజీ వార్డు సభ్యులు బొక్క ప్రభాకర్ రెడ్డి,మీసాల సుధాకర్ రావ్,మేడబోయిన జంగయ్య ముదిరాజ్,సహకార బ్యాంక్ డైరెక్టర్ ఉదయ్ కుమార్ రెడ్డి,మాజీ బ్యాంకు డైరెక్టర్ జవాజి సత్తయ్య ముదిరాజ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కవాడి మాధవ రెడ్డి,కోశాధికారి పి.శషిధరన్,మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శి ఎంఏ రెహమాన్,యూత్ అధ్యక్షులు బొక్క సంజీవ రెడ్డి,మైనారిటీ సెల్ అధ్యక్షులు ఫరూక్,ఎస్టి సెల్ అధ్యక్షులు సురేష్ ననావత్,సీనియర్ నాయకులు కే.నర్సింగ్ రావ్,కంచర్ల వెంకట్ రెడ్డి,బి బ్లాక్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మేకల సునీల్ కుమార్,ఆషాపూర్ కాంగ్రెస్ అధ్యక్షుడు సల్మాన్,మైనారిటీ సెల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ అశ్రాఫ్ అలీ,నాయకులు కే.సందీప్ రెడ్డి,చంద్ర మోహన్,గోపాల్ గౌడ్,శివ,రాజు,కిరణ్,మధు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు

● సాహు శనిగరపు యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి.

జనసముద్రం న్యూస్ హన్మకొండ జూన్ 2:

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సాహు రాష్ట్ర ప్రజలకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ దేశానికి దిక్సూచిగా మారుతుందని అభివృద్ధి , సంక్షేమం రెండు జోడెద్దుల పరిగెడుతుందని సాహు కొనియాడారు. తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలకు అనుగుణంగా నీళ్లు, నిధులు, నియామకాల ఆకాంక్షలను నెరవేరుస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని నిరుద్యోగులకు పెద్ద పీట వేస్తూ ప్రభుత్వ ఏర్పడినప్పటి నుండి ఇప్పటి



వరకూ 65 వేల కి పైగా ఉద్యోగాలు భర్తీ చేసి నిరుద్యోగ యువతకు ఆకాంక్షలకు అనుగుణంగా వారి ఆశయాలను నెరవేరుస్తుందని తెలిపారు. మన ప్రజా ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తూ ,విద్య,వైద్యం , పారిశ్రామిక రంగం,సంక్షేమం, అభివృద్ధి అన్ని రంగాల్లో తెలంగాణ అమరవీరుల ఆశయాలను నెరవేరుస్తూ తల్లి సోనియా గాంధీ ఇచ్చిన ప్రత్యేక రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుంది అని సాహు పేర్కొన్నారు, ఆనాడు తెలంగాణ స్వరాష్ట్ర సాధనకోసం అలుపెరగని పోరాటం చేసిన తెలంగాణ తెచ్చిన ఉద్యమ నాయకులు పొన్నం ప్రభాకర్ అని సాహు అన్నారు, మలిదశ తెలంగాణ ఉద్యమంలో ప్రధాన భూమిక పోషించిన,అలుపెరగని వీరుడు పోరాట యోధుడు పేదల పక్షపాతి నిష్కల్మషమైన నాయకుడు, సహచర ఎంపీలు పెప్పర్ స్ప్రే తో దాడి చేసి ఊపిరి ఆడకుండా చేసిన కూడా, ప్రాణాలకు తెగించి పార్లమెంటు సెంట్రల్ హాల్లో తెలంగాణ బిల్లు పాస్ చేయించిన ఒకే ఒక్క నాయకుడు పొన్నం ప్రభాకర్ గారి పోరాటం అజరామరం. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ను అడ్డుకుంటే అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి హెలికాప్టర్ ను గాల్లోనే పేల్చేస్తానని శపథం చేసి, తెలంగాణ ఉద్యమకారులకు కొండంత ఊపిరి అందిచిన దమ్మున్న నాయకుడు పొన్నం ప్రభాకర్ అని సాహు కొనియాడారు..ఈ కార్యక్రమం లో మండల యూత్ కాంగ్రెస్ నాయకులు గొడిశాల వినయ్ గౌడ్,ఎల్కతుర్తి గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యువరాజ్,యెన్ ఎస్ యూ ఐ మండల నాయకులు ప్రదీప్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు నితిన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు...

# భారతీయులు గోమాతగా లక్ష్మీదేవిగా పూజించి ఆరాధించే గోవులను రక్షించండి.

జన సముద్రం న్యూస్ జూన్ 2 బ్యూరో చీఫ్

వేములవాడ రాజన్న దేవస్థానం గోశాలలో ఒక్కరోజు 20 కోడెదూడలు మరణించడం. ఎంతోవి చారకరం. ఈ మధ్యనే తిరుమలలో కూడా గోవులు మృతి చెందినట్లుగా వార్తలు వచ్చాయి. అత్యంత విచారకరమైన ఈ సంఘటనల పట్ల ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలు తీవ్రఆందోళన చెందుతున్నారు. కబేళాల పేరుతో తెలుగు రాష్ట్రాలలో వేలాది గోవులు, గోసంతతి మృతి చెందుతున్న విషయం తెలిసినదే, గోసంరక్షణ పై ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు



తీసుకోవాలి, తెలంగాణ రాష్ట్రంలోగోశాలలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల రవికుమార్ శర్మ పేర్కొన్నారు. గోమాతను పూజించే కోట్లాదిమంది భక్తుల ఆదాయాలతో నడుస్తున్న దేవాలయాల ఆదాయంలో కనీసం 10% గో సంరక్షణకు ఖర్చు చేయాలని గో ప్రేమికులు కోరుతున్నా రు, అలాగే ఇన్కమ్ టాక్స్ మినహాయింపుల కోసం అనేక సంస్థలకు విరాళాలు ప్రకటిస్తున్న పారిశ్రామికవేత్తలు, అధిక సంపాదనపరులు, ఇతర దాతలు, గో పండితేభ్య శుభమస్తు నిత్యం లోకాసమ స్థాసుఖినోభవంతు అనే భారతీయ సాంప్రదాయాన్ని గౌరవించి, ప్రత్యేకించి గో సేవలు పాల్గొనాలని, మరియు ఇతరఅన్ని రంగాల వారు మీ ఆదాయంలో ఒక శాతం గోసంతతి అభివృద్ధికి వెచ్చించిమీవంతుగో సేవ చేయండని ప్రజలు కోరుతున్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి.

● కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎర్రోళ్ల శ్రావణ్ ఆధ్వర్యం లో నలుగురి కి చెక్కులు అందిచారు.



జనసముద్రం న్యూస్ హన్మకొండ జూన్ 2:

ఈ రోజు ఎల్కతుర్తి మండలం కోతులనడుమ గ్రామంలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ వద్ద లబ్ధిదారులు భాష బత్తిని నారాయణ, ధర్మారపు సమ్మక్క.కాశరాజు రాజయ్య. యం డి.ఫాతిమా పాషా వీరికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ సారంగపాణి గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రోళ్ల శ్రవణ్ కుమార్.యూత్ కాంగ్రెస్ హుస్నాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల చైతన్య,గ్రామ కాంగ్రెస్ నాయకులు శ్రీపతి మొగిలి, పల్లెబోయిన రాజు యాదవ్,ఎర్రోళ్ల రాజేష్,వేణు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అండర్ 19 పోటీలకు ఎంపికైన సుర్వి మాన్విక్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.02) జనసముద్రం న్యూస్



బీబీనగర్ మండలం రుద్రవెల్లి గ్రామానికి చెందిన సుర్వి మాన్విక్ రెడ్డి బ్యాట్మెంటన్ క్రీడాకారుడు.సూర్యాపేట జిల్లాలో నిర్వహించినటువంటి బ్యాట్మెంటన్ జిల్లా స్థాయి పోటీల్లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనటువంటి మాన్విక్ రెడ్డి విజయం సాధించారు.ఈ పోటీల్లో సూర్యాపేట జిల్లా కోదాడలో నిర్వహించినటువంటి బ్యాట్మెంటన్ పోటీల్లో మన జిల్లా వాసి సుర్వి మాన్విక్ రెడ్డి పిఎం సాధించి రాష్ట్రస్థాయి అండర్ 19 పోటీలకు ఎంపిక అవ్వడం జరిగింది.ఈ పోటీల్లో అండర్17 సింగిల్స్ లో మొదటి బహుమతి అండర్ 19 సింగిల్స్ విభాగంలో ద్వితీయ స్థానం గెలవడం జరిగింది.ఈ పోటీలో భాగంగా సూర్యాపేట జిల్లా బ్యాట్మెంటన్ సెక్రెటరీ రంగారావు ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించడం జరిగింది.

## బిజిగిర్ షరీఫ్ దర్గాను సందర్శించిన హుజురాబాద్ ఏసిపి శ్రీమతి మాధవి ,జమ్మికుంట సీఐ శ్రీ ఎస్?రామకృష్ణ గౌడ్ ?

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా రిపోర్టర్ జూన్ 2 జమ్మికుంట



జమ్మికుంట మండలం బిజిగిర్ షరీఫ్ గ్రామంలోని హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి రహమతుల్లా అలై దర్గా ఉర్సు ఉత్సవాలు ఈనెల ఏడో తేదీ శనివారం నుండి ప్రారంభం కానున్నది.ఈ సందర్భంగా హుజురాబాద్ ఏసీపీ శ్రీమతి మాధవి మరియు జమ్మికుంట పట్టణ సిఐ శ్రీ ఎస్.రామకృష్ణ గౌడ్ దర్గాకు సందర్శించి దర్గా వద్ద ట్రాఫిక్ నియంత్రణ గురించి మరియు బందోబస్తు గురించి కమిటీకు సలహాలు,సూచనలు ఇచ్చినారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు చెప్పినారు.ఈ సందర్భంగా దర్గా కమిటీ హుజురాబాద్ ఏసిపి మాధవి కి శాలువాతో సన్మానించినారు.ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్,దర్గా కమిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ కరీం,దర్గా కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫిక్ హుస్సేన్,దర్గా కమిటీ కార్యదర్శి మొహమ్మద్ జమాల్ అష్రఫ్,దర్గా కమిటీ సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయీముద్దీన్,దర్గా కమిటీ సభ్యులు మొహమ్మద్ అబ్బాస్,ఇమ్రాన్,ఇర్ఫాన్,సమీర్,అక్రమ్,అజ్మత్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.02) జనసముద్రం న్యూస్



బీబీనగర్ మండల ఎంపీడీవో కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మండలంలోని గ్రామాల లబ్ధిదారులకు పంపిణీ చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం సహాయనిధి నిరుపేదలకు వరమని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,పంజాల రామాంజనేయులు గౌడ్,జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు సురగంటి సత్తిరెడ్డి,గడ్డం బాల్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాసరెడ్డి,వైస్ గడ్డం బాలకృష్ణ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ సంఘాల నాయకులు,అధ్యక్షులు కార్యదర్శులు మండల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

జనసముద్రం న్యూస్ జూన్ - 2



తొర్రూర్ మండలంలోని అమ్మాపురం గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో సోమవారం రోజున తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా అమ్మాపురంలోని స్థానిక అంగన్వాడి టీచర్లు జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు బి . పద్మ, బి. సరోజన, కవిత అలివేలు, ఆయాలు సత్యవతి. ఎల్లమ్మ. లక్ష్మి చిన్నారులు తల్లులు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు హాజరైన శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా రిపోర్టర్ జూన్ 2// ఇల్లందకుంట




ఎందరో ఉద్యమకారుల ఆత్మ బలిదానాల వల్ల ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష నెరవేరింది. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్బంగా దేవస్థానం ముందు ఈ ఓ సుధాకర్ జాతీయ పతాకాన్ని ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు దేవస్థాన చైర్మెన్ రామారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేకమంది యువకులు ఆత్మ బలిదానాలు చేసుకున్నారని బలిదానాలు చేసుకోవద్దని తెలంగాణ ప్రజల ఆకాంక్ష సరైందని ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అందరిని ఒప్పించి మెప్పించి తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను శ్రీమతి సోనియా గాంధీ నెరవేర్చారని అన్నారు. కానీ 10 సంవత్సరాలలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేవని,కెసిఆర్ కుటుంబం బాగుపడింది కానీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను మాత్రం నెరవేర్చలేరు, గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఉచిత బస్సు,రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్,ఐదు వందలకు గ్యాస్ సిలిండర్,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు,రాజీవ్ ఆరోగ్యశ్రీ,10 లక్షల వరకు పెంపు,రైతు రుణ మాఫీ,రైతు బరోసా,సన్న బియ్యం పంపిణీ, భూ భారతి,సుమారు 60,000 వేల ఉద్యోగాలు,ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు,రాజీవ్ యువ వికాస క్రింద యువతి యువకులకు సబ్సిడీ లోన్లు ఈ విధంగా ఇంకా అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజాపాలన లో ప్రజలకు అందిస్తూ నిరంతరం రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి మరియు మంత్రులు పాటు పడుతున్నారని కొనియాడారు, రాష్ట్రంలోని గ్రామాల్లో,మున్సిపాలిటీలో మౌలిక వసతులు చేపట్టడం కోసం అనేక నిధులు మంజూరు చేస్తున్నారని అన్నారు,ఇప్పుడు దొరల పాలన పోయి ప్రజాపాలన కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు గోడిషాల పరమేష్ ,గోలి కిరణ్ , కిషన్ రెడ్డి ,గోపాల్ రెడ్డి, మల్లేష్, రాజేందర్ ,రామ్ రెడ్డి , నగేష్ ,శ్రీనివాస్ దేవస్థానం సిబ్బంది మోహన్, మల్లారెడ్డి ,సురేందర్ ,రమేష్ ,రాజు తదితరులు పాల్గొన్నారు.

# సుదీర్ఘ పోరాటాలు, ఎందరోఅమరుల త్యాగాల వల్ల తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది ఐటీడీఏ పీవో బి. రా హుల్.

**జన సముద్రం న్యూస్ జూన్ 2 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**

సుదీర్ఘ పోరాటాలు, ఎందరో అమరుల త్యాగాల ఫలితంగా తెలంగాణను 29వ రాష్ట్రంగా సాధించుకొని 11 వసంతాలు పూర్తి చేసుకొని 12వ వసంతంలోకి చేరుకోవడం జరిగిందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం నాడు భద్రాచలంఐటిడిఏ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించి, అమరవీరుల స్థూపం కు నివాళులు అర్పించి, తెలంగాణ తల్లి విగ్రహం కు పూజలు జరిపి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాలాపన చేసి, ఐటీడీఏ యూనిట్ అధికారులకు, సిబ్బందికి మరియు జాతీయ పతాక ఆవిష్కరణకు వచ్చిన వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన అనంతరం ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ ప్రాంతంలోని ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలతో జీవిస్తున్న గిరిజనులు, అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే ఆశయంతో విద్య, వైద్యం ,ఇంజనీరింగ్ వ్యవసాయం ,మౌలిక వసతులు సాగునీరు, త్రాగునీరు, స్వయం ఉపాధి తదితర రంగాలలో సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేసే ప్రక్రియలో తనకు అవకాశం కల్పించినందుకు సంతోషిస్తున్నానని ఆయన తెలుపుతూ, మరి ఒకసారి అందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. అనంతరం ఐటీడీఏ ద్వారా ఆదివాసి గిరిజన గ్రామాలలోని ప్రజలకు మరియు ఆశ్రమ పాఠశాల గురుకులాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక వసతుల గురించి వివరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలో వసతి గృహాలలో గురుకుల పాఠశాలలో కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పునాది నుండి విద్యాభ్యాసం మెరుగుపడటానికి నిపుణులైన ఉపాధ్యాయులతో ఉద్దీపకం వర్కు బుక్స్ తయారుచేసి విద్యార్థులకు సులభరీతిలో అర్థమయ్యేలా చెప్పడం కొరకు ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి ప్రతి ప్రాథమిక పాఠశాల స్థాయి విద్యార్థికి ఉద్దీపకం అందించడం జరిగిందని అన్నారు. వేదిక మ్యాథ్స్ ద్వారా గణిత నైపుణ్యం పెంపొందుటకు గణితం మరియు ఆంగ్ల భాష పై నైపుణ్యాలు మెరుగుపరచడం కొరకు ఐటీడీఏ ద్వారా వేదిక్ మ్యాథ్స్ కార్యక్రమంతో రూపొందించి విద్యార్థుల సృజనాత్మక శక్తి మరియు ఆంగ్ల భాష పై ఆసక్తి పెంపొందించడం జరిగిందని అన్నారు. ఐటీడీఏ స్థాయిలో ప్రతిభ ప్రోత్సాహ పరీక్షలు ఆశ్రమ పాఠశాలలలోని 335 మంది మెరిట్ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి వారి యొక్క ప్రతిభను వెలికితీయడం జరిగిందని అన్నారు. 2024-25 విద్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి ప్రత్యేక అధికారులను నియమించి నిరంతర పర్యవేక్షణ జరిపి వారికి అన్ని రకాల మెటీరియల్ సకాలంలో అందించి 2657 మంది పదవ తరగతి పిల్లలు పరీక్షలు రాయగా 2480 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 93.5% ఉత్తీర్ణత సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లా నందు 26 గిరిజన విద్యా సంస్థలు 100% ఉత్తీర్ణత సాధించడం జరిగిందని అన్నారు. బెస్ట్ అవైలబుల్ పాఠశాలల ద్వారా 3,5,8 తరగతిలో అడ్మిషన్ల కొరకు నోటిఫికేషన్లు ఇచ్చి దరఖాస్తు చేసుకున్న వారికి అర్హతను బట్టి లక్కీ డిప్ ద్వారా 167 మంది గిరిజన విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. క్రీడా పాఠశాలల ద్వారా వివిధ క్రీడలలో తర్ఫీదు ఇచ్చి గిరిజన విద్యార్థినీ విద్యార్థులను నిష్ణాతులను చేసి ఊట్నూర్ నందు జరిగిన రాష్ట్రస్థాయి గిరిజన క్రీడా పోటీలలో భద్రాచలం జోన్ ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించడం జరిగిందని అన్నారు. గిరిజన బీఈడీ కళాశాలలో వంద మంది విద్యార్థులకు ఎంట్రెన్స్ లేకుండా మెరిట్ ఆధారంగా నేరుగా ప్రవేశం కల్పించి 2022-24 విద్యా సంవత్సరంలో 100% ఉత్తీర్ణత సాధించడం జరిగిందని అలాగే డి ఈ డి కళాశాలలో 50 మంది విద్యార్థులకు ఎంట్రన్స్ టెస్ట్ లేకుండా ఇంటర్మీడియట్ మార్కుల ఆధారంగా ప్రవేశం కల్పించి 100% ఉత్తీర్ణత సాధించడం జరిగిందని అన్నారు. గురుకులాలు మరియు ఈ ఎం ఆర్ ఎస్ పాఠశాలలో అర్హులైన గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు మెరిట్ ఆధారంగా నేరుగా ప్రవేశాలు కల్పించి వారికి అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని, ఇంటర్మీడియట్ డిగ్రీ చదివిన విద్యార్థిని విద్యార్థులకు నీట్ ఐఐటి ఎంసెట్ శిక్షణ అందించి సీట్లు సాధించేలా అవకాశం కల్పించడం జరిగిందని అన్నారు. ఆశ్రమ పాఠశాలలు గురుకులం పాఠశాలలో కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం నిర్వహించి విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత విద్య పై అవగాహన పెంచేందుకు వివిధ శాఖల అధికారుల చేత తర్ఫీదు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ సంవత్సరం ప్రతి పాఠశాలలో రెగ్యులర్ సబ్జెక్టులతో పాటు రెండు పీరియడ్లు కెరీర్ గైడెన్స్ పై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా గిరిజన నిరుద్యోగ యువత మరియు అర్హులైన గిరిజనులకు (వ్యవసాయేతర పథకాలకు 21-55 సంవత్సరాలు మరియు వ్యవసాయం మరియు అనుబంధ రంగాలకు 21-60 సంవత్సరాలు) ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రవేశపెట్టిందని, దీనికిగాను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు (11311) యూనిట్లకు గాను సబ్సిడీ విలువ రూ .123.36 లక్షలను లక్ష్యాలను నిర్దేశించగా, 21877 మంది దరఖాస్తులు చేసుకున్నారు. ఖమ్మం జిల్లాకు (5751) యూనిట్ల గాను సబ్సిడీ విలువ రూ. 6273 లక్షలను లక్ష్యాలను నిర్దేశించగా, 14,002 మంది దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తుదారుల అర్హతల మేరకు లబ్ధిదారులను ఎంపిక చేసి, విడతల వారీగా యూనిట్లు మంజూరు మరియు గ్రౌండ్ చేయడం జరుగుతుందని అన్నారు జూన్ నెలలో రూ. 50 వేల నుండి లక్ష రూపాయల వరకు, జులై నెలలో లక్ష నుండి రెండు లక్షల వరకు, ఆగస్టు సెప్టెంబర్ మాసాలలో 2 లక్షల నుండి నాలుగు లక్షల వరకు లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని అన్నారు. ఆర్థిక అభివృద్ధి పథకము ట్రైకార్ ద్వారా గ్రామీణ రవాణా పథకమునకు గాను (05) టాటా గూడ్స్ వాహనములు మంజూరి కొరకు అర్హత కలిగిన గిరిజన లబ్ధిదారులను గుర్తించి యూనిట్ విలువ రూ. 39.70 లక్షలతో స్థిరీకరణ చేయడం జరిగిందని అన్నారు.



యం యస్ యం ఈ యూనిట్లకు రూ. లక్షల సబ్సిడీ విడుదల చేసి నిర్మాణరంగం, పాడి పరిశ్రమ మరియు ఆహార ఉత్పత్తి మొదలైన రంగాలలో యూనిట్లు స్థాపించడం జరిగింది. మూతపడిన (3) యూనిట్లను గుర్తించి అట్టి జె ఎల్ జి గ్రూపులతో సమావేశం నిర్వహించి ఒక్కొక్క గ్రూపుకు అడ్వాన్స్ రూ. 5.00 లక్షల విడుదల చేయడం జరిగింది, ఇప్పుడు ఉత్పత్తి ప్రారంభించి మార్కెట్లో అమ్మడం జరుగుతుందని అన్నారు. రామాలయం రోడ్ లో (3) దుకాణాలను మరియు (2) దుకాణాలను గిరిజన మ్యూజియం మరియు రామాలయం ఆవరణలో ఏర్పాటు చేసి సందర్శకులు మరియు యాత్రికులకు ఉత్పత్తులను విక్రయించడానికి ఎం ఎస్ ఎం ఈ స్టాల్లను ప్రారంభించడం జరిగిందని, అన్ని ఎం ఎస్ ఎం ఏ ఆహార ఉత్పత్తులు శిల్పారామం మరియు హైదరాబాదులోని వివిధ ప్రదర్శనశాలలో విక్రయించడానికి ప్రోత్సాహకారంగా మద్దతు ఇస్తున్నామని అన్నారు. ట్రైబల్ రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రకృతి వైపరీత్యాలు, అత్యవసర వైద్య సేవల కొరకు దారిద్ర రేఖకు దిగువన ఉన్న గిరిజన కుటుంబాలకు, బాధితులకు తక్షణ సాయం చేయడానికి ట్రైబల్ రిలీఫ్ ఫండ్ ఉపయోగపడుతుందని, ఈ పథకంలో భాగముగా 2024-25 సంవత్సరమునకు గాను (26) లబ్ధిదారులకు తక్షణ సహాయం కొరకు 6.20 లక్షలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. కొండరెడ్ల అభివృద్ధి విభాగము ద్వారా దమ్మపేట మండలం పూసుకుంట (కొండరెడ్ల (PVTG) గ్రామములో పామాయిల్ రైతులను ప్రోత్సహించడం కొరకు (12) బోరు బావులు వేసి 11 కెవి ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా అందించడానికి రూ. 2,28,833 మరియు (12) సబ్మెర్సిబుల్ మోటార్లను సరఫరా చేయుటకు రూ. 10,80,480 ఖర్చు చేయడం జరిగిందని అన్నారు. తెలంగాణ గవర్నర్ దత్తత గ్రామాలైన పుసుకుంటా మరియు గోగుల పుడి గ్రామాలలో 2024-25 సంవత్సరానికి రూ. 48,17,000 రూపాయలు విడుదల చేయడం జరిగిందని, దీని ద్వారా (11) వివిధ రకముల పనులు అనగా, కొండరెడ్ల ఆర్థికంగా ఎదగడానికి వెదురు హస్తకళల శిక్షణ, అగరబత్తీ మరియు సాంబ్రాణి కడ్డీలు తయారీ శిక్షణ, తేనెటీగల పెంపకం మొదలగు మెరుగైన శిక్షణ అందించడం జరిగిందని మరియు గుబ్బల మంగమ్మ గుడి వద్ద ఐటీడీఏ ద్వారా ఏర్పాటు చేసిన షాపింగ్ కాంప్లెక్స్ కొరకు జనరేటర్ ఏర్పాటు, వెదురు వస్తువుల తయారీ కొరకు ఆధునిక యంత్రాలు, (2) టెంట్ హౌస్ యూనిట్లు, (2) పవర్ ట్రిల్లర్లు అందించడం జరిగిందని అన్నారు. విద్యుత్ విభాగము ద్వారా గ్రామీణ విద్యుత్కరణలో భాగంగా దమ్మపేట మండలం అంకంపాలెం గ్రామపంచాయతీ లో గల ఎర్ర గుంపు గ్రామంలో 11 కెవి విద్యుత్ లైన్ మార్చుటకు రూ. 1,04,810 నిధులు మంజూరు చేయడం జరిగిందని పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు. అశ్వరావుపేట మండలం మోదుల గూడెం గ్రామంలో గృహ అవసరాల కొరకు విద్యుత్తు లైను పొడిగించుటకు రూ. 3,26,295 నిధులు మంజూరు అయినవి పనులు జరుగుతున్న వని అన్నారు. ఇందిరా సౌర గిరి జల వికాసం పథకంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం గిరిజనుల పోడు భూములలో 100% సబ్సిడీతో వ్యవసాయాన్ని ప్రోత్సహించుట కొరకు ఇందిరా గిరిజన సౌర వికాసం స్కీం ప్రవేశపెట్టడం జరిగినదని దానిలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో (2,10,000) గిరిజన రైతులకు, 06 లక్షల ఎకరాలకు, 12,600 కోట్లతో, బోరు, సోలార్ మోటారు (సోలార్ ప్యానల్స్) తో సహా 100% సబ్సిడీతో జిల్లా అధికారులను నియోజక వర్గ స్థాయి అధికారులను, ఐటీడీఏ అధికారులను మరియు మండల స్థాయి అధికారులను నియమించడం జరుగుతున్నదని, ఒక్కొక్క యూనిట్కు గరిష్టంగా రూ. 6.00 లక్షలు ఇవ్వడం జరుగుతుందని, ఇందులో భాగముగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు 2025-26 సంవత్సరానికి గాను 2921 రైతులు 8046 ఎకరాలు, 2026-27 సంవత్సరానికి 14856 రైతులు, 46988 ఎకరాలు, 2027-28 సంవత్సరానికి 14856 రైతులు, 46988 ఎకరాలు, 2028-29 సంవత్సరానికి 14856 రైతులు, 46988 ఎకరాలు, 2029-30 సంవత్సరానికి 14856 రైతులు, 46988 ఎకరాల వారిగా కేటాయించిన యూనిట్లకు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలలో గిరిజనుల కొరకు మొత్తం (5024) ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని, అశ్వరావుపేట నియోజకవర్గంలో కొండ రెడ్లకు 274 ఇండ్లు, ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసి గిరిజనులకు 1000 ఇండ్లు, భద్రాచలం నియోజకవర్గం లో1000, పినపాక నియోజకవర్గం లో 1000, ఇల్లందు నియోజకవర్గంలో 1000, వైరా నియోజకవర్గంలో 750 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. కొండ రెడ్డి గ్రామాలలో సంబంధిత పంచాయతీ సెక్రటరీల ద్వారా సర్వే చేయడం జరిగిందని మరియు ట్రైబల్ హౌసింగ్ మానిటరింగ్ యూనిట్ను ఐటిడిఏ భద్రాచలం కార్యాలయంలో నెలకొల్పడం జరిగిందని, దీని ద్వారా పనుల నాణ్యత మరియు పురోగతిని




పరిశీలించి పనులు త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ విభాగము ద్వారా గ్రామపంచాయతీ భవనాలు 199 మంజూరు కాగా 3980 లక్షలతో పనులు ప్రారంభించి 53 భవనాలు పూర్తికాగా 95 పనులు పురోగతిలో ఉన్నవని, 51 పనులు ప్రారంభ దశలో ఉన్నాయని,07 గిరిజన భవనములు మంజూరు కాగా 760 లక్షలతో పనులు ప్రారంభించి ఐదు భవనాలు పూర్తి చేయడం జరిగిందని రెండు భవనాలు పురోగతిలో ఉన్నాయని అన్నారు. గురుకుల పాఠశాల భవనములు(12) మంజూరు కాగా 5520 లక్షలతో పనులు చేపట్టి ఆరు భవనాలు పూర్తి చేయడం జరిగిందని, ఐదు భవనాలు పురోగతిలో ఉన్నాయని, ఒక భవనం ప్రారంభ దశలో ఉన్నదని అన్నారు. బీటీ రోడ్ల నిర్మాణం పనులు కూడా చాలా వరకు పూర్తయ్యాయని కొన్ని గ్రామాలలో పురోగతిలో ఉన్నాయని అన్నారు. 2023-24 సంవత్సరానికి గాను ఏపిపిసి పథకం కింద (218) ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలకు మరమ్మత్తుల కొరకు రూ. 495.70 లక్షలతో పనులు చేపట్టి ప్రారంభించడం జరిగిందని 218 పనులు పూర్తి చేయడమైనదని అన్నారు. అదనపు వైద్య మరియు ఆరోగ్య శాఖ భద్రాచలం ద్వారా 30 మండలాలలో 30 పిహెచ్సీలు, 392 ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు 193, 5 పట్టణ ఆరోగ్య కేంద్రాలు, 8 సిహెచ్ కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు, రెండు ఏహెచ్ఎస్ ప్రాంతీయ ఆసుపత్రులు, ఒకటి జిజిఎస్ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి, మెడికల్ కాలేజీ, ప్రభుత్వ వైద్యశాలల ద్వారా ఆరోగ్య సేవలు జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని అన్నారు.ముఖ్యంగా తల్లి ఆరోగ్యం మరియు పోషక ఆహార కార్యక్రమం ద్వారా గర్భిణీ స్త్రీల నమోదు, 19820 సాధారణ ప్రసవాలు నిర్వహించడం జరిగిందని, తెలంగాణ డయాగ్నస్టిక్ టీ హబ్ ద్వారా భద్రాచలం పరిధిలో 2,32,978 మందికి రక్త సేకరణ చేసి 57 రకాల ఉచిత రక్త పరీక్ష సేవలను నిర్వహించడం జరిగిందని అన్నారు. జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా 2144 మంది క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి చికిత్స అందించడంతో పూర్తిగా వ్యాధి నుండి కోలుకున్నారని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్షయ వ్యాధి నిర్మూలన రాష్ట్రంలో రెండో స్థానం సాధించిందని అన్నారు. కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా 51 మందికి వ్యాధి నిర్ధారణ చేసి చికిత్స అందించడం జరిగిందని అన్నారు. మారుమూల గిరిజన గ్రామాల్లోని ప్రజలు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించుటకు 10 బైక్ అంబులెన్స్ ద్విచక్ర అత్యవసర వాహనాలను సమకూర్చడం జరిగిందని, ఐటీడీఏ భద్రాచలం పరిధిలో ఏడు మండలాలకు 7 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు 108 వాహనాలు సమకూర్చడం జరిగింది. సత్యనారాయణపురం, ఉలవనూరు, పెనుగడప, జానంపేట, సింగరేణి, వినాయకపురం పిహెచ్సి లకు 108 అత్యవసర వాహనాల సదుపాయం కల్పించడం జరిగిందని అన్నారు. మత్స్య శాఖ విభాగం ద్వారా భద్రాచలం ఐటీడీఏ పరిధిలో ఏజెన్సీ ప్రాంతాల్లో మొత్తం (1071) చెరువులు ఉన్నాయని, వీటిలో (110) సొసైటీలో ప్రస్తుతం (515) చెరువులను చేపలు పట్టడానికి ఉపయోగిస్తున్నారని, ఈ(110) సొసైటీలలో (3622) గిరిజన మత్స్యకారులు పూర్తిస్థాయి వేటకు పాల్పడి, చేపలు పట్టడం ద్వారా జీవనోపాధి పొందుతున్నారని, అదేవిధంగా ప్రస్తుతం మత్స్యకారులు భీమా పథకం అమలులో ఉన్నదని, ఎవరైనా మత్స్యకారుడికి మరణం సంభవిస్తే దీని కింద చట్టబద్ధమైన వారసులకు రూ. 5.00 లక్షలు ఇవ్వబడుతుందని, శాశ్వత వైకల్యం సంభవిస్తే రూ. 2.50 లక్షలు మరియు ఆసుపత్రిలో చేరితే 25.000 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అటవీ హక్కుల గుర్తింపు చట్టం-2006 - ద్వారా రైతు భరోసా స్కీం ద్వారా అనగా యాసంగి 2024-25 మాసానికి ఎకరానికి రూ 6,000 చొప్పున (65390) లబ్ధిదారులకు రూ 127 కోట్లు వారి వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు జమ చేయడం కోసం తగు చర్య తీసుకోవడం జరిగినదని, అటవీ హక్కుల గుర్తింపు చట్టం రూల్ (16) కింద బోర్ వెల్ వేసుకొని డబ్బు ఇప్పటి వరకు (11631) గిరిజనులకు పర్మిషన్ ఐ టి డి ఏ ద్వారా ఇవ్వడం జరిగిందని, అటవీ హక్కుల గుర్తింపు చట్టం సెక్షన్ 3 (2) క్రింద విద్యుత్ లైన్లు వేసుకోనుటకు ఇప్పటివరకు (47) గిరిజనులకు పర్మిషన్ ఐటీడీఏ ద్వారా ఇవ్వడం జరిగిందని, ఆర్ ఓ ఎఫ్ ఆర్ చట్టం ప్రకారం పోడు పట్టా కొరకు (1100) పెండింగ్లో ఉన్న క్లైములు అటవీ శాఖకు ధ్రువీకరణ కోసం ప్రతిపాదనలు పంపడం జరిగిందని అన్నారు. భవిత సెల్ నైపుణ్య అభివృద్ధి విభాగం ద్వారా ఐటిడిఏ భద్రాచలం గిరిజన యువత శిక్షణా కేంద్రంలో కస్టమర్ రిలేషన్, షిప్ మేనేజ్మెంట్ కోర్సులో 35 మంది యువతకు ఉచిత శిక్షణను అందించి 34 మందికి ప్రైవేట్ కంపెనీలలో ఉపాధి కల్పించడం జరిగిందని, ఐటీసీ ద్వారా భద్రాచలంలో బ్యూటీషియన్ కోర్సులో 87 మంది బూర్గంపాడు లో ,అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ 169 మంది యువతకు ఉచిత శిక్షణ అందించి 194 మందికి ప్రైవేట్ కంపెనీలలో ఉపాధి కల్పించడం జరిగిందని అన్నారు. స్వయం ఉపాధి శిక్షణలో భాగంగా 654 మంది యువతకి నాక్ మరియు ఆర్ సి టి ఖమ్మం ద్వారా శిక్షణ ఇవ్వడం జరిగిందని, నాక్ ద్వారా మిషన్ కోర్సు నందు 37 మందికి మరియు ఆర్ సి టి ద్వారా క్యూట్ ప్రోడక్ట్ మేకింగ్ లో 20 మందికి, అకౌంటింగ్లో 27 మందికి, డైరీ ఫార్మింగ్ లో 23 మందికి, లైట్ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లో 16 మందికి, సెల్ఫోన్ రిపేర్ మరియు సర్వీస్ లో 8 మంది యువతకి వైటిసి శిక్షణ కేంద్రం భద్రాచలం నందు ఆర్సిటీ ఖమ్మం ద్వారా ఉమెన్ టైలరింగ్ లో 33 మంది మరియు కృషి విజ్ఞాన కేంద్రం కొత్తగూడెం వారిచే హనీ బీ కీపింగ్ 21 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని, భద్రాచలం యువత శిక్షణ కేంద్రంలో మూడు జాబ్ మేళాలు నిర్వహించి 34 మంది యువతకు హైదరాబాద్ ప్రైవేట్ కంపెనీలలో 10000 నుండి 15వేల రూపాయల వేతనంతో నేరుగా ఉపాధి కల్పించడం జరిగిందని అన్నారు అసిస్టెంట్ తో ఐటిడిఏ గ్రాంట్ ద్వారా ఐఐటి, ఐఐఐటి నలుగురు విద్యార్థులకు 2,18,000 రూపాయల విలువ గల నాలుగు లాప్టాప్ లు , నీట్ చదువుతున్న ఐదుగురు విద్యార్థులకు రెండు లక్షల రూపాయలు, సెంట్రల్ యూనివర్సిటీలలో ఇంటిగ్రేటెడ్ డిగ్రీ కోర్సు మరియు పిజి కోర్స్ చదువుతున్న ఇద్దరు విద్యార్థులకు లక్ష రూపాయలు, ఐదు సంవత్సరాల లా కోర్స్ చదువుతున్న విద్యార్థికి 30,000 రూపాయలు, ఎంబీఏ చదువుతున్న విద్యార్థికి 30 వేల రూపాయలు, మెడిసిన్ చదువుతున్న ఏడుగురు విద్యార్థులకు 3,50,000 రూపాయలు, యూరప్ మరియు సౌత్ ఆఫ్రికా దేశాలలో అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొందుటకు గాను ప్రయాణ ఖర్చులకు మోడం వంశీకు లక్ష రూపాయలు, ప్రభుత్వ మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కళాశాల మణుగూరులో చదువుతున్న 60 గిరిజన బాలుర విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయుటకు గాను రెండు లక్షల 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగిందని అన్నారు. గిరిజన మ్యూజియం:-2010 సంవత్సరంలో కోయ, నాయక్ పోడ్, లంబాడా మరియు కొండ రెడ్డిలకు చెందిన గిరిజన సంస్కృతిని ప్రదర్శించడానికి భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణమునందు గిరిజన మ్యూజియం స్థాపించబడిందని, గిరిజన మ్యూజియమును మరింత బలోపేతం చేయడానికి, ముఖ్యంగా విద్యార్థుల సందర్శకుల నుండి పెరుగుతున్న ఆదరణ, సందర్శనల నిమిత్తం మరియు ప్రసిద్ధ శ్రీ సీతారామ స్వామి వారి ఆలయానికి సమీపంలో ఉండడం వల్ల అధిక సంఖ్యలో సందర్శనకు అవకాశం ఉన్నందున వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగినదని, గిరిజన సాంస్కృతిక మరియు సాంప్రదాయాలను సందర్శకులను కూడా ఆకర్షించే విధముగా మ్యూజియం అభివృద్ధి చేయడం జరిగినదని, దీనికిగాను రూ 50.00 లక్షల ఖర్చు చేయడం జరిగినదని, ప్రస్తుతం ప్రతిరోజు 900 నుండి 1000 లోపు సందర్శకులు సందర్శిస్తున్నారని అన్నారు. గౌరవ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ గారు మరియు గౌరవ వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మాత్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారి చేతుల మీదుగా గిరిజన మ్యూజియంను 7.5 .2025న మన ప్రారంభం చేయడం జరిగినదని, ప్రారంభించిన రోజు నుండి నేటి వరకు సందర్శకులు తండోపతండాలుగా వచ్చి గిరిజన మ్యూజియం సందర్శించి ఆదివాసీల జీవనశైలిని వారి ఆచార వ్యవహారాలను మ్యూజియం నందు ఏర్పాటుచేసిన గ్యాలరీలను తిలకించి, గిరిజన వంటకాలను ఆస్వాదిస్తున్నారని, గౌరవ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు శ్రీ పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి మరియు గౌరవ మంత్రివర్యులు పంచాయతీరాజ్, గ్రామీణ నీటిపారుదల, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు శ్రీమతి ధనసరి అనసూయ (సీతక్క) ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని శాసనసభ్యులు ఈ గిరిజన మ్యూజియంలో సందర్శించడం జరిగినదని అన్నారు. గిరిజన మ్యూజియమును మరింత బలోపేతం చేయడానికి మోట న్యూఢిల్లీ వారికి తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ వారు రూ. 1.00 కోటి మంజూరి కొరకు ప్రతిపాదనలు పంపడం జరిగినదని, గత నెల 30వ తేదీ రోజున తాజ్ బంజారా హోటల్, హైదరాబాదు నందు జరిగిన సమావేశంలో మోట న్యూఢిల్లీ అధికారులు గిరిజన మ్యూజియం నందు చేపట్టిన అభివృద్ధిని మరియు ప్రజల ఆదరణను చూసి ప్రాజెక్ట్ అధికారి, ఐటీడీఏ భద్రాచలం వారిని ప్రశంసిస్తూ, రూ. 1.00 ఒక కోటి మంజూరు చేయడానికి అంగీకరించినారని అన్నారు. గిరిజన మ్యూజియం నందు ఏర్పాటుచేసిన అభివృద్ధి పనుల వివరములు. 1) సాంప్రదాయ వెదురు ఇల్లు -2, 2)మట్టి ఇల్లు-01,3) మంచే (సెలబ్రేషన్ పాయింట్), 4) సెల్ఫీ పాయింట్లు-2,5) పిల్లల బోటింగ్ పాయింట్, 6) బాక్స్ క్రికెట్, 7) పిల్లల ఆట స్థలం, 8) విలువిద్య, 9) ఇసుక వాలీబాల్, 10) బ్యాట్మెంటన్ కోర్టు, 11) గిరిజన సంస్కృతి చిత్రాలు. గిరిజన సహకార సంస్థ ద్వారా భద్రాచలం నందు గిరిజన సహకార సంస్థ ఐదు సొసైటీలు కలవని, భద్రాచలం, పాల్వంచ, ఇల్లందు, దమ్మపేట మరియు మణుగూరు. డివిజన్ పరిధిలో 113 డిఆర్ డిపోలు మరియు 36 సబ్ డిపోలు, పసుపు కారం శుద్ధి కర్మాగారం మరియు పెట్రోల్ బంకులు 7 ద్వారా గిరిజన కార్డు హోల్డర్లకు గిరిజన సంక్షేమ వసతి గృహాలకు నిత్య అవసర వస్తువుల సరఫరా జరుగుతున్నదని, శుద్ధి చేయబడిన పసుపు మరియు కారంపొడి భద్రాచలం, ఊట్నూరు, ఏటూనాగారం మరియు మన్ననూరు డివిజన్ పరిధిలో సొసైటీలకు 24.43 లక్షలు సరఫరా చేయడం జరిగినదని అన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక 12వ వార్షికోత్సవంలో పాల్గొని ప్రసంగించే అవకాశం కలిగినందుకు ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఆర్ సి ఓ గురుకులం అరుణకుమారి, ఎస్ ఓ భాస్కరన్, హెచ్ ఎన్ టి సి ఉదయ్ కుమార్ ,డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, ఏవో సున్నం రాంబాబు, డిటి ఎల్ టి ఆర్ మనిధర్, ఏ సి ఎం ఓ రమేష్, ఏటిడిఓ అశోక్ కుమార్, జి సి డి ఓ అలివేలు మంగతాయారు, మేనేజర్ ఆదినారాయణ, ఐటీడీఏ కార్యాలయం విభాగంలోని అధికారులు, సిబ్బంది, నర్సింగ్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తి మండల సర్కిల్ వద్ద కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

- **తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీతోనే సిద్ధించిందన్నా కాంగ్రెస్ నాయకులు.**
- **తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ సంక్షేమా పథకాలు కచ్చితంగా ప్రతి పేదవాడికి చెందుంది అన్నారు.**
- **తెలంగాణ ప్రజలకు కన్నతల్లి లాంటి ప్రేమ ను పంచె పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు**

**జనసముద్రం న్యూస్ హన్మకొండ జూన్ 2:**

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సర్కిల్ సెంటర్ కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు,జాతీయ జెండా ఎగురవేసి తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు, తెలంగాణ రాష్ట్రం



కాంగ్రెస్ పార్టీతోనే సిద్ధించిందని తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ సంక్షేమా పథకాలు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న వివిధ కార్యక్రమాలను వివరించారు. అనంతరం స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎలిగేటి, ఇంద్రసేనారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు, సుకినే సంతాజి, సొసైటీ బ్యాంక్ సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు, డైరెక్టర్ ముప్పు మహేందర్, ఎల్కతుర్తి మాజీ సర్పంచ్ గోడిశాల యాదగిరి, డాక్టర్ బొల్లెపోగు రమేష్ బాబు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, అంబాల శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ హుస్నాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి, ఎర్రోళ్ల చైతన్య, యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ మంద సమన్ గౌడ్, మాజీ ఎంపీటీసీ గొర్రె ఆదం, బచ్చు బాపు రావ్, అంబాలా రమేష్, బత్తిని, శ్రీనివాస్, మేకల బాబు, కుర్ర ప్రకాష్, వీరమాళ్ల, రంజిత్ రెడ్డి, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# స్వరనీరాజనానికి పోటెత్తిన జనం..

- డాక్టర్ ఎస్పీ బాలసుబ్రమణ్యం కళా పరిషత్ పేరుతో మాచర్లలో కనీవినీ ఎరుగని రీతిలో సినిమా పాటల పోటీలు..
- ఆదివారం ఉదయం నుండి సోమవారం తెల్లవారుజాము వరకు నిర్విరామంగా కొనసాగిన కార్యక్రమం...

**జనసముద్రం న్యూస్ మాచర్ల (బ్యూరో), జూన్ 2.**

గానగంధర్వుడుడాక్టర్ ఎస్పీ బాలసుబ్రమణ్యం 79 వ జయంతిని పురస్కరించుకొని మాచర్ల పట్టణంలో డాక్టర్ ఎస్పీ బాలసుబ్రమణ్యం కళాపరిషత్ పేరుతో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో ఆదివారం నిర్వహించిన "స్వరనీరాజనం" తెలుగు సినిమా పాటల పోటీలకు జనం పోటెత్తారు. ఆదివారం ఉదయం నుండి జరిగిన ఎంపికకు జిల్లా స్థాయిలో ఇప్పటి వరకూ ఎన్నడూ లేని విధంగా వివిధ ప్రాంతాల నుండి 150 మంది గాయనీ గాయకులు పాల్గొన్నారు. ఈ ఎంపిక ప్రక్రియ ఆదివారం సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగింది. ఎంపికైన వారితో అనంతరం రెండు గంటల విరామం తర్వాత పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీలు సోమవారం తెల్లవారుజాము మూడు గంటల వరకు కొనసాగాయి. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ ముటుకుల కమలాసన్ ప్రారంభించి కొనసాగించారు. ఈ సందర్భంగా కళాపరిషత్ అధ్యక్షులు కొత్తమాసు శ్రీరామమూర్తి మాట్లాడుతూ మాచర్ల పట్టణంలో మొట్టమొదటిగా డాక్టర్ ఎస్పీ



బాలసుబ్రమణ్యం కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన "స్వరనీరాజనం" పాటల పోటీలకు విచ్చేసిన గాయనీ గాయకులందరికీ ఆయన కళా పరిషత్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా పాటల పోటీల కార్యక్రమ నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ పోటీలలో ప్రథమ బహుమతి 10000వేల రూపాయలను విజయవాడకు చెందిన ఎమ్మెస్ శివ బాబు, ద్వితీయ బహుమతి 7000 రూపాయలను వి ఆనందరావు, తృతీయ బహుమతి 5000 రూపాయలను కెయం నాయుడు, నాలుగవ బహుమతి 4000 రూపాయలను బి. కోటేశ్వరరావు, ఐదవ బహుమతి 3000 రూపాయలను వేజెండ్లకు చెందిన వెంకటేశ్వర్లు గెలుపొందారు. వారితో పాటుగా మరో 35 మంది గాయనీ గాయకులకు వెయ్యి రూపాయల కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. అంతేకాకుండా లక్కీ డ్రా ద్వారా పది మంది మహిళలకు వెయ్యి రూపాయల ఖరీదు చేసే చీరలను అందజేశారు. కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది పదవ తరగతి, ఇంటర్ పరీక్షా ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన పదిమంది విద్యార్థులకు కళా పరిషత్ తరపున జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన మాచర్ల మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్ సాహెబ్ మాట్లాడుతూ మాచర్లలో మునుపెన్నడూ లేని విధంగా ఎస్పీ బాలసుబ్రమణ్యం కళా పరిషత్ పేరుతో నిర్వహించిన "స్వరనీరాజనం" పాటల పోటీలకు విశేష స్పందన లభించిందని అన్నారు. ఎప్పుడూ కక్షలు కార్పణ్యాలతో ఉండే పల్నాడు ప్రాంతంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను ఆనందింప చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించిన అధ్యక్షులు కొత్త మాసు శ్రీరామమూర్తిని, ప్రధాన కార్యదర్శి మాగులూరి రాంబాబు, కోశాధికారి పఠాన్ జాన్ ఖాన్, జాయింట్ సెక్రెటరీ పులుసు శ్రీనివాస్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఓరుగంటి చెన్నకేశవరావు, కార్యవర్గ సభ్యులు కాశిబోయిన శివశంకర్,గట్ల కోటిరెడ్డిలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమానికి ప్రత్తిగొడుపు నరసరాజు వ్యాఖ్యాతగా వ్యవహరించిన తీరు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సీనియర్ జర్నలిస్ట్ ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు విద్యాధరణి మురళి ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా విచ్చేశారు. కార్యక్రమం ఆద్యంతం ఆయన పాటల పోటీలను తిలకించి ఆనందించారు. ఈ కార్యక్రమంలో చుందూరు వెంకటేశ్వర్లు, కుర్రి శాయిమార్కొండా రెడ్డిలు కూడ వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో చిన్న పత్రికల సంఘం రాష్ట్ర కోశాధికారి విద్యాధరణి నరసరాజు, కృష్ణవేణి జూనియర్ కాలేజ్, ఎస్ వి ఆర్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ యనమదల వెంకటరామయ్య, ఆక్స్ఫర్డ్ స్కూల్స్ మాజీ ప్రిన్సిపల్ సైకాలజిస్ట్ ఎంబిఎస్ కోటేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, లైన్స్ క్లబ్ రోటరీ క్లబ్ న్యాయవాదులు, డాక్టర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ పోటీలకు హైదరాబాదుకు చెందిన రాజగోపాల్, కళ్యాణి, విశ్వేశ్వరరావు, గొట్టిపాటి రామారావు లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

# హైవే జంక్షన్ లో ఆగి ఉన్న లారీని ఢీకొన్న బైక్ , ఒకరు మృతి.

**జనసముద్రం న్యూస్ మాచర్ల (బ్యూరో), జూన్ 2.**

మాచర్ల పట్టణ పరిధిలో గల చెన్నకేశవ కాలనీ కి, హైవే జంక్షన్ దగ్గరలో టీ పాయింట్ వద్ద ఆగి ఉన్న లారీని వెనక నుండి గుద్దుకొని ఫ్యాటల్ యాక్సిడెంట్ జరిగిన విషయం గురించి. మృతి చెందిన వ్యక్తి వివరాలు ,పాతర్ల సుధాకర్ తండ్రి బాల యోబు, 40 సం, , ఆవుల మంద, ప్రకాశం జిల్లా. దెబ్బలు తగ్గిన వ్యక్తి వివరాలు , దుగ్గల రాజశేఖర్ రెడ్డి తండ్రి మగ్గిరీ రెడ్డి, 45 సం, దొనకొండ, ప్రకాశం జిల్లా. ( జెసిపి డ్రైవర్గా పనిచేస్తున్నాడు ). మృతిచెందిన సుధాకర్ మంచికల్లు గ్రామానికి చెందిన ముసిని నాగేశ్వరరావు తండ్రి దానేశ్వరరావు అని అతను వద్ద డోజర్ డ్రైవర్ గా సుమారు పది రోజుల



క్రితం పనిలో చేరి పనిచేస్తున్నాడు. మాచర్ల రూరల్ మండలం లోని గోపాలపురం వద్ద గల పెట్రోల్ పంపు వద్ద ఉంటారు. సుధాకర్ ,రాజశేఖర్ రెడ్డి అనే ఇద్దరు హోండా షైన్ ఏపీ 40 హెచ్ 0373 బైకుపై మాచర్ల వస్తూ, బైపాస్ జంక్షన్ దాటి కొంచెం ముందుకు రాగా టీ పాయింట్ వద్ద ఆగి ఉన్నటువంటి లారీని వెనకమర్ల గుద్దుకొని కిందపడి దెబ్బలు తగిలినవి 108 అంబులెన్స్ లో హాస్పిటల్కు చేరుస్తుండగా హాస్పిటల్కు వెళ్లేసరికి సుధాకర్ చనిపోయినాడు, దెబ్బలు తగిన వ్యక్తిని వెంటనే మెరుగైన చికిత్స కొరకు నరసరావుపేటకు రిఫర్ చేసినారు. మృతుడైన సుధాకర్ తన భార్య అయిన ఏసమ్మ ను తన ఊరు నుండి ఓనర్ వద్ద డబ్బులు తీసుకుని ఊరికి వెళ్లాని రమ్మని చెప్పగా ఆమె సాయంత్రం 8:00 గంటలకు మాచర్ల రాగా ఆమెను కలవడానికి మృతుడు తన స్నేహితుడైన రాజశేఖర్ రెడ్డిని తీసుకొని అతను బండిపై ఇద్దరు కలిసి మాచర్ల వస్తున్నారు ఇద్దరు మద్యం తాగి ఉన్నారు .రాజశేఖర్ రెడ్డి అను అతను బాగా మద్యం తాగి ఉన్నాడు, రాజశేఖర్ రెడ్డి అనే అతను బైకు నడుపుతున్నాడు వెనుకగా సుధాకర్ అనే అతను కూర్చున్నాడు. రోడ్డు మార్జిన్ లో ఆగినటువంటి లారీని వెనుకగా గుద్ది కింద పడి యాక్సిడెంట్ జరిగింది.

# కేంద్ర ప్రభుత్వ కమిటీలో టీడీపీ ఫ్లోర్ లీడర్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలుకు కీలక బాధ్యత

- ఆంధ్రరాష్ట్రానికి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కన్సల్టెటివ్ కమిటీ చైర్మన్ గా నియామకం
- కేంద్రానికి, సీఎం చంద్రబాబు నాయుడికి ధన్యవాదాలు తెలిపిన ఎంపీ లావు
- హర్షం వ్యక్తం చేస్తున్న పల్నాడు ప్రజలు

**జనసముద్రం న్యూస్ మాచర్ల (బ్యూరో), జూన్ 2.**

టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలకి మరో అరుదైన గౌరవం దక్కింది. నిత్యం రైతుల కోసం ఆలోచిస్తూ.. అటు అన్నదాతకు, ప్రజలకు మేలు చేయాలన్న సంకల్పంతో.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల స్థాయిలో కృషిచేస్తూ, పార్లమెంట్లో తన గలాన్ని




వినిపించే ప్రజా నేతకు మంచి పదవి లభించింది. కేంద్ర ప్రభుత్వం దేశంలోని అన్ని రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు.. కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ కింద.. భారత ఆహార సంస్థ యొక్క సంప్రదింపుల కమిటీలు (కన్సల్టెటివ్ కమిటీ)కు చైర్మన్ లను నియమించింది. ఇందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కన్సల్టెటివ్ కమిటీ చైర్మన్ గా లావు శ్రీకృష్ణదేవరాయలను కేంద్రం నియమించింది. ఈ కమిటీలో చైర్మన్ అయిన లావు శ్రీకృష్ణదేవరాయలు రాష్ట్రం తరుపున కీలక పాత్ర పోషించనున్నారు. రాష్ట్రంలో పర్యటించి.. ఆహార విలువలు, పదార్థాల నాణ్యత, ధాన్యం సేకరణ, కొనుగోలు, ఇతర పంటల ఉత్పత్తులు వంటి వాటిపై అధ్యయనంతో పాటు....అన్నదాతలు, ప్రజలు ఎదురుకుంటున్న సమస్యల పరిష్కారానికి కేంద్రం వద్ద మరింత పోరాడేందుకు వీలు కలుగుతుంది. తన పనితనంతో ఇప్పటికే టిడిపి పార్లమెంటరీ పార్టీ నేతగా రాణిస్తూ, సీఎం చంద్రబాబు గారి ఆధ్వర్యంలో రాష్ట్రానికి నిధులు సేకరించడంలో, అభివృద్ధి సాధించడంలో కృషి చేస్తున్న శ్రీకృష్ణదేవరాయలకు ప్రస్తుతం ఈ పదవి దక్కటం మరింత శుభ పరిణామం. లావు శ్రీకృష్ణదేవరాయలకి ఈ పదవి దక్కడం పట్ల రాష్ట్ర ప్రజలు, మరీ ముఖ్యంగా పల్నాడు ప్రజల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ పదవి తనపై మరింత బాధ్యతను పెంచిందని, అన్నదాతకు ప్రజలకు సేవ చేయడంలో తాను ఎప్పుడూ ముందంజలోనే ఉంటానని, తనకి పదవి రావటం పట్ల కేంద్ర ప్రభుత్వానికి సీఎం చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు తెలిపారు.

# ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలి సిపిఐ డిమాండ్

**జనసముద్రం న్యూస్ చిలమత్తూరు (జూన్ 02)**

ఈరోజు హిందూపూర్ తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా హిందూపురం సిపిఐ కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు స్థలాన్ని కేటాయించి,ఇంటి నిర్మాణానికి అక్షరాల ఐదు లక్షల రూపాయలు లబ్ధిదారులకు చెల్లించాలని సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా తాసిల్దార్ జి. వెంకటేష్ గారికి వినతి పత్రం అందించడం జరిగింది.గత ఒకటిన్నర సంవత్సరం నుండి పేదల వేసుకున్న గుడిసెలకు పట్టాలు మంజూరు చేయాలని హిందూపురం రూరల్ మండలం కిరికెర పొలం,65-2బి2 సర్వేనెంబర్ నందు మూడు ఎకరాల 68 సెంట్లు విస్తీర్ణం మరియు హిందూపురం పట్టణంలోని సిపిఐ కాలనీ పక్కన ఉన్న ప్రభుత్వ స్థలంలో సర్వేనెంబర్ 404-1ఎ నందు ఎకరా 47 సెంట్లు స్థలంలో పేదల వేసుకున్న గుడిసెలకు పట్టాల మంజూరు చేయాలని తాసిల్దార్ కు వినతి ద్వారా కోరారు. ఈకార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు



డి.బాబు,మారుతి రెడ్డి,చలపతి,నరసింహమూర్తి, జబివుల్లా,సిపిఐ సమితి సభ్యులు చాంద్ బాషా,లింగప్ప,శ్రీనివాసులు, నౌషాద్,జియా,అల్లా బకాష్,నాగేంద్ర, సురేష్,శివ తదితరులు పాల్గొన్నారు.

# మాచర్ల మున్సిపల్ చైర్మన్ ,వైస్ చైర్మన్ ఎన్నిక.

**జనసముద్రం న్యూస్ మాచర్ల (బ్యూరో), జూన్ 2.**

మాచర్ల మున్సిపల్ పూర్తిస్థాయి అధికారిక చైర్మన్ గా 27వ వార్డు కౌన్సిలర్ షేక్ మదార్ సాహెబ్ ను కౌన్సిల్ సభ్యులు సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలానే వైస్ చైర్మన్ గా 10వ వార్డు కౌన్సిలర్ యర్రాకుల సిద్దమ్మ ను ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో జరిగిన ఈ ఎన్నికను గురజాల ఆర్డివో మురళీకృష్ణ, జిల్లా అటవీశాఖ అధికారి కృష్ణప్రియ లు రిటర్నింగ్ అధికారులుగా వ్యవహరించారు. అనంతరం ఎన్నికకాబడిన చైర్మన్, వైస్ చైర్మన్ లతో మున్సిపల్ కమిషనర్ వేణుబాబు పదవీ బాధ్యత ప్రమాణస్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారం అనంతరం కూటమి పార్టీ నేతలు పెద్ద సంఖ్యలో వచ్చి , మదార్ ను ఘనంగా సన్మానించి, అభినందించారు.






**ఎమ్మెల్యే జూలకంటికి రుణపడి ఉంటాం - మదార్ సాహెబ్**

ఎన్నికల హామీలో భాగంగా మైనార్టీ వర్గానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ, మాచర్ల పట్టణానికి ఎంతో ఉన్నతమైన పదవిని అందించి, మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డికి సదా రుణపడి ఉంటామని మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్ సాహెబ్ హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే జూలకంటి ఆదేశాల మేరకు మాచర్ల పట్టణ సర్వతోముఖాభివృద్ధికి అహర్నిశలు పాటుపడతామని ఆయన పేర్కొన్నారు. అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పించి, నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళ్తున్న జూలకంటి ఆశయాలకు అనుగుణంగా అందరం కష్టపడి, పార్టీకి, పదవులకు మంచి పేరు తీసుకొస్తామని ఆయన ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.

# మాచర్ల పట్టణంలో మాజీ హోంగార్డ్ మానుపాటి వెంకట కోటయ్య పై దాడి..

**మాచర్ల, జనసముద్రం న్యూస్ జూన్ 2,**



పాత కక్షలు నేపథ్యంలో మాజీ హోంగార్డుని మానుపాటి శ్రీధర్ విచక్షణ రహితంగా మాజీ హోంగార్డ్ పై దాడి చేశారు. ఈ ఘటన మాచర్ల పట్టణంలో 17 వ వార్డు ఎరకలకాలనీలో పాత కక్షల నేపథ్యంలో మాజీ హోంగార్డు వెంకట కోటపై విచక్షణ రహితంగా దాడి చేశారు.రాత్రి వెంకట కోటయ్య కు వరుసకు తమ్ముడు అయిన మానుపాటి భీమయ్య ఇద్దరు మద్యం తాగి ఒకే వద్ద పడుకొని ఉండగా మానుపాటి శ్రీనాథ్ వచ్చి మాజీ హోంగార్డుపై గొడవకు పాల్పడ్డాడు. భీమయ్య గొడవలొద్దని అక్కడ నుంచి పంపించాడు. మరల అర్ధరాత్రి రెండు గంటల సమయంలో మాజీ హోంగార్డ్ వెంకట కోటయ్య ను శ్రీనాథ్ వచ్చి కర్ర తీసుకొని విచక్షణ రహితంగా తల మీద ఒంటిమీద కొట్టినాడని భీమయ్య చెప్తున్నాడు.ముగ్గురు బాగా మద్యం తాగి ఉన్నారు . మానుపాటి శ్రీనాథ్ 2003 సంవత్సరంలో దుర్గి మండలం ముటుకూరు తిరునాళ్ల రోజు తన తండ్రిని మాజీ హోంగార్డు వెంకట కోటయ్య చంపాడని , శ్రీనాథ్ తండ్రి సీరయ్య ,వెంకట కోటయ్య తల్లితో చనువుగా ఉంటున్నాడని చంపేశాడునీ అనుమానాలు వ్యక్తమవుతున్నాయి... మాజీ హోంగార్డు వెంకట కోటయ్య పై రెంటచింతల పోలీస్ స్టేషన్లో రెండు మర్డర్ కేసులు,అటెంప్ట్ మర్డర్ కేస్, పలు సెక్షన్ల పై కేసులు నమోదు అయ్యాయి.. మాజీ హోంగార్డ్ పై రౌడీషీట్ కూడా నమోదయింది. ఘటన జరిగిన వెంటనే మాచర్ల ప్రభుత్వ హాస్పిటల్ కు తీసుకువెళ్లారు, మెరుగైన చికిత్స కోసం నరసరావుపేట తరలించారు. అక్కడి నుంచి గుంటూరు జి జి హెచ్ తరలించినట్లు వైద్యులు తెలిపారు.

# రైతులకు పకృతి వ్యవసాయం పైన అవగాహన

**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ జూన్ 2**
**జనసముద్రం న్యూస్**







అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని రైల్వే కోడూరు మండలం ఉల్లగడ్డ పోడు గ్రామపంచాయతీలో ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నాచురల్ ఫార్మింగ్ గ్రామ స్థాయిలో రెండవ రోజు ఇన్పుట్స్ తయారీ లో భాగంగా విత్తన గుళికలు తయారు చేసి వాటి గురించి ఐ సి ఆర్ పి వెంబడి.సుమలత డెమో చేసి సంఘంలోని మహిళలకు రైతులకు వివరించడం జరిగింది. పంచాయతీలోఉల్లగాడపోడు వివోలో ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ సమావేశానికి ఐ సి ఆర్ పి సుమలత మరియు ఐసిఆర్పిలు హాజరడం జరిగినది. మహిళా రైతులు లకు ఇంటి ఆవరణములో పెరటి తోటలు వేసుకోవడం వలన కలిగే ఉపయోగాలను గురించి వివరించడం అయినది. విత్తనసిద్ధి బీజామృతము ఘనజీవామృతం ద్రవజీవామృతం తెగులుకు అనేక రకాల ఆకులతో కషాయాలు తయారు చేసుకుని ప్రతి రైతు కూడా చేయాలని దీనివల్ల ప్రజలందరూ కూడా ఆరోగ్యవంతులుగా ఉండాలని తెలియజేస్తున్నాము ఈ ప్రక్రియలో ప్రతి రైతు కూడా ప్రకృతి వ్యవసాయంలోమారాలని రైతులకు తెలియజేస్తున్నాము సంఘంలో ఉన్నసభ్యులందరికీ కూడా పెరటి తోటలో వేసుకోవడం వలన కలిగే ఉపయోగాలు గురించి మరియు ప్రతి ఒక్కరు కూడా కిచెన్ గార్డెన్ వేసుకోవాలని ఈ గ్రామసభలో తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది. ఓయ్.మోహన్, ఎం.చంగల్ రాయుడు, సి.లక్ష్మీశ్రవాణి , టి.సుభాషిణి పాల్గొనడం జరిగింది.

# పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు స్థలం, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు స్థలం పేదలకు ఇవ్వాలి సిపిఐ డిమాండ్

- అదేవిధంగా ఇల్లు నిర్మించుకొనే వారికి ఐదు లక్షల ఆర్థిక సహాయం అందించాలి
- సూపర్ సిక్స్ పథకాన్ని తక్షణమే అమలు చేయాలి రాష్ట్ర ప్రభుత్వానికి సిపిఐ విజ్ఞప్తి

**జనసముద్రంన్యూస్, జూన్ 2, పల్నాడు జిల్లా, నర్సరావుపేట**




భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని చెప్పి డిమాండ్ చేస్తూ 2.6.2025 అనగా సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకి సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య అధ్యక్షతన జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు స్థలం, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంటు స్థలం పేదలకు ఇస్తామని చెప్పటం జరిగిందని తక్షణమే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఇల్లు నిర్మించుకునే వారికి 5 లక్షల ఆర్థిక సాయం చేయాలని, సూపర్ సిక్స్ పథకాన్ని అమలు చేయాలని కోరుతూ ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ నాయకులు కోయి శీను, విజయ శాలిని, దానియేలు, జక్రం దేనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మాచర్ల మున్సిపల్ అధికారిక చైర్మన్ గా మదార్ సాహెబ్.!

**జనసముద్రంన్యూస్, జూన్ 2, మాచర్ల :** మాచర్ల మున్సిపల్ పూర్తిస్థాయి అధికారిక చైర్మన్ గా 27వ వార్డు కౌన్సిలర్ షేక్ మదార్ సాహెబ్ ను కౌన్సిల్ సభ్యులు సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలానే వైస్ చైర్మన్ గా 10వ వార్డు కౌన్సిలర్ యర్రాకుల సిద్దమ్మ ను ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో జరిగిన ఈ ఎన్నికను గురజాల ఆర్డీవో మురళీకృష్ణ, జిల్లా అటవీశాఖ అధికారి కృష్ణప్రియ లు రిటర్నింగ్ అధికారులుగా వ్యవహరించారు. అనంతరం ఎన్నికకాబడిన చైర్మన్, వైస్ చైర్మన్ లతో మున్సిపల్ కమిషనర్ వేణుబాబు పదవీ బాధ్యత ప్రమాణస్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారం



అనంతరం కూటమి పార్టీ నేతలు పెద్ద సంఖ్యలోవచ్చి .., మదార్ ను ఘనంగా సన్మానించి, అభినందించారు.

### ఎమ్మెల్యే జూలకంటికి రుణపడి ఉంటాం - మదార్ సాహెబ్

ఎన్నికల హామీలో భాగంగా మైనార్టీ వర్గానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ.., మాచర్ల పట్టణానికి ఎంతో ఉన్నతమైన పదవిని అందించి.., మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డికి సదా రుణపడి ఉంటామని మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్ సాహెబ్ హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే జూలకంటి ఆదేశాల మేరకు మాచర్ల పట్టణ సర్వతోముఖాభివృద్ధికి అహర్నిశలు పాటుపడతామని ఆయన పేర్కొన్నారు. అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పించి, నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళ్తున్న జూలకంటి ఆశయాలకు అనుగుణంగా అందరం కష్టపడి.., పార్టీకి, పదవులకు మంచి పేరు తీసుకొస్తామని ఆయన ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.

# మున్సిపల్ వైస్ చైర్మన్ ని మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు





**జనసముద్రంన్యూస్, జూన్ 2, మాచర్ల** పల్నాడు జిల్లా మాచర్ల పట్టణ మున్సిపల్ ఛైర్మన్ గా షేక్ మధార్ సాహెబ్, అలాగే మున్సిపల్ వైస్ చైర్మన్ గా సిద్ధమ్మ - సిద్ధయ్య యాదవ్ యర్రాకుల ఏకగ్రీవంగా ఎన్నికై బాధ్యతలు స్వీకరించడంతో టీడీపీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. వారిలో మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, టిడిపి సీనియర్ నాయకులు యెనుమల కేశవరెడ్డి, మద్ధిగపు చిన్న వెంకటరామిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు ఉన్నారు.

# డాక్టర్ ఎస్పీ బాలసుబ్రమణ్యం కళా పరిషత్ పేరుతో మాచర్లలో కనీవినీ ఎరుగని రీతిలో సినిమా పాటల పోటీలు..

- **ఆదివారం ఉదయం నుండి సోమవారం తెల్లవారుజాము వరకు నిర్విరామంగా కొనసాగిన కార్యక్రమం...**

**మాచర్ల జనసముద్రం న్యూస్. జూన్ 2.** గానగంధర్వుడుడాక్టర్ ఎస్పీ బాలసుబ్రమణ్యం 79 వ జయంతిని పురస్కరించుకొని మాచర్ల పట్టణంలో డాక్టర్ ఎస్పీ బాలసుబ్రమణ్యం కళాపరిషత్ పేరుతో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో ఆదివారం నిర్వహించిన "స్వరనీరాజనం" తెలుగు సినిమా పాటల పోటీలకు జనం పోటెత్తారు. ఆదివారం ఉదయం నుండి జరిగిన ఎంపికకు జిల్లా స్థాయిలో ఇప్పటి వరకూ ఎన్నడూ లేని విధంగా వివిధ ప్రాంతాల నుండి 150 మంది గాయనీ గాయకులు పాల్గొన్నారు.ఈ ఎంపిక ప్రక్రియ ఆదివారం సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగింది. ఎంపికైన వారితో అనంతరం రెండు గంటల విరామం తర్వాత పోటీలు ప్రారంభమయ్యాయి.ఈ పోటీలు సోమవారం తెల్లవారుజాము మూడు గంటల వరకు కొనసాగాయి.ఈ కార్యక్రమాన్ని డాక్టర్ ముటుకుల కమలాసన్ ప్రారంభించి కొనసాగించారు. ఈ సందర్భంగా కళాపరిషత్ అధ్యక్షులు కొత్తమాసు శ్రీరామమూర్తి మాట్లాడుతూ మాచర్ల పట్టణంలో మొట్టమొదటిగా డాక్టర్ ఎస్పీ బాలసుబ్రమణ్యం కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన "స్వరనీరాజనం" పాటల పోటీలకు విచ్చేసిన గాయనీ గాయకులందరికీ ఆయన కళా పరిషత్ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా పాటల పోటీల కార్యక్రమ నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన ప్రత్యేకమైన ధన్యవాదాలు



తెలిపారు.ఈ పోటీలలో ప్రథమ బహుమతి 10000వేల రూపాయలను విజయవాడకు చెందిన ఎమ్మెస్ శివ బాబు, ద్వితీయ బహుమతి 7000 రూపాయలను వి ఆనందరావు, తృతీయ బహుమతి 5000 రూపాయలను కెయం నాయుడు, నాలుగవ బహుమతి 4000 రూపాయలను బి. కోటేశ్వరరావు, ఐదవ బహుమతి 3000 రూపాయలను వేజెండ్లకు చెందిన వెంకటేశ్వర్లు గెలుపొందారు. వారితో పాటుగా మరో 35 మంది గాయనీ గాయకులకు వెయ్యి రూపాయల కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. అంతేకాకుండా లక్కీ డ్రా ద్వారా పది మంది మహిళలకు వెయ్యి రూపాయల ఖరీదు చేసే చీరలను అందజేశారు. కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది పదవ తరగతి,ఇంటర్ పరీక్షా ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన పదిమంది విద్యార్థులకు కళా పరిషత్ తరఫున జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన మాచర్ల మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్ సాహెబ్ మాట్లాడుతూ మాచర్లలో మునుపెన్నడూ లేని విధంగా ఎస్పీ బాలసుబ్రమణ్యం కళా పరిషత్ పేరుతో నిర్వహించిన "స్వరనీరాజనం" పాటల పోటీలకు విశేష స్పందన లభించిందని అన్నారు.ఎప్పుడూ కక్షలు కార్పణ్యాలతో ఉండే పల్నాడు ప్రాంతంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను ఆనందింప చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించిన అధ్యక్షులు కొత్త మాసు శ్రీరామమూర్తిని, ప్రధాన కార్యదర్శి మాగులూరి



రాంబాబు, కోశాధికారి పఠాన్ జాన్ ఖాన్, జాయింట్ సెక్రెటరీ పులుసు శ్రీనివాస రెడ్డి, ఉపాధ్యక్షులు బాహాటం శేషగిరి రాజు,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఓరుగంటి చెన్నకేశవరావు, కార్యవర్గ సభ్యులు కాశిబోయిన శివశంకర్,గట్ల కోటిరెడ్డిలను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమానికి ప్రత్తిగొడుపు నరసరాజు వ్యాఖ్యాతగా వ్యవహరించిన తీరు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సీనియర్ జర్నలిస్ట్ ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు విద్యాధరణి మురళి ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా విచ్చేశారు. కార్యక్రమం ఆద్యంతం ఆయన పాటల పోటీలను తిలకించి ఆనందించారు.ఈ కార్యక్రమంలో చుండూరు వెంకటేశ్వర్లు, కుర్రి శాయిమార్కొండా రెడ్డిలు కూడ వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో చిన్న పత్రికల సంఘం రాష్ట్ర కోశాధికారి విద్యాధరణి నరసరాజు, కృష్ణవేణి జూనియర్ కాలేజ్, ఎస్ వి ఆర్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ యనమదల వెంకటరామయ్య, ఆక్స్ఫర్డ్ స్కూల్స్ మాజీ ప్రిన్సిపల్ సైకాలజిస్ట్ ఎంబిఎస్ కోటేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ పోలూరి నరసింహారావు, మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు తోపాటు పట్టణంలోని లైన్స్ క్లబ్ రోటరీ క్లబ్ న్యాయవాదులు, డాక్టర్లు, పుర ప్రముఖులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ పోటీలకు హైదరాబాదుకు చెందిన రాజగోపాల్, కళ్యాణి, విశ్వేశ్వరరావు, గొట్టిపాటి రామారావు లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

# టిటిడి నాయకుడు గంగిరెడ్డిపై దాడి హేయమైన చర్య: కౌన్సిలర్ డా. పాపిరెడ్డి మదన మోహన్ రెడ్డి

**రాయచోటి జనసముద్రం న్యూస్ జూన్ 2**



అన్నమయ్య జిల్లా రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని ఎగువ అబ్బవరానికి చెందిన టిడిపి నాయకుడు గంగిరెడ్డిపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వర్గీయులు దాడి చేయడం హేయమైన చర్యగా కౌన్సిలర్ డా. పాపిరెడ్డి మదన మోహన్ రెడ్డి అభివర్ణించారు. దాడిలో గాయపడిన గంగిరెడ్డిని రాయచోటి ఏరియా ఆసుపత్రిలో పరామర్శించిన ఆయన, బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా తోడుంటామని భరోసా ఇచ్చారు. మీడియాతో మదన మోహన్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ సిపి నాయకులు ఆనంద రెడ్డి, అతని అనుచరులు ఇసుక, మట్టి అక్రమంగా తరలిస్తూ సంపద కూడగట్టారని, ఆ అహంకారంతో ప్రజలను భయపెట్టి రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. ఇటువంటి దాడులను ఖండించిన మదన మోహన్ రెడ్డి, దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు.

# ఫుడ్ కార్పొరేషన్ అఫ్ ఇండియా ఏపి చైర్మన్ గా లావు కృష్ణదేవరాయలు ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేసిన షేక్ జానీ భాషా



**జనసముద్రంన్యూస్, జూన్ 2, కారంపూడి** ఫుడ్ కార్పొరేషన్ అఫ్ ఇండియా ఏపి కమిటీ చైర్మన్ గా నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు, టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు లావు శ్రీకృష్ణదేవరాయలు ను కేంద్ర ప్రభుత్వం నియమించడం పట్ల కారంపూడి పట్టణ మాజీ టీడీపీ నాయకులు షేక్ జానీ భాషా హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. నిత్యం ప్రజాసమస్యల పరిష్కారానికి కృషిచేసే లావు శ్రీకృష్ణదేవరాయలుకు ఎఫ్.సి. ఐ చైర్మన్ గా కేంద్ర ప్రభుత్వం నియమించడం పట్ల ప్రధాని మంత్రి నరేంద్ర మోదీకి నరసరావుపేట పార్లమెంట్ ప్రజల తరపున మరియు మాచర్ల నియోజకవర్గం తరపున ధన్యవాదములు తెలిపినట్లు షేక్ జానీ భాష తెలిపారు.

# కొల్పరి లో సేవ్ చార్ట్ బుల్ ట్రస్ట్ సమావేశం



**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది 3** విశాఖపట్నం కు చెందిన సేవ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అల్లూరి జిల్లా చింతపల్లి మండలం కొలపరి లో సోమవారం వాలంటీర్స్ ఒరిెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 50 మంది వాలంటీర్లు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ట్రస్ట్ చైర్మన్ అశోక్ కుమార్ మాట్లాడుతూ సేవ్ చారిటబుల్ ట్రస్ట్ యొక్క ప్రధానమైన ఉద్దేశం " విలువలతో కూడిన విద్యను అందించడమని, చిల్డ్రన్ క్యారెక్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం" క్రింద ప్రతి గ్రామంలో సాయంత్రం ఒక గంట సమయం వాలంటీర్లు ఈ కార్యక్రమం లో పిల్లలకు విలువలతో కూడిన ఎడ్యుకేషన్ అందిస్తారని తెలిపారు. తద్వారా పిల్లలు భవిష్యత్తులో విలువలతో కూడిన జీవితం పొందడమే కాకుండా మెరుగైన సమాజం ఏర్పడుతుందన్నారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ చంటిబాబు మాట్లాడుతూ ఈరోజు సమాజంలో హత్యలు, మానభంగాలు, దొంగతానాలు, తీవ్రవాదులు గా మనం చూస్తున్న అనేక నేరాలకు పాల్పడుతున్న వ్యక్తులు ఒకప్పుడు వారి బాల్యంలో సరైన పెంపకం లేకపోవడమే కారణమని. అందుచేత రాబోయే తరాలను బాధ్యతయుత పౌరులుగా తీర్చిదిద్దే ఉద్దేశ్యముతో ఎలాంటి మతాలకు సంబంధం లేకుండా ఉన్నతమైన విలువలు కలిగిన సమాజ కొరకు మా వంతు కృషి చేస్తున్నామనీ అన్నారు . ప్రాజెక్ట్ మేనేజర్ కే జాన్ మాట్లాడుతూ స్కూల్స్ లో కాలేజీలలో నేర్పించే విద్య మన కెరీర్ కు ఉపయోగపడతుంది గాని మేము నేర్పించే విద్య మంచి క్యారెక్టర్ తో ఎలా జీవించాలో నేర్పిస్తుందని. ఇందుకు సహకరిస్తున్న మా వాలంటీర్లు అందరికి మా హృదయపూర్వక కృతజ్ఞతలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ సారు...!! మామిడి రైతులు ఆర్తనాదాలు వినరండి..!!

- **మద్దతు ధర ప్రభుత్వం రైతులకు ప్రకటించలేనప్పుడు..?? బ్యాంకులో తీసుకున్న రైతు రుణాలు మాఫీ చేయండి..!!**
- **మామిడి రైతులకు గిట్టుబాటు ధర ఎక్కడ..?? పండ్లు రైతులకు మీ బాసట ఎక్కడ..??**
- **ప్రభుత్వ పెద్దలు...! రైతులు కు న్యాయం చేయాల్సిన అధికారులు ఎక్కడ..??**
- **ఫ్యాక్టరీలకేమో ఎమ్మార్పీ ధర..?? రైతులకు మాత్రం కన్నీటి గాథ ..!!**
- **రైతులను నిలువునా ముంచుతున్న మండిల దళారులు, సిండికేట్ అయిన ఫ్యాక్టరీ దళారులు..??**

**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ జూన్ 2 జనసముద్రం న్యూస్** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూర్ నియోజకవర్గంలో మామిడి రైతుల పరిస్థితి రోజురోజుకు దిగజారి పోతున్నది రైతుకు గిట్టుబాటు ధర లేక మానసికంగా కుంగిపోతున్నాడు...ఎవరిని అడగాలో తెలియక తన బాధని ఎవరికి చెప్పుకోవాలో తెలియక తన కన్నీటి బాధని తను గుండెల్లో దాచుకొని కుమిలి కుమిలి ఏడుస్తున్నారు... ఇప్పటివరకు పండ్ల రైతుల కి గిట్టుబాటు ధర లేదు ఏ నాయకుడు వచ్చినా తమ స్వార్థాల కోసం రైతులకు



గిట్టుబాటు ధర అంటూ నియోజకవర్గంలో కోల్డ్ స్టోరేజీలు పెడతామని చెప్పడమే తప్ప చేసి చూపించిన నాయకుడే లేడు అంటూ "గంటపదంగా" చెప్పగల ము అంటూ రైతులు వాపోతున్నారు, ఏ రైతు దగ్గరైన మండి వ్యాపారస్తులు ఐదు రూపాయలు కమిషన్ తీసుకుంటూ...!! కొనుగోలు దారులు వద్ద ఐదు రూపాయలు కమిషన్ తీసుకుని వ్యాపారం చేస్తారు..!!, అంతేకాక మండి నుంచి ఫ్యాక్టరీలకు పంపే సిండికేట్ దళారులు ఒక టన్ను మీద ఎంత మార్జిన్ పెట్టుకొని పంపిస్తున్నారు...?? ఒక ట్రాక్టర్ 4 లేదా 5 టన్నులు కాయలు రైతు మండికి తీసుకురావాలంటే 10,000 రూపాయలు ఖర్చు వస్తుంది, రైతు ఎలా భరించాలని... మామిడికాయలు రేటు మాత్రం 5 రూపాయల నుండి 15 రూపాయల మాత్రమే ఉంది, సంవత్సరం రోజులు రైతు కష్టపడి నాగలితో దున్ని మామిడి చెట్లు భజినిక మరియు ఎండుపులను క్లీన్ చేపించి మూడు దఫాలు దున్నించి, మామిడి తోటకు ఎరువులు వేయించి సరైన టైంలో 7 నుండి 8 తూర్లు మందులు కొట్టించి స్టార్టర్లు మరియు మోటార్ వైర్లు దొంగల నుండి రక్షించుటకు నెలకు 8000 ఇచ్చి కాపుదారులు పెట్టుకొని, మామిడికాయలు కోసి మామిడి కాయలు మండీలకు తీసుకొస్తే.. మామిడి కాయల రైతులుకు చేతిలోకి వస్తున్నది కరిగిపోతున్న ఐసు ముక్క మాత్రమే..!! ఎన్నో సంవత్సరాలగా రైతుల అప్పులు చేస్తూ... ఆ అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకోవడం, బ్యాంక్ లో చేసిన అప్పులు తీర్చలేక అవమానానికి తట్టుకోలేక సావుకు బైపడి కుటుంబాన్ని వదిలేసి తన చావును కూడా తన కుటుంబానికి తెలియకూడదని వెళ్లిపోయిన వారు ప్రతి గ్రామంలో రైతులు ఉన్నారని చెప్పడంలో అతిశయోక్తి లేదు.. అంటూ మామిడి రైతులు చెప్పుకొస్తున్నారు.. వీళ్ళు చెబుతున్న బాధ లు వింటుంటే ఎన్ని ప్రభుత్వాలు మారినా రైతుకు అండగా నిలబడే సర్కార్ ఇప్పుడు వరకు రాలేదంటూ రైతులు చెప్పుకొస్తున్నారు, అంతేకాక సంవత్సరంలో ప్రతి సీజన్లో వచ్చే ప్రతి పంటకి ప్రభుత్వం గిట్టుబాటు ధర ప్రకటించని దాని వల్లనే రైతులకి ఈ పరిస్థితి.. అదే ప్రభుత్వం రైతులు పడుతున్న బాధలు పట్టించుకోని గిట్టుబాటు ధర కల్పిస్తే ఏ రైతు కూడా ఆత్మహత్యలు కానీ గ్రామం వదిలి వెళ్లిపోవడం కానీ జరగదు. అంటూ చెప్పుకొస్తున్నారు దయచేసి ఇప్పటికైనా కంపెనీలకు ఎంఆర్పి రేట్ ఏ విధంగా ఫిక్స్ చేస్తారో అదే విధంగా రైతులకు కూడా ప్రతి పంటకి ప్రభుత్వం చొరవ తీసుకొని కలెక్టర్ గారు గిట్టుబాటు ధర ప్రకటించవలసిందిగా రైతులు, ప్రజలు కోరుతున్నారు...

# JEE అడ్వాన్స్ లో 372 ర్యాంక్ సాధించిన మంత్రి రెడ్డి వెంకట గణేష్ రాయల్ ను అభినందించిన రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాస్ బాబు



**చిన్నమండెం జనసముద్రం న్యూస్ జూన్ 2** సోమవారం రోజు విడుదలైన JEE అడ్వాన్స్ ఫలితాలలో చిన్నమండం మండలం T చాకిబండ గ్రామం బలిజపల్లె వాస్తవ్యులు మంత్రి రెడ్డయ్య గారి కుమారుడు మంత్రి రెడ్డి వెంకట గణేష్ రాయల్ అల్ ఇండియా లెవల్లో 372 ర్యాంక్ సాధించిన సందర్భంగా రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టీడీపీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు ని మంత్రి రెడ్డయ్య తన కుమారునితో కలిసి వచ్చి ప్రసాద్ బాబు గారికి ర్యాంక్ విషయం తెలియజేసారు, ఈసందర్భంగా ప్రసాద్ బాబు గారు రెడ్డి వెంకట గణేష్ రాయల్ ను అభినందించి శుభాకాంక్షలు తెలియజేసారు,ఈకార్యక్రమంలో మంత్రి రెడ్డి భాస్కర్, పవన్ తదితరులు

# లక్కిరెడ్డిపల్లి మండలంలో బక్రీద్ సందర్భంగా గోవధ జరగకుండా చూడాలని, సిఐ కొండారెడ్డికి, తాసిల్దార్ కి వినతి పత్రం సమర్పించిన హిందూ సంఘాలు.




**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూన్ 3**
మండలంలో బక్రీద్ సందర్భంగా గోవధ జరగకుండా చూడాలని సిఐ కొండారెడ్డి కి, ఎమ్మార్వో ఆఫీస్ లో డిటి రెడ్డయ్యకు వినతి పత్రాలుసమర్పించినహిందూ సంఘ నాయకులు

పూజ్యనీయమైన గోవు సంరక్షణ కోసం తగు చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ - బజరంగ్ దళ్ అధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు హిందూవులు, ముస్లింలు సోదర భావంతోమెలగాలని హిందువులకి పూజ్యనీయం అయినా ఆవును వధించడం వాళ్లు పాపంగా భావిస్తారు కాబట్టి దయవుంచి అలాంటి చర్యలకు పాల్పడకూడదని తెలియజేశారు

మనం అందరం సోదరభావంతో కలిసి మెలిసి బ్రతుకుతున్నవాళ్ళం హిందువుల మనోభావాలను దెబ్బతీయకుండా వారి సాంప్రదాయాలను గౌరవించాల్సిన బాధ్యత భారతీయ ముస్లిం సోదరుల పైన ఉందని తెలియజేశారు

# పేద, మధ్యతరగతి వారికి ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు మంజూరు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు ధన్యవాదాలు చొప్పదండి కాంగ్రెస్ నాయకులు

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**
చొప్పదండి మున్సిపల్ పరిధిలో గల 12వ వార్డులో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు గుర్రం మల్లేశ్వరి రవీందర్ నూతన గృహం నిర్మాణానికి ముగ్గు పూజ కార్యక్రమంలో పట్టణ మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

ఈ సందర్భంగా మాజీ పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో చొప్పదండి పట్టణానికి 110 ఇండ్లను మంజూరు చేయడం జరిగింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో పేదవారి సొంతింటి నిర్మాణం కలగానే మిగిల్చింది, ఏనాడు పట్టించుకోలేదు, కాంగ్రెస్ పార్టీఈరోజుప్రజాప్రభుత్వంలోపేద, మధ్యతరగతి వారి చిరకాల కోరిక రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు సాకారం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నకు ఈ సందర్భంగా చొప్పదండి పట్టణ



మండల ప్రజల తరపున ధన్యవాదాలు తెలియ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొత్తూరు మహేష్, మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు చందు పెరుమళ్ళ గంగయ్య గౌడ్ రమేష్ గౌడ్ శంకర్ మాజీ సర్పంచ్ సుధాకర్ గౌడ్, మునిగల చందు, డేవిడ్, బొడిగే తిరుపతి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# వైఎస్ఆర్ సిపి యువనాయకుడి మాతృమూర్తి మృతికి నివాళులు అర్పించిన శ్రీకాంత్ రెడ్డి



**రామాపురం జనసముద్రం న్యూస్ జూన్ 3**
రామాపురం మండలం రాచపల్లె గ్రామం బీదవాండ్లపల్లెకు చెందిన వైఎస్ఆర్ సిపి యువనాయకుడు దుగ్గనపల్లె యోగాంజులు రెడ్డి మాతృమూర్తితులసమ్మ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు.
సోమవారంఉదయం తులసమ్మ భౌతిక కాయాన్ని స్థానిక నాయకులతో కలసి వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు.
ఆమె మృతిపట్ల సంతాపం తెలిపి వారి కుటుంభ సభ్యులను పరామర్శించారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.02) జనసముద్రం న్యూస్**
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి,జాతీయ జెండా ఆవిష్కరించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణా రెడ్డి.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య



అతిథులుగా పాల్గొన్న భువనగిరి మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత,కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి,బూడిద బిక్షమయ్య గౌడ్.ఈ కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా,మండల,పట్టణ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మాజీ సర్పంచ్ గుర్రం కరుణశ్రీ కేశవులు



**జనసముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్:**
ఆమనగల్ పట్టణంలో పేదవారి సొంత ఇంటి కలను నిజం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించిందని ఆమనగల్లు మాజీ సర్పంచ్ గుర్రం కరణశ్రీ కేశవులు అన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని చంద్రయన్ పల్లి తండాలో సోమవారం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందించి. ముగ్గు పోసి ఇంటి పనులను ప్రారంభించారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకోగా, మరో అదనంగా 1000 ఇండ్లు ఎమ్మెల్యే మంజూరు చేయించారని తెలిపారు. రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తున్నామని తెలిపారు. సంక్షేమ పథకాలు అందించడంలో అవినీతికి తావు లేదని కేశవులు పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించిందని, గృహ జ్యోతి పథకంతో 200 యూనిట్లను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల మేరకు ఇండ్లను నిర్మించుకొని రూ 5 లక్షల ఆర్థిక సాయం పొందాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో తండావాసులు రాగ్య నాయక్, శ్రీను నాయక్ తదితరులు. పాల్గొన్నారు

# గిరిజన చట్టాలు హక్కులకు అనుసరించి షాపులు ఇల్లులు కోల్పోతున్న వారికి ప్రత్యామ్నయం చూపించిన తర్వాతనే కాళీ చేయించాలి

**- ఆదివాసి గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు. బోనంగి చిన్నయ్య పడాల్ అధికారులకు సూచించారు.**

**జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్ తేది 3**
అల్లూరి జిల్లాలో రోడ్ల విస్తరణలో భాగంగా చింతపల్లి మండల కేంద్రంలో కూడా రోడ్డు విస్తరణ చేపట్టారు. ఆర్ అండ్ బి స్థలమైతే 40 మీటర్లు. పంచాయితీ స్థలం అయితే. 30 మీటర్లు ఇప్పుడున్న మెయిన్ రోడ్ నుంచి చుట్టుపక్కల ఉన్న షాపులు ఇల్లులు ఖాళీ చేయాలని ప్రభుత్వం కోర్టు ఆదేశించిందని శనివారం చింతపల్లిలో రోడ్డుకు ఇరువైపులా నోటీసులుఇచ్చిఖాళీచేయించడంజరుగుతుందని. సోమవారం ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో. చింతపల్లి డిప్యూటీ తాసిల్దార్ కి



వినతిపత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. ఇది ఐదవ షెడ్యూల్ గిరిజన ప్రాంతమని సర్వ అధికారాలు గిరిజన సలహా మండలి సూచనతో రాష్ట్ర గవర్నర్ కి మరియు రాష్ట్రపతికి తప్ప పరిపాలిస్తున్న ప్రభుత్వాలకి గిరిజన చట్టాలు హక్కులు భూమిపైన అధికారం లేదని గతంలో సమత స్వచ్ఛంద సంస్థ మరియు బిర్లా కంపెనీ మధ్య జరిగిన చర్చలో సుప్రీంకోర్టు ఇచ్చిన జడ్జిమెంట్ అని గుర్తు చేశారు. అటువంటప్పుడు ప్రభుత్వం చెప్పిందని కోర్టు ఆదేశించిందని. ఆదివాసి గిరిజన షాపులు ఇల్లులు ఎలా తొలగిస్తారని ప్రశ్నించారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ఇల్లులు భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారం ఇచ్చి ప్రచ్చన్నయం చూపినప్పుడే తొలగింపులు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించాలని చిన్నయ్య పడాల్ కోరారు, లేకపోతే బాధితులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆఫీస్ కి వస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన షాపు ఇల్లులు బాధితులు .వసుపరి హంసరాజు ఆటో డ్రైవర్ రమణ, సాగిన రామరాజు. నరేష్. ఉమా. గంగన్నపడాల్. జల్లి సుధాకర్. మరియు బాధితులు పాల్గొన్నారు.

# ఉద్యోగాలు మాకు లేవు. భూమి మాది కాదు ఈ ప్రాంతంలో ఉన్న మేమైనా ఆదివాసి గిరిజనులమో కాదో ప్రభుత్వాలు కోర్టులు చెబితే మంచిది

**జిల్లా ఇంచార్జి,జనసముద్రం న్యూస్,తేది 3**
ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. కిల్లో సురేంద్ర పరిపాలిస్తున్న ప్రభుత్వాలపైన. తీర్పులిస్తున్న కోర్టుల పైన మండిపడ్డారు, గిరిజనులకు స్పెషల్ డిఎస్సి, 100% ఉద్యోగాలు గిరిజనులకు ఇవ్వాలని గత నెల 31వ తేదీన శ్రీకాకుళం జిల్లా సీతంపేటలో ప్రారంభించిన జీపు జాత, అల్లూరు జిల్లా చింతపల్లి లో ఈరోజు చేరుకుంది, పాత బస్టాండ్ లో జరిగిన సభలో ముఖ్య ముఖ్య అతిథిగా హాజరైన సురేంద్ర మాట్లాడుతూ, జీవో నెంబర్ 3 రద్దు చేసినప్పటి నుంచి గిరిజనుల పక్షాన ఆదివాసి గిరిజన సంఘం ప్రభుత్వాలపైన బలమైన పోరాటాలు చేసినప్పటికీ ప్రభుత్వంలో చలనం లేదని అన్నారు. అంతేకాకుండా ఏజెన్సీలో బంద్ లు కూడా చేశామని గుర్తు చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అప్పటి ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు అల్లూరి జిల్లా అరకువేలి సభలో వచ్చి జీవనంభృతి కి చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చారని అయినా రాష్ట్రవ్యాప్తంగా తీసుకున్న జనరల్ డీఎస్సీ తప్ప జీవో నెంబర్ 3 కి చట్టబద్ధత లేదు, గిరిజనులకు డీఎస్సీ రాలేదు అని ఆరోపించారు, ఏజెన్సీ ప్రాంతంలో 100%



ఉద్యోగ ఉపాధ్యాయ నియామక చట్టం చేస్తేనే ఆదివాసులకు న్యాయం జరుగుతుందని. మిగతా రెండో ఆప్షన్ అమలు చేస్తే గిరిజనులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు, మెగా డీఎస్సీలో ఏజెన్సీ ప్రాంతంలో ఆరు శాతం రూల్ ఆఫ్ రిజర్వేషన్స్ అమలు వలన ఏజెన్సీ ప్రాంత టీచర్ పోస్టులు 76 పోస్టులకు ఆదివాసులకు దక్కేది కేవలం 42 మాత్రమే అని. గిరిజన మంత్రిఆదివాసులకు 2 వేల పోస్టులు వస్తుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

అంతేకాకుండా గిరిజన ప్రాంతంలో టూరిజం పేరుతో గిరిజనేతరు లు కాటేజీలు కట్టి భూ దోపిడికి గురి చేస్తున్నారని అక్కడే1/70 భూ పదలాయింపుచట్టం కనుమరుగవుతుందని అందుకే ఒకవైపున ఉద్యోగాలు మాకు రాకుండా పోయి. రెండో వైపున గిరిజన భూములు చట్టం ఉన్న కరిగిపోతున్నప్పుడు. ఈ ప్రాంతంలో బతికేటువంటి మేమైనా ఆదివాసి గిరిజనులు అవును కాదు ప్రభుత్వాలు చెబితే మంచిదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అనంతరం ఆదివాసి ట్రస్టులో డబ్బులు కట్టిన బాధితులు కిల్లో సురేంద్ర కి వినతి పత్రం సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాస్తామని బాధితులకు హామీ ఇచ్చారు. అశోక్. మండలం బాలయ్య. కృష్ణ ఆదివాసిట్రస్టుబాధితులు. మరియు. చింతపల్లిలో రోడ్లు విస్తరణలో భాగంగా షాపులు ఇల్లులు కోల్పోతున్న ఆదివాసి గిరిజనులు మరో వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి. ఏ అశోక్. చింతపల్లి జికె వీధి రెండు మండలాలఆదివాసిగిరిజనసంఘం నాయకులు. పాంగి ధనుంజయ్, పాంగి బాలయ్య. సాగిన చిరంజీవి. మజ్జి రాంబాబు. కిలో సింహాచలం. శేఖర్. సోమలింగం. తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి. పోలీసు అధికారులను ఆదేశించిన, జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు



**రాయచోటి జనసముద్రం న్యూస్ జూన్ 3**
అన్నమయ్య జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించిన అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ సోమవారం ""ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ



కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులకు వేధింపులు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్ లైన్ మోసం, ప్రేమపేరుతో మోసం,ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకుని, తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లాపోలీసుప్రధానకార్యాలయానికిపంపించాలని , ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు.
రాయచోటి టౌన్ నుండి వికలాంగురాలు కాత్యాయని. తన సమస్య చెప్పుకునేందుకు ఎస్పీ కార్యాలయానికి వచ్చారు. విషయం తెలుసుకున్న ఎస్పీ ఆమె వద్దకే వెళ్లి సమస్య విన్నారు. ఆమె ఇచ్చిన పిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ చట్ట పరిధిలో ఆమె సమస్యను పరిష్కరించాలని రాయచోటి అర్బన్ ఇన్స్పెక్టర్ గారిని ఆదేశించారు.
వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణజరిపి,వారి సమస్యలను పరిష్కరిస్తామని ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలోఫిర్యాదుచేయవచ్చనిసూచించారు. సదరు ఫిర్యాదులను "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలోసత్వరన్యాయంచేయడంజరుగుతుందని,జిల్లాఎస్పీ.వి.విద్యాసాగర్నాయుడు తెలిపారు

# డాక్టర్ పెద్దీస్ కంటి ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.02) జనసముద్రం న్యూస్**
భువనగిరి పట్టణ కేంద్రంలోని విద్యానగర్ లో సోమవారం రోజున డాక్టర్ పెద్దిస్ కంటి ఆసుపత్రిని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ప్రజలకు మంచి వైద్యం అందించాలని, అత్యాదునిక పరికరాలతో ఏర్పాటు చేసిన ఆసుపత్రివైద్యసేవలనుజిల్లాప్రజలుఉపయోగించుకోవాలని కోరారు.కంటి వైద్య నిపుణులు డాక్టర్ పెద్ది సంతోష్ మాట్లాడుతూ నూతన టెక్నాలజీతో అతి తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందిస్తామనిదీన్నిజిల్లాప్రజలుఉపయోగించుకోవాలని కోరారు.
అనంతరం డా.పెద్ది సంతోష్ ను ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.




ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి,మార్కెట్కమిటీచైర్మన్రేఖబాబురావు, మున్సిపల్ మాజీ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, స్థానిక కౌన్సిలర్ భాష బోయిన రాజేష్,డాక్టర్ సిహెచ్ జగన్మోహన్ రావు,డాక్టర్ వి.రాజలింగం,కాంగ్రెస్ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్,ఆసుపత్రి ఎం డి. పెద్ది మురళి, డైరెక్టర్ పెద్ది.సుకేష్,పసుపునూరి నాగభూషణం, పసుపునూరి మనోహర్,గడ్డం సోము చంద్, డా.మానవ్,డాక్టర్ మోహన్,డాక్టర్ లింగా కిరణ్, డాక్టర్ విజయ్ శర్మ, డాక్టర్ కరణ్ రెడ్డి,డాక్టర్ అనిల్ కుమార్,డాక్టర్ సంధ్యా మేడం,సుదర్శన్ రెడ్డి,మంచాల రిషికేష్,నూనె వెంకటేష్,అశోక్, భాస్కర్,మందడి ఉపేందర్ రెడ్డి,పలువురు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

- ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డితో కలిసి హాజరైన టిపిసిసి ఉపాధ్యక్షులు,తోటకూర వజ్రేష్ యాదవ్
- ఎందరో ఉద్యమకారుల ఆత్మ బలిదానాల వల్ల ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష నెరవేరింది
- టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్




మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.03)

జనసముద్రం న్యూస్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,టిపిసిసిఉపాధ్యక్షులు,మేడ్చల్నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్లతోకలిసిహాజరై అంతాయిపల్లిలోని కలెక్టర్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి,ప్రసంగించారు.అదేవిధంగా ముఖ్య అతిథి చేతుల మీదుగా లబ్ధిదారులకు కుట్టు మిషన్లు,క్రీడలలో ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులు,జిల్లాలో 10 వ తరగతి ఉత్తీర్ణతలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు,జిల్లా రైతులకు నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బోంగునూరి శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రిజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి,జిల్లా అడిషనల్ కలెక్టర్లు విజయేందర్ రెడ్డి,కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి,డీసీపీ కోటి రెడ్డి,జిల్లావిద్యాశాఖాధికారి విజయ్ కుమారి, జిల్లాఅధికారులు,మండల్మున్సిపల్,మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు

ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేకమంది యువకులు ఆత్మ బలిదానాలు చేసుకున్నారనిఇంకాతెలంగాణఉద్యమకారులు బలిదానాలు చేసుకోవద్దని తెలంగాణ ప్రజల ఆకాంక్ష సరైందని ప్రజలకు ఇచ్చిన మాటప్రకారం అందరిని ఒప్పించి మెప్పించి తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను శ్రీమతి సోనియాగాంధీ గారు నెరవేర్చారని అన్నారు. కానీ 10 సంవత్సరాలలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేవని,కెసిఆర్కుటుంబంబాగుపడింది కానీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను మాత్రం నెరవేర్చలేరు.

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఉచిత బస్సు,రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్,ఐదువందలకుగ్యాస్సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు,రాజీవ్ ఆరోగ్యశ్రీ పది లక్షల వరకు పెంపు,రైతు రుణ మాఫీ,రైతు బరోసా,సన్న బియ్యం పంపిణీ,భూ భారతి,సుమారు 60,000 వేల ఉద్యోగాలు,ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు,రాజీవ్ యువ వికాస క్రింద యువతి యువకులకు సబ్సిడీ లోన్లు ఈ విధంగా ఇంకా అనేక అభివృద్ధిసంక్షేమ కార్యక్రమాలు ప్రజాపాలనలో ప్రజలకు అందిస్తూ నిరంతరం రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి మరియు మంత్రులుపాటుపడుతున్నారనికొనియాడారు .రాష్ట్రంలోనిగ్రామాల్లో,మున్సిపాలిటీలోమౌలిక వసతులు చేపట్టడం కోసం అనేక నిధులు మంజూరు చేస్తున్నారని అన్నారు,ఇప్పుడు దొరలపాలనపోయిప్రజాపాలనకొనసాగుతుందని తెలిపారు.

# శ్రమతోనే ఉజ్వల భవిష్యత్తు

-ఎస్సై నుండి అడిషనల్ఎస్పీగా ఉద్యోగ ప్రస్థానం
-ప్రతిష్టాత్మక మహోన్నత సేవా అవార్డు



జన సముద్రం న్యూస్, కోహెడ, జూన్ 3: (కోహెడ ప్రసాదరావు)

శ్రమతోనే వ్యక్తికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని నిరూపించారు అడిషనల్ ఎస్పీ సంగు పోపు మహేందర్. ఎస్సై నుండి అడిషనల్ ఎస్పీగా ఉద్యోగ ప్రస్థానం కొనసాగించిన ఈయన విధి నిర్వహణలో సౌమ్యత్వాన్ని, మంచితనానికి చిరునామాగా నీతీ, నిజాయితీలే ఊపిరిగా ఉద్యోగ ధర్మాన్ని నెరవేరుస్తూ, పోలీస్ డిపార్ట్మెంట్లోఆదర్శప్రాయుడిగాఆయననిలిచిపోతున్నారు. మెదక్ జిల్లా అడిషనల్ ఎస్పీ గా పని చేస్తున్న సంగుపోవు మహేందర్ జోగులాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండలం ఇటిక్యాల పాడు గ్రామంలో పేద మధ్యతరగతి కుటుంబంలో మార్చి రెండవ తేదీ 1965 సంవత్సరంలో జన్మించారు. ప్రాథమిక ఉన్నత విద్య గ్రామంలో చదివిన ఆయన, మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియట్, డిగ్రీ చదివి ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఏ హిస్టరీ పూర్తి చేశారు. ఎన్సిసి ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని, పలు సర్టిఫికెట్లను అందుకొన్నారు. 16 జనవరి 1989 లో ఎస్సైగా ఉద్యోగం సాధించి పోలీస్ ట్రైనింగ్ కళాశాల అనంతపూర్ లో శిక్షణ పూర్తి గావించారు. ఎస్సైగా కరీంనగర్ జిల్లా లోని పలు పోలీస్ స్టేషన్లో పనిచేసి, ఆగస్టు నాలుగవ తేదీ 2005 సంవత్సరంలో సీఐగా ఉద్యోగ పదోన్నతి పొంది, కరీంనగర్ ,వరంగల్, ఖమ్మం జిల్లాలలో పనిచేశారు. జూలై 21వ తేదీ 2014 సంవత్సరంలో డిఎస్పి/ఏసీపీగా ప్రమోషన్ పొంది మామునూర్ ఏసీపీగా పనిచేశారు.

అనంతరం సిఐడి కరీంనగర్ డిఎస్పీగా, ఏసీపి గా హుస్నాబాద్లోదీర్ఘకాలం పనిచేసిన ఆయన హుస్నాబాద్ డివిజన్ ప్రజల మన్ననలు పొందారు. ఏప్రిల్ 21వ తేదీ,2021 లో అడిషనల్ ఎస్పీగా/అడిషనల్ డీసీపీగా ప్రమోషన్ పొంది, సిద్దిపేట పోలీస్ కమీషనరేట్ లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ గా విజయవంతంగా విధులు నిర్వహించి ఉన్నతాధికారుల మన్నలను అందుకున్నారు. అందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా 2010 సంవత్సరంలోసేవాపథకం 2018 సంవత్సరంలోఉత్తమ సేవ పథకం పొందారు. అలాగే సోమవారం జరిగిన రాష్ట్ర అవతరణ ఉత్సవాల మహోన్నత సేవా పథకం అవార్డును అందుకున్నారు. ఉద్యోగ ప్రస్థానంలో ఈయన చేసిన సేవలకు గాను సుమారు 100 రివార్డు, అవార్డులను అందుకని ఆదర్శప్రాయుడిగా నిలిచారు. ఆగస్టు 2వ తేదీ 2023 సంవత్సరం లో మెదక్ అడిషనల్ ఎస్పీగా పదవీ బాధ్యతలు చేపట్టి ప్రజల్లోనూ, ఇటు అధికారుల్లోనూ మంచి పేరు గడిస్తూ, ఆదర్శప్రాయుడిగా నిలిచారు. ఉద్యోగ ప్రస్థానంలో మంచి పేరు ప్రఖ్యాతలు గడిస్తున్న ఈయనకు పలువురు అభినందనలు తెలుపుతున్నారు.

# జిల్లాఎస్పీకార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

జనసముద్రం న్యూస్ జూన్ 3
బ్యూరో చీఫ్ భద్రాద్రి కొత్తగూడెంజిల్లా.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.

జిల్లాఎస్పీ ముందుగా ప్రొఫెసర్ జయశంకర్ సార్చిత్రపటానికిపూలమాలవేసి నివాళ లర్పించారు.

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...

జిల్లాప్రజలకు,పోలీసుఅధికారులకు మరియు సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం కోసం, రాష్ట్ర సాధన కోసం జీవితాల్ని త్యాగం చేసిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు.

తెలంగాణ పోరాటం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ నుండే మొదలైందని గుర్తు చేశారు.ప్రశాంతవాతావరణం,శాంతి భద్రతలు అదుపులో ఉన్నప్పుడే సమాజ



అభివృద్ధిసాధ్యమవుతుందని అన్నారు.

తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ పాత్ర కీలకమని,దానికనుగుణంగా అధికారులు, సిబ్బంది క్రమశిక్షణతో మరింత బాధ్యతగా పనిచేసి రాష్ట్ర స్థాయిలో,జాతీయ స్థాయిలో జిల్లాకు మంచి పేరు,కీర్తి ప్రతిష్ట లు తీసుకురావాలని కోరారు.

అన్ని రంగాల్లోనూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచే విధంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు.


ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ జి.నరేందర్,కొత్తగూడెం డిఎస్పి



రెహమాన్, డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి, ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ ఎస్బి ఇన్స్పెక్టర్శ్రీనివాస్,డిసిఆర్బిఇన్స్పెక్టర్శ్రీనివాస్ మరియు ఇతర పోలీస్ అధికారులు,జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు,సిబ్బంది హాజరయ్యారు.జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ రోజు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు ఏఆర్ విభాగ అధికారులు మరియు సిబ్బంది సమక్షంలో ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ జాతీయపతాకాన్నిఆవిష్కరించడం జరిగింది.

# జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జూన్ 3

మహబూబాబాద్ జిల్లాతెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఈ రోజు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపిఎస్ గారు జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లా ప్రజలకు,పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం కోసం,రాష్ట్ర సాధన కోసం జీవితాల్ని త్యాగం చేసిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు.ప్రశాంత వాతావరణం,శాంతి భద్రతలు అదుపులో ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ పాత్ర కీలకమని,దానికనుగుణంగా అధికారులు,సిబ్బంది క్రమశిక్షణతో మరింత బాధ్యతగా పనిచేసి రాష్ట్ర స్థాయిలో,జాతీయ స్థాయిలో జిల్లాకు మంచి పేరు,కీర్తి ప్రతిష్ట లు తీసుకురావాలని కోరారు.అన్ని రంగాల్లోనూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచే విధంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు.

అనంతరం పోలీస్ సిబ్బంది అధికారులకు ఎస్పీ చేతుల మీదుగా పోలీస్ పతకాలు అందచేశారు.

# ఘట్కేసర్ పోలీస్ స్టేషన్లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## -జాతీయ జెండా ఆవిష్కరించిన సీఐ పరుశురాం

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.03)

జనసముద్రంన్యూస్ ఘట్కేసర్ మున్సిపల్ పోలీస్ స్టేషన్లో హౌస్ ఆఫీసర్ పరశురాం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ తల్లి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించి జాతీయ జెండా ఎగరవేసిన సిఐ పరశురాం మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు మరెన్నో ప్రాణ త్యాగాలు బతుకు కోసం భాషకోసంఅలుపెరుగకసాగిన సమరంలో అవతరించిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఎంతోమంది త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నమని తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్రం



సర్వతోముఖంగా ఉన్నదని సాధించి తెచ్చుకున్న తెలంగాణలో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్లు, ఏఎస్ఐలుకానిస్టేబుల్, ఆఫీస్సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులే మార్కెట్లకు పునాది....ప్రణవ్

- రైతులకు అండగా ఉంటాం.
- మార్కెట్ వ్యవస్థపై నమ్మకం కలిగేలా కృషి చేస్తాం.
- దడ్వాయి,హమాలీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా.

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా రిపోర్టర్
జూన్ 3 //హుజురాబాద్

మార్కెట్ల అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక కీలక నిర్ణయాలను త్వరలో తీసుకొస్తున్నామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.

సోమవారం జమ్మికుంట పట్టణంలో గల వ్యవసాయమార్కెట్లో కార్మికులకు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికులే మార్కెట్లకు పునాది అని వారి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.మూడేళ్ల పాటు ఎదురుచూసిన పాలకవర్గం కాంగ్రెస్



ప్రభుత్వహయాంలోఏర్పాటుచేసుకున్నామని, ప్రభుత్వానికి రైతులకు వారధిగా ఉంటూ వారి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని తెలిపారు.దడ్వాయి,హమాలి వారి విజ్ఞప్తి మేరకు మార్కెట్ లో నెలకొన్న సమస్యల పరిష్కారాలకు,వారు అడిగిన వాటికి,అభివృద్ధి పనులకు నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

**బీజేపీ,బీఆర్ఎస్ దొందూ దొందే..ప్రణవ్**

రాష్ట్రంలో కుస్తీ,దేశంలో దోస్తీ అన్నట్టు బీఆర్ఎస్,బీజేపీపార్టీలు వ్యవహరిస్తున్నాయని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సాక్ష్యాత్తు కేసీఆర్ కూతురు కవిత చెప్పిన మాటలు



బీజేపీ నాయకులు దాన్ని ఆమోదించడం చూస్తే వారి దోస్తీ ఏ విధంగా ఉందో ప్రజలకు ఇప్పుడు అర్థం అవుతుందని అన్నారు.గతంలో ఎన్నికల సమయంలో ఈ విషయంపై అనేక సార్లు తాను మాట్లాడానని ఇప్పుడదిరుజువైందని అన్నారు.

ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్,వైస్ చైర్మన్,డైరెక్టర్లు, సెక్రెటరీ,హమాలీదడ్వాయిసంఘంఅధ్యక్షులు ,కాటన్మిల్అసోసియేషన్,మాజీ అధ్యక్షులు, జమ్మికుంటపట్టణ,మండలనాయకులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ

## కార్యక్రమంలో పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



జనసముద్రం న్యూస్ జూన్ 3
బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం

భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయజెండా ఆవిష్కరించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్వెంకట్రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రగతిఫలాలు ప్రతీ ఇంటికీ



చేరి, ప్రతీ కుటుంబంలో సుఖశాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, అభిమానులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న బీబీనగర్ మండల బిఆర్ఎస్ నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.03)
జనసముద్రం న్యూస్ బీబీనగర్:

తెలంగాణఆవిర్భావదినోత్సవంపురస్కరించుకొని బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయం భువనగిరి నందు తెలంగాణ తల్లికి పూలమాలలు సమర్పించి,జాతీయ జెండా ఆవిష్కరించి తెలంగాణ వినాదాలతో స్వీట్లు పంచుకోవడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో జిల్లాపార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి,మాజీ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,మునుగోడుమాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి లతోపాటు బీబీనగర్



మండలం మాజీ ఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్,రైతు కమిటీ మాజీ అధ్యక్షులు బొక్క జైపాల్ రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు గాదె నరేందర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు రాచమల్లశ్రీనివాసులు,పార్టీసీనియర్నాయకులుఆకులప్రభాకర్,గుంటిపల్లిలక్ష్మీనారాయణ, మండల పార్టీ మాజీ అధ్యక్షులు పిట్టల అశోక్,మాజీఎంపీటీసీగోరుకంటిబాలచందర్ ,సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు మంచాల రవికుమార్,సీనియర్ నాయకురాలు గాదె కవిత నరేందర్ రెడ్డి,మండల పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి పంజాల సతీష్ గౌడ్, విద్యార్థి నాయకులు జక్కి నాగేష్,రహీంఖాన్ గూడెంమాజీ ఉపసర్పంచ్ కాటమయ్య గౌడ్, వంశీమరియుపార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులకు సైకిళ్లు అందజేసిన ఎమ్మెల్యే కుంభం



యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.03)జనసముద్రం న్యూస్

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,కలెక్టర్ హనుమంత రావు,డిసిపి అక్షాంక్ష్ యాదవ్.అనంతరం రైతులకు వరి వంగడాలను,ప్రభుత్వ పాఠశలలో ఉత్తమమార్కులుసాధించినవిద్యార్థినీ,విద్యార్థులకుసైకిల్లుఅందజేసారు.

జనసముద్రం న్యూస్ ప్రతి అక్షరం జనం కోసం

మంగళవారం 03,జూన్.2025

# జేఈఈ అడ్వాన్స్ 2025 ఫలితాల్లో సత్తా చాటిన ఉమ్మగాని వశిష్ట్ గౌడ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జూన్ 3

మహబూబాబాద్ పట్టణ పరిధిలో జేఈఈ అడ్వాన్స్ 2025 ఫలితాల్లో మహబూబాబాద్ పట్టణానికి చెందిన జర్నలిస్టు ఉమ్మగాని మధు - కృష్ణవేణి ల కుమారుడు వశిష్ట్ గౌడ్ అత్యున్నత ప్రతిభ కనపరిచాడు.
ఆల్ ఇండియా ర్యాంక్ 4363 సాధించి జేఈఈ అడ్వాన్స్ లో మంచి ర్యాంకు సాధించిన పట్ల కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు ఆనందం వ్యక్తం చేశారు. జేఈఈ అడ్వాన్స్ లో మంచిర్యాంకు సాధించిన వశిష్ట కు మార్గదర్శి బీఈడీ కాలేజి ప్రిన్సిపల్ డాక్టర్ ఉమ్మగాని అరుణ్ కుమార్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, కిసాన్ పరివార్ సీఈవో, బహుజనవాది డాక్టర్ వివేక్, టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, జిల్లా ప్రధానకార్యదర్శి గాడిపెల్లి శ్రీహరి,గిరి, శేఖర్, పల్లె శ్రీనివాస్, బండారి జ్ఞానేందర్ తదితరులు ప్రత్యేక అభినందనలు తెలిపారు..

# బిఆర్ఎస్ పార్టీలో మొదలైన వర్గ పోరు...
## - నువ్వా నేనా అంటూ జెండాను ఆవిష్కరించిన అక్కే రవి



మెదక్ జిల్లా ప్రతినిధి, జూన్ 03
( జన సముద్రం న్యూస్) :-

కొల్చారం మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ లో రెండు వర్గాలు ఏర్పడంతో రెండు వర్గాల అధ్యక్షులు వేరువేరున జాతీయ జెండాను ఎగరవేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా తెలంగాణ సాధించిన ఘనత నలదిక్కుల చాటేలా ప్రత్యేక రాష్ట్రం ద్వారా ప్రజల జీవితాల్లో వచ్చిన మార్పు తెలియజేసేలా ఘనంగా రాష్ట్ర దశాబ్ద వేడుకలను నిర్వహించుకుటునందుకు సంతోషిస్తున్నామని వారు పేర్కొన్నారు.
తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులర్పించారు,అక్కడే జాతీయ జెండాను ఎగురవేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం పార్టీ జెండాను కూడా ఎగరవేశారు,జై తెలంగాణ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 14 ఏళ్ల అలుపెరగని పోరాటం, ఉద్యమ రథసారథి కేసీఆర్ సారథ్యంలో సాధించుకున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని అన్నారు.అమరుల త్యాగాలు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థుల పోరాటాలు, సబ్బండ వర్గాల సమష్టి కృషితోనే ఆరు దశాబ్దాల కల సాకారమైందనిగుర్తు చేశారు.కొట్లాడి సాధించుకున్న తెలంగాణ తొలి పదేళ్ల ప్రస్థానం యావత్ దేశానికే ఆదర్శంగా నిలిచింది. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన ప్రతి ఆలోచన అనేక రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర ప్రభుత్వానికి కూడా దిక్సూచిగా నిలిచింది" అని పేర్కొన్నారు. తెలంగాణ గడ్డపై పురుడు పోసుకున్న రైతుబంధు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి పథకాలు దేశానికే దారిచూపే దీపస్తంభాల్లా నిలవడం ప్రతి తెలంగాణ బిడ్డకూ గర్వకారణమని స్పష్టం చేశారు.అతి పిన్న వయస్సున్న రాష్ట్రం దేశంలో అద్భుతాలు సాధించి మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని, దీనంతటికీ కేసీఆర్ సుపరిపాలనే కారణమని వారు తెలిపారు . ఈ కార్యక్రమంలో కిష్టాపూర్ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గంధం కుమార్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాల సుధాకర్, పసుల మల్లేశం , పసుల నర్సింలు, కాజిపల్లి ఏసు , కమ్మరి గాలయ్య , అక్కే పాపయ్య, కారే కిష్టయ్య,అక్కే యాదగిరి, తదితరులు పాల్గొన్నారు .

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుక జెండా ఆవిష్కరణ




ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ జూన్ 03

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఉట్నూర్ మండల కేంద్రంలో సోమవారం ఘనమైన వేడుక నిర్వహించారు. అనంతరం మండలంలో పాత ఉట్నూర్ లో వేడ్మా ఫౌండేషన్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ తల్లి చిత్రపటానికి ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మా బొజ్జు పటేల్, ఎస్ కే గ్రూప్ చైర్మన్ జై కృష్ణ, పూలమాలలు వేసి నివాళులర్పించి జాతీయ జెండాను ఎగర వేసారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి జెండాకు వందనం చేశారు. ఈ కార్యక్రమంలో లక్కారం మాజీ సర్పంచ్ మార్సుకోల తిరుపతి వేడ్మా ఫౌండేషన్ సభ్యులు నారాయణ.జాదవ్ రమేష్. జాదవ్ రాజేష్. తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
## నిర్వహించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



జనసముద్రంన్యూస్ అశ్వారావుపేట:

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని అశ్వారావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసిఘనంగా వేడుకలు నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ,
తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన అమరవీరులకు ఘనంగా, నివాళులు అర్పించారు రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమన్నారు. అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మ రాంబాబు, మండల నాయకులు ప్రమోద్,వేముల భారతి, ప్రతాప్. సుంకవల్లి విరభద్రం, సత్యనారాయణ చౌదర. రేమల్ల కేదార్నాథ్. కానూరి మోహన్రావు. మిండ హరిబాబు. అల్లాడి వెంకట రామారావు. నరదల మణికంత, పసుపులేటి శేఖర్. ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రంథాలయంలో జండా ఆవిష్కరణ



జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా

జిల్లా గ్రంథాలయ సంస్థ యాదాద్రి భువనగిరి
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్ర గ్రంథాలయం భువనగిరి నందు ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అవైస్ చిస్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు . ఈ కార్యక్రమంలో కార్యదర్శి. ఎం సుధీర్ . మరియు ధర్మశాల కమిటీ చైర్మన్ ఎం కృష్ణ మూర్తి జిల్లా వి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కె. మోహన్ రెడ్డి గ. మాజీ కౌన్సిలర్లు బి.వెంకట నర్సింగ్ నాయక్ కె.వెంకటేశం వేణు గోపాల్ రెడ్డి . మరియు . శ్రీనివాస్ రావు . కృష్ణ యాదవ్. బాలేశ్వర్. నరసింహ రావు . అంజయ్య . గ్రంథాలయ సిబ్బంది,పాఠకులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు
## ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ జెండా ఆవిష్కరణ





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జూన్ 3

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణరాష్ట్రఅవతరణదినోత్సవాన్నిపురస్కరించుకొని, మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జూన్ 2వ తేదీ ఉదయం ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి.
ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్, డోర్నకల్శాసనసభ్యులుడాక్టర్జాటోత్రామచంద్రనాయక్ గా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరంస్వాతంత్ర్య సమరయోధులకు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అద్వేత్ సింగ్ జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు.
**ఈ సందర్భంగా డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ**
"తెలంగాణరాష్ట్రంఅనేకత్యాగాలఫలితంగాఏర్పడింది. ఉద్యమకారుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివి. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొనిఅభివృద్ధి,న్యాయం, సమానత్వం ఆధారంగా ముందుకు సాగుతోంది," అని పేర్కొన్నారు.
జిల్లా కలెక్టర్ అద్వేత్ సింగ్ మాట్లాడుతూ: రాష్ట్ర అవతరణ అనంతరం జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబడ్డాయి. ప్రజలందరికీ ప్రభుత్వ సేవలు చేరేలా పరిపాలనలో పారదర్శకతకు మేం ప్రాముఖ్యత ఇస్తున్నాం," అని అన్నారు.
జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రామనాథ్ కేకన్ మాట్లాడుతూ జిల్లాలోశాంతిభద్రతల పరిరక్షణతోపాటు, యువతలో దేశభక్తి భావన పెంపొందించేందుకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోంది," అని తెలియజేశారు. ఈ వేడుకల్లో వివిధ శాఖల అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, పెద్ద సంఖ్యలోప్రజలు పాల్గొన్నారు.
విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలు వేదికను ఉత్సాహభరితంగా మార్చాయి.

# తెలంగాణ ప్రజల ఆకాంక్షలు ఇంకా నెరవేరలేదు
## రాచకొండ ఉపేందర్, టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జూన్ 3

మహబూబాబాద్ జిల్లా లో తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహ-బాద్ మండల శాఖ ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం(కోర్టు సెంటర్)వద్ద ఘనంగా నివాళులు అర్పించి,ఉద్యమ నాయకులను స్మరించుకున్నారు.
ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్ మాట్లాడుతూ "ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణకు నీళ్లు,నిధులు,నియామకాల విషయంలో అన్యాయం జరిగినదనీ,తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడితేనే ఈ ప్రాంత ప్రజలకు న్యాయం జరుగుతుందనీ, అందుకు అనుగుణంగా 1969 తొలి దశ ఉద్యమం నుండి 2009 మలిదశ ఉద్యమం వరకు తెలంగాణ సకలజనుల పోరాటం వారి ప్రాణత్యాగాల ఫలితంగానే 2 జూన్ 2014 న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా అవతరించినదనీ,కానీ ఇప్పటివరకుప్రజల ఆకాంక్షలు పూర్తిగా నెరవేరలేదని అన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ అన్నట్లుగా భౌగోళిక తెలంగాణ వచ్చినంత మాత్రాన సరిపోదనీ, ప్రజాస్వామిక తెలంగాణ ఏర్పడితేనే ప్రజలందరికీ పూర్తి న్యాయం జరుగుతుందనీ,కావున భవిష్యత్తులో "సామాజిక తెలంగాణ" కోసం తెలంగాణ ప్రజలు పోరాడాల్సిన అవసరం ఉందనీ,అట్టి ఉద్యమాలలో ప్రగతిశీల భావాలు గల ఫెడరేషన్ కార్యకర్తలు భాగస్వాములు కావాలని"పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సోమ విష్ణువర్ధన్ మహ-బాద్ మండల అధ్యక్షులు ఘనపురంభిక్షపతిప్రధాన కార్యదర్శి సరెడ్డి లింగారెడ్డి, ఉపాధ్యక్షులు గునిగంటి శ్రీనివాస్ కార్యదర్శులు వీ ఎండి రఫీక్,సోమ రవి జిల్లా కౌన్సిలర్లు చిందం శ్రీనివాస్ భూక్య జబర్ లాల్ దబ్బా నరేష్,జీవోల కమిటీ కన్వీనర్ నేలపోగుల దుర్గయ్య,వివిధ మండలాలబాధ్యులువైయాకయ్య,కొత్తవెంకటేశ్వర్లు,జి ప్రకాశం మరియు సీనియర్ కార్యకర్తలు కదారి మల్లికార్జున్,బానోతురవీందర్,టి.ప్రభాకర్తదితరులు పాల్గొన్నారు

# ఘట్కేసర్ లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
## -జెండాను ఆవిష్కరించిన మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్







మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.03)
జన సముద్రం న్యూస్ ఘట్కేసర్:-

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఘట్కేసర్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గం ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద జరిగిన ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో జాతీయ జెండా మరియు బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా బండారి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కెసిఆర్ చేసిన 14 సంవత్సరాల అవి విరామ పోరాటం ఫలితంగానే చావు నోట్లోకి వెళ్లి తెలంగాణ సాధించిన ఘనత కేసిఆర్ కి దక్కుతుందని కెసిఆర్ అనే వ్యక్తి లేకుంటే తెలంగాణ వచ్చేది కాదని త్యాగాలకు మారుపేరు కేసీఆర్ అని తెలంగాణ ప్రజలు స్వయం అభివృద్ధి ఆత్మ గౌరవంతో బతుకుతున్నారంటే అది కెసిఆర్ పట్టుదలకు నిదర్శనం అని,కెసిఆర్ ఆనవాలను చేరు పించడం ఎవరి తరం కాదని ఆయన అన్నారు.ఒక పిలుపుతో ఇంతమంది రావడం చాలా సంతోషంగా ఉందని,ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నాగులపల్లి రమేష్,ప్రధాన కార్యదర్శి కొండల్ రెడ్డి,రైతు సహకార సంఘం మాజీ చైర్మన్లు సారా శ్రీనివాస్ గౌడ్,డొంకిని బిక్షపతి గౌడ్,రైతు సహకార సంఘం డైరెక్టర్లు చందుపట్ల ధర్మారెడ్డి,రేసులక్ష్మారెడ్డి,జడ్ గే రమేష్,కృష్ణారెడ్డి,మాజీ కౌన్సిలర్లు బేతాళ నర్సింగరావు,షేక్ జహంగీర్కొమ్మిడి అనురాధరాఘవరెడ్డి,కొమ్మగోని రమాదేవి మహిపాల్ గౌడ్,మాజీసర్పంచ్వెంకటేష్గౌడ్,వెంకట్ రెడ్డి నాయకులు రొడ్డ యాదగిరి,లక్ష్మారెడ్డి,షౌకత్ మియా, విష్ణువర్ధన్ రెడ్డి,రాజా చారి,పల్లె విజయ్ గౌడ్, మంకయ్యవరికుప్పలలింగస్వామి,మహిళాఅధ్యక్షురాలు పైళ్ల అండాలు రెడ్డి,బొంత సుధాకర్,మందాడి శ్రీనివాస్రెడ్డి,సారామురళిగౌడ్,బిజిలి సదానంద్, లక్ష్మయ్య,ఆయూబ్,భానుక నవీన్,జిట్ట సాయి,పొట్ల చెరువు శరత్,నాగేందర్ గౌడ్,రాధాకృష్ణారెడ్డి,ఎమ్ ఎ ఖలీల్,లక్ష్మీ రాజు,మహిళా నాయకులు విమల ప్రేమలత,శశికల,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా సభ్యులు ఎండి సిరాజ్,భారీ ఎత్తున బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# జిల్లాలో 03 లక్షల 850 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు

- 65,716 రైతులకు 599 కోట్లు రైతుల ఖాతాల్లో డబ్బులు జమ...
- 350 సెంటర్లలో కొనుగోలు పూర్తి...
- ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలి....
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్...









మెదక్ జిల్లా ప్రతినిధి, జూన్ 03 ( జన సముద్రం న్యూస్):

కొల్చారం మండలం కోనాపూర్ గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సోమవారం పరిశీలించారు. జిల్లాలో 03 లక్షల 850 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని 65,716 మంది రైతులకు577 కోట్ల రూపాయలు ఆర్థిక ప్రయోజనం చేకూరిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.
కొల్చారం మండలం కోనాపూర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యే వరకు కేంద్రాల వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ నేపథ్యంలో ధాన్యం సంచుల్లో నింపే విధానం, వడ్ల బస్తాల తరలింపు ప్రక్రియను తనిఖీ చేశారు. తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వేగంగా మిల్లులకు తరలించాలని ఆదేశించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ధాన్యం సేకరణ జరగాలన్నారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి, సత్వరమే పూర్తిచేయాలన్నారు. ఇప్పటివరకు మూడు లక్షల 850 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసుకుంటూ 65,716 మంది రైతులకు గాను 599 కోట్లు రైతులు ఖాతాల్లో జమచేసి ఆర్థిక లాభం చేకూర్చామని తెలిపారు.
ధాన్యంరవాణాకుసరిపడావాహనాలనుఅందుబాటులో పెట్టుకొని వడ్ల సంచుల ఎగుమతులు, దిగుమతులు వెంటనేజరిగేలాతగినచర్యలుచేపట్టాలనిసూచించారు. వారంరోజుల్లోకొనుగోలుపూర్తి కావస్తుందని తెలిపారు కొనుగోళ్ల విషయంలో రైతులు అపోహలకు గురికావొద్దని, తడిసిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు.
ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట, ఆర్ ఐ ప్రభాకర్, సొసైటీ డైరెక్టర్ మోత్కు మల్లేశం, చక్రాల, శివ రెడ్డి చక్రాల మహేశ్వర్ రెడ్డి, ఎల్లకొండ మాణిక్య రెడ్డి, ఇతర సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అమరవీరుల త్యాగమే ప్రత్యేక రాష్ట్రం సాధనకు మూలాధారం

## రాష్ట్ర టీపిసిసి ఎస్సీ సెల్ కన్వీనర్ ఇమ్మడి దయాకర్.

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా రిపోర్టర్ జూన్ 3 //హుజురాబాద్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని హుజురాబాద్ మండలం కందుగుల గ్రామంలో అవతరణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై ఇవాళ్టి వరకూ కొనసాగుతున్న అభివృద్ధి, చైతన్యంప్రజా ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రగతి ఫలాలు ప్రతి ఇంటికిచేరిప్రతికుటుంబంసుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శు



భాకాంక్షలు తెలుపుతూ హుజురాబాద్ మండలంలోని కొత్తగా ఏర్పడ్డ అంబేద్కర్ నగర్ గ్రామ పంచాయతీ వద్ద రాష్ట్ర అవతరణ వేడుకలను చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్పెషల్ ఆఫీసర్ సురేష్ కుమార్ రావడం మాకు చాలా సంతోషంగా ఉందని అన్నారు.

ఈకార్యక్రమంలోగ్రామపంచాయతీకార్యదర్శి మధు, కందుగుల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సాంబయ్య, అంబేద్కర్ నగర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇమ్మడిరాజయ్య,కొండిసమ్మిరెడ్డి, పానుగంటి కిరణ్ రెడ్డి, ఎండి నూరుల్లా, రిటైర్డ్ డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ ఇమ్మడి కుమార్ స్వామి, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, మాజీ వార్డ్ మెంబర్లు, కారోబర్ రమేష్ , తదితరులు పాల్గొన్నడం జరిగింది.

# కోట గడ్డ పోచమ్మ దేవాలయ సమావేశం..

భువనగిరి యాదాద్రి జూన్ 3
జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :



జిల్లా కేంద్రంలోని అజాద్ రోడ్ లోగల అతి పూరాతణమైన కోట గడ్డ పోచమ్మ దేవాలయం పునర్నిర్మించేందుకు సోమవారం ఆలయ ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం పునర్వించేందుకు ప్రజల వద్ద నుండి సలహాలు సూచనలు సేకరించారు. తదుపరి సమావేశం ఈనెల 8వ తేదీన నిర్వహించనున్నామని తెలిపారు. ఈ సమావేశంలో తాడూరు చంద్రయ్య దొంత లక్ష్మణ్ కైరం కొండ వెంకటేష్ వెల్దుర్తి రఘునాథ్ కొల్లోజు సతీష్. వంగరి లక్ష్మీనారాయణ మల్యాల వేణుమాధవ్ వెల్దుర్తి గోపి తాడూరి అంజయ్య మరికొండ మల్లేష్ తాడూరు బాల శంకర్ విటల్ స్వామి నాగరాజు తాడూరి రాజ్ కుమార్ మరి కొండ కృష్ణ పందిళ్ళ భాస్కర్ గుమ్ముల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం ఆర్టికల్ 3 ద్వారానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సహకారం అయింది..బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్






జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా

భారత రాజ్యాంగం ఆర్టికల్ 3 ద్వారానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలవేసి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్, దళిత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ఉపయోగించుకొని తెలంగాణ ఉద్యమాన్ని ప్రజలు అంతా నిర్వహించాలని ఈరోజు తెలంగాణ రాష్ట్రం సహకారమైందంటే బాబాసాహెబ్ స్ఫూర్తి ముందు చూపు ప్రధాన కారణమని అన్నారు.

ఈకార్యక్రమంలో పిఎంసిరాష్ట్ర కన్వీనర్ సిర్పంగా శివలింగం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ అనాజిపూర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ మైలారం వెంకటేష్ ఎమ్మార్పీఎస్ నాయకులు మంద శివ మాదిగ M D కరీం తుంగ మధు లు తది పాల్గొన్నారు.

# హుజూర్నగర్ పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ గౌడ్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కలిసి పూలమాలలు వేసి అమరులకు నివాళులర్పించారు

జనసముద్రం న్యూస్ జూన్ 3
హుజూర్నగర్ నియోజకవర్గం

కెసిఆర్ పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్రం బిఆర్ఎస్ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షులు కేటి రామారావు మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి గార్ల ఆదేశానుసారం హుజూర్నగర్నియోజకవర్గం పిలుపుమేరకు హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు

కార్యక్రమంలో భాగంగా మొదటిగా తెలంగాణ అమరవీరుల స్థూపానికి పూలమాలవేసిఅమరులకునివాళలర్పించినారు అనంతరం టీచర్స్ కాలనీలోని బిఆర్ఎస్ పార్టీకార్యాలయంలోజెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరావు పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ గౌడ్ తెలంగాణ తొలి మలిదశ ఉద్యమకారులు డాక్టర్ కె.ఎల్.ఎన్ రెడ్డి మాట్లాడుతూ దశాబ్దాల తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్ష తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమ నేత కెసిఆర్ పోరాటం అమరుల త్యాగాలతోఉద్భవించిందని కొనియాడారు.

భాషా ప్రయుక్త రాష్ట్రాల ముసుగులో అప్పటివరకు ఉన్న హైదరాబాదు రాష్ట్రాన్ని ఈ ప్రాంత ప్రజల అభిష్టానికి వ్యతిరేకంగా ఆంధ్ర తో కలిపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి ఈ ప్రాంత నిరుద్యోగుల ఉద్యోగాలను ఇక్కడి వనరులను ఆంధ్ర ప్రాంతానికి దోచిపెట్టి ఇక్కడి ప్రజలకు తీరని అన్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీయే అని అన్నారు 1969 లో తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించిన 369 విద్యార్థులను మలిదశ తెలంగాణ ఉద్యమంలో సుమారు 1500 మంది అమరుల బలిదానాలకు



కారణం కాంగ్రెస్ పార్టీ అని దుయ్యబట్టారు. కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేసి తెలంగాణ ప్రజలను ఏకీకృతం చేయకపోతే తెలంగాణ రాష్ట్రం సిద్ధించేది కాదన్నారు కెసిఆర్ ఉద్యమ ఫలితంగా ఏర్పాటు అయిన తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ పాలనలో రైతుబంధు రైతు బీమా 24 గంటల కరెంటు కళ్యాణ్ లక్ష్మి ఆసరా పింఛన్లు సీఎంఆర్ఎఫ్ సాయం కెసిఆర్ కిట్టు అమ్మఒడి గురుకుల పాఠశాలలు నూతన జిల్లాల ఏర్పాటు వివిధ నోటిఫికేషన్ల ద్వారా ఉద్యోగ నియామకాలు చేసి దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాల్లో అగ్రభాగాన నిలిపారని ఉద్ఘటించారు నేడు తెలంగాణ రేవంత్ రెడ్డి తుగ్లక్ పాలనలో అనాలోచిత న నిర్ణయాలతో రాష్ట్రంలో వ్యవసాయం రంగం ,పారిశ్రామిక రంగం ,విద్యారంగం తిరోగమనం వైపు ప్రయాణించడం వల్ల అనేక మంది రైతులు అసంఘటిత రంగ కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ నబీ రామిశెట్టి రాము, మాజీ సర్పంచులు గల్లా సైదులు అద్దంకి సైదీశ్వరరావు పల్లె నాగిరెడ్డి మాజీ ప్రజాప్రతినిధులు కామిశెట్టి వెంకటేశ్వర్లు రెక్కల శంబిరెడ్డి మండల నాయకులు సారెడ్డి భాస్కర్ రెడ్డి షేక్ అలీ గువ్వల వీరన్న భూక్య చంద్రమౌళి ,కట్టా సతీష్ సాతులూరి వెంకటేశ్వర్లు మల్లేపల్లి నరసింహారావు మాడుగుల పరుశురాం , పారేపల్లి నరసింహారావు, లక్క వెంకన్న, కోలపూడి చంటి, చంద్రగిరి రాము రాగి శ్రీనివాస చారి ,శ్రీకాకుళ శ్రీనివాస చారి, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు గండు సైదులు హుస్సేన్ మియా కృష్ణమోహన్ నరసింహారావు రాము శ్రీనివాస్ ముజీబ్ కిరణ్ ,తమ్మిశెట్టి జయరాం ,నాగ శేఖర్ రాజు, పంగ నరసింహారావు ,మేరీగా గురవయ్య ,ఇటు మల్ల మధు ,అమరోజు నాగరాజు ,ఎస్ కే రహీమా బేగం , అలవాల నరేష్ రాగిరాజశేఖర్ , ముంజంపల్లి నాగరాజు, దొంతగాని భాస్కర్ ,పల్లె సంతోష్ రెడ్డి , జక్కుల వెంకటేష్ జక్కుల వెంకటేష్ దగడ గోపి వినాయకరావు, పెద్ది పుష్ప, సయ్యద్ సైదా, పొదిల రాము ,కొరివి వీరయ్య ,పార్టీ నాయకులు గురువారెడ్డి ఇస్రాయిల్ నాగరాజువీరబాబుమహమ్మద్నాగేశ్వరరావు వేముల అఖిల్ ఎస్ కే బాల సైదా, పచ్చిపాల మైసయ్య చెడపంగు గోపి మామిడి వసంత్ తురక నరసింహారావు కోలపూడి విద్యాసాగర్ గొట్టె గోపాల్ , బుర్ర నరేష్ ,బానోతు నాగేందర్, లక్ష్మి ఎస్కే ముస్తఫాతదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్న జన్నారం మండల మాల మహానాడు సంఘం నాయకులు



జనసముద్రం న్యూస్ రిపోర్టర్ జన్నారం మండలం

జులై 2 మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని చుట్టుపక్కల మాల మహానాడు కుల సంఘ నాయకులు అందరు కలిసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జన్నారం మండలంలో జరుపుకున్నారు ఈ యొక్క కార్యక్రమంలో జన్నారం మండల మాల మహానాడు మండల అధ్యక్షులు దాముక కరుణాకర్ మండల జనరల్ సెక్రెటరీ కండ్లే శ్రవణ్ కుమార్ ఉపాధ్యక్షులు బొట్ల సందీప్ తెలంగాణ మాల మహానాడు మండల యూత్ అధ్యక్షులు శరత్ జనరల్ సెక్రెటరీ నవీన్ జక్కుల సురేష్ శెట్టిమల్ల భరత్ కుమార్ ముల్కల ప్రభాకర్ పాత బాలరాజు కండ్లే సత్తన్న రాము తౌట్ సంజీవ్ గూడెపు భూమన్న స్వామి మరియు జన్నారం మండలం మాల మహానాడు నాయకులు అందరూ పాల్గొన్నారు

# ఇందిరమ్మ మోడల్ హౌస్ ప్రారంభించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

జనసముద్రం న్యూస్. జూన్ 3



అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ దమ్మపేట మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ ను ప్రారంభించారు. ఇందిరమ్మ పథకం కింద ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ శైలిపై అవగాహన కల్పించేందుకు ఈ మోడల్ హౌస్‌ను నిర్మించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సొంత ఇంటి కలను నెరవేర్చుకొనే అర్హులైన లబ్ధిదారులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన నిర్మాణ సూచనల కోసం ఈ మోడల్ హౌస్ ఉపయోగకరంగా మారనుందన్నారు ఎంపికైన ప్రతిఒక్కరు ఈ నమూనాను పాటు ప్రభుత్వం నిర్దేశించిన కొలతలను అనుసరించి తమ ఇండ్లను నిర్మించుకోవాలన్నారు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ పథకం ద్వారా నిరుపేదలకు నివాస హక్కు కల్పించాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ గృహాలు విడతల వారీగా కాంగ్రెస్ ప్రభుత్వం అందజేయనుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్ర రెడ్డి. ఎమ్మార్వో భగవాన్ రెడ్డి. మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి. పిఎసిఎస్ చైర్మన్ ఎల్లిన రాఘవరావు. చిన్న శెట్టి యుగంధర్. మాజీ ఎంపీపీ సోయం ప్రసాద్. జిల్లా దిశాకమిటీ సభ్యురాలు సొంగా ఏసుమని. ప్రభుత్వ ఇంజనీరింగ్ అధికారులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తాండుర్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



జనసముద్రం ప్రతినిధి తాండూరు (జూన్ 3)

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తాండూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోకాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసిజాతీయపతాకఆవిష్కరణకార్యక్రమంలో పాల్గొన్న తాండూరు ఎమ్మెల్యే బుయ్యని



మనోహర్ రెడ్డి అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి నివాళు లర్పించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తాండూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ఆవరణలో స్థానిక నాయకులతో కలిసి జాతీయపతాకాన్ని ఆవిష్కరించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అనంతరంతాండూరుమున్సిపల్కార్యాలయ ంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగాస్థానిక నాయకులు, అధికారులతో కలిసి జాతీయ పతాక ఆవిష్కరణకార్యక్రమంలోపాల్గొన్నతాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు తాండూరు మున్సిపల్ అభివృద్ధికై 100 రోజుల యాక్షన్ ప్లాన్‌లోభాగంగా జెండా ఊపి ప్రారంభించిన తాండూరు ఎమ్మెల్యే బీఎంఆర్

ఈ కార్యక్రమములో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ నాయక్, ఎఎంసి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి,డీసీసీ మాజీ చైర్మన్ పట్లోళ్ల నర్సిములు,తాండూరు పట్టణ కాంగ్రెస్పార్టీఅధ్యక్షుడుహబీబ్‌లాల,సీనియర్ నాయకులు,మాజీచైర్మన్లు,మాజీచైర్మన్లు,యు వజన విభాగం,అధ్యక్ష,కార్యదర్శులు,మాజీ కౌన్సిలర్లు తధితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ - ఎమ్మెల్యే బిఎమ్ఆర్

జనసముద్రం ప్రతినిధి తాండూరు (జూన్ 3)

తాండూరు మండలం సంగెంకలాన్ గ్రామంలో 60 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పత్రాలను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేసిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ చేయడం సంతోషకరం,ఇది ఒక పండగ వాతావరణంగా ఉంది.

దశల వారిగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ ఇండ్లు కట్టినవారికి (అర్హులకు) బిల్లులు ఇప్పించే బాధ్యత నాది.భూమి, ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్దే గతంలో ధనవంతులే సన్నబియ్యం తినేవారు.నేడు ప్రజాప్రభుత్వంలో రేషన్ కార్డు ద్వారా పేదలందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం.యువకులకు యువవికాసం



ద్వారాఆర్థికసాయంచేసి, ఉపాధిని అందిస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థికంగా ఇబ్బంది ఉన్న,అన్ని పథకాలను అమలు చేస్తామని అన్నారు.ప్రజల కోరిక మేరకు డిఎమ్ తో మాట్లాడి,సంగెంకలాన్ కు బస్సు సౌకర్యం కల్పిస్తానని తెలిపారు .నేను ఎమ్మెల్యే గా గెలిచాక తాండూరు డిపోకు 55 నూతన బస్సులు వచ్చాయి.నేను మల్కాపూర్ నుండి వస్తుంటే రోడ్డు అధ్వానంగా కనిపించింది.



తప్పకుండాఈ రోడ్డును వేయిస్తానని అన్నారు. మౌలికసదుపాయాల కల్పన కోసం నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామంలో దాదాపు 20 లక్షల నుండి కోటి రూపాయల వరకు నిధులు మంజూరు చేశానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్,ఏఎంసి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి,సీనియర్ నాయకులు ఉత్తమ్ చంద్,అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



జనసముద్రం న్యూస్ జూన్ 3:

11వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం రోజున భీమారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఎం. సదానందం, పోలీస్ స్టేషన్లో ఎస్సై కే .శ్వేత,ఎంపీడీవోకార్యాలయంలోఎంపీడీవో మధుసూదన్, భీమారంగ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి జాతీయ జెండా ఎగరవేసి,



వేడుకల్లో పాల్గొన్నారు

## పేరాయి గూడెం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుక



**జనసముద్రం న్యూస్.**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వరావుపేట మండలం,**

పేరాయి గూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు చిప్పనపల్లి బజారయ్య ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 ఏళ్లు పూర్తి చేసుకొని 12వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఘనంగా తెలంగాణ ఆవిర్భవ దినోత్సవ ఏర్పాట్లు చేయడం జరిగింది.
ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు బజారయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎంతో ఓర్పుతో ఎదురుచూసిన సమయం సందర్భం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అని అన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడి నేటికీ 11 ఏళ్లు పూర్తవుతుంది అని ఆయన అన్నారు.
మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును కెసిఆర్ తన భుజాలపై వేసుకొని అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసి కెసిఆర్ చచ్చుడో తెలంగాణ వచ్చుడో అరే నినాదంతో ముందుకు వెళ్లి రాష్ట్ర ప్రజల కలను సహకారం చేశారు అని తెలియజేశారు. అలాగే జుజ్జువరపు శ్రీరామమూర్తి మాట్లాడుతూ గత సమాఖ్య పాలనలో అడుగడుగున అవమానాల జరిగేవి అని అభివృద్ధిలో కూడా మన తెలంగాణ ప్రాంతం వెనుకబడి ఉండేది అని ఎప్పుడైతే రాష్ట్రం ఏర్పడిందో నీళ్లు, నిధులు నియామకాలు అనే నినాదంతో రాష్ట్రం అన్ని రంగాలలో గడచిన పదేళ్లలో జరిగింది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఫణీంద్ర, సీనియర్ నాయకులు మందపాటి మోహన్ రెడ్డి, సొసైటీ మెంబర్ కలపాల బాబురావు ,మాజీ మహిళా వార్డు మెంబర్లు గంధం సుజాత, రహిమూన్, చిప్పనపల్లి శ్రీను, కార్యకర్తలు ఏలేటి పార్వతి, బక్కమ్మ, నాగమణి, గంధం ఆనంద్, హరికృష్ణ, మహేష్, నార్లపాటి చిన వెంకటేశ్వరరావు, గంధం వెంకయ్య , నార్లపాటి రాంబాబు, బొడ్డపాటి దిలీప్, నార్లపాటి వెంకటేశ్వరరావు, నార్లపాటి వెంకట్రావు, నార్లపాటి ప్రదీప్, నార్లపాటి ప్రేమ్ కుమార్, ఏలేటి నాని బాబు, నార్లపాటి వెంకన్న బాబు, అమీర్, షాహిద్, తేప్పలి ప్రసాద్, అప్పలయ్య, చరణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి – తాసిల్దార్ గోపాలకృష్ణ.



**జనసముద్రం న్యూస్,పినపాక, జూన్ 3.**

భూభారతి గ్రామసభలను అన్ని గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్నామని ,ఆ తేదీలను ఖరారు చేసినట్లుగా పినపాక మండల తాసిల్దార్ గోపాలకృష్ణ తెలియజేశారు. సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో మాట్లాడుతూ భూసమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం - 2025 అమలులో భాగంగా భూభారతి రైతు సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూన్ 3 నుంచి 20వ తేదీ వరకు గ్రామాల వారిగా ఈ సదస్సులు నిర్వహిస్తునట్లు తహసిల్దార్ తెలిపారు. భూ యజమానులు, రైతులు తమ భూమి రికార్డుల యందు ఏమైనా తప్పులు ఉన్నా, అర్హత ఉండి రెవెన్యూ రికార్డుల యందు పేర్లు నమోదు కాకపోయినా, మరి ఇతర భూ సమస్యలు ఉన్నా జూన్ 3వ తేదీ నుంచి 20 తేదీ వరకు నిర్వహించే రెవెన్యూ సదస్సుల్లో రైతులు సమస్యల పరిష్కారం కోసం మీ గ్రామాల్లో నిర్వహించే రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తులు చేసుకుంటే పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామని సూచించారు. ఈ అవకాశాన్ని రైతులు,సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పెద్దేముల్ పోలీస్ స్టేషన్ లో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**జనసముద్రం ప్రతినిధి పెద్దేముల్ (జూన్3)**

పెద్దేముల్ మండల కేంద్రంలో పెద్దేముల్ పోలీస్ స్టేషన్ లో ప్రొబేషనరి ఎస్ఐ పుష్పలత జాతీయ జెండాని ఎగురవేసి రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలని ప్రారంభించించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంధి తదితరులు పాల్గొన్నారు.

## మండల విద్యాదికారి కార్యాలయంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**జనసముద్రం ప్రతినిధి పెద్దేముల్ (జూన్3)**

పెద్దేముల్ మండల కేంద్రంలో పెద్దేముల్ మండల విద్యాధికారి కార్యాలయంలో మండల విద్యాదికారి నర్సింగ్ రావు జాతీయ జెండాని ఎగురవేసి రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంధి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దేముల్ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**జనసముద్రం న్యూస్, ప్రతినిధి పెద్దేముల్ (జూన్3)**

పెద్దేముల్ మండల కేంద్రంలో పెద్దేముల్ ఎంపీడీవో కార్యక్రమంలో ఎంపీడీవో తారాసింగ్ జాతీయ జెండాని ఎగురవేసి రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలని ప్రారంబించారు. ఈ కార్యక్రమములో కార్యాలయ సిబ్బంధి తధితరులు పాల్గొన్నారు.

## పెద్దేముల్ మండల కేంద్రంలో ఐకేపీ మహిళా సమాఖ్య భవన్ లో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**జనసముద్రం న్యూస్, ప్రతినిధి పెద్దేముల్ (జూన్3)**

పెద్దేముల్ మండల కేంద్రంలో పెద్దేముల్ మహిళా సమాఖ్య భవనంలో ఎపిఎమ్ బాలయ్య జాతీయ జెండా ఎగురవేసి రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలని ప్రారంబించారు. ఈ కార్యక్రమములో మండల మహిళా సమాఖ్య సిబ్బంధి,డ్వాక్రా సంఘాల మహిళలు తధితరులు పాల్గొన్నారు.

## పెద్దేముల్ మండల తహశీల్ధార్ కార్యక్రమంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**జనసముద్రం న్యూస్, ప్రతినిధి పెద్దేముల్ (జూన్3)**

పెద్దేముల్ మండల కేంద్రంలో తహశీల్ధార్,జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎమ్మార్వో వెంకటేష్ ప్రసాద్ జాతీయ జెండాని ఎగురవేసి రాష్ట్ర అవతరరణ దినోత్సవ వేడుకలనీ ప్రారంబించారు. ఈ కార్యక్రమములో డిప్యూటీ తహశీల్ధార్ శ్రీనివాసులు మరియు సిబ్బంధి తధితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు..
## రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని 2 కె రన్



**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా**
**రిపోర్టర్ జూన్ 3//హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలో రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఉదయం పట్టణాన్ని నివాసయోగ్యమైన, పర్యావరణ అనుకూల నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో 100 రోజుల ప్రణాళికలో భాగంగా, హుజురాబాద్ వాకర్స్ అసోసియేషన్, పురపాలక సంఘం సంయుక్త ఆధ్వర్యంలో 2కె రన్ నిర్వహించారు.
ఉదయం 5:30 గంటలకు అంబేద్కర్ చౌరస్తాలో ప్రారంభమైన ఈ 2కె రన్ కార్యక్రమం సాయిరూపా ఫంక్షన్ హాల్ మీదుగా ప్రభుత్వ ఆసుపత్రి ప్రక్కన గల బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనహుజూరాబాద్ ఏసీపీ మాధవి మాట్లాడుతూ పట్టణ ప్రజలంతా కలిసికట్టుగా పని చేసి హుజూరాబాద్‌ను స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దాలని, ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం 2కె రన్‌లో విజేతలైన వారికి ప్రథమ బహుమతిగా రూ. 1,500/-లు, ద్వితీయ బహుమతిగా రూ. 1,000/-లు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. తర్వాత, పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో ఉదయం 8:30 గంటలకు కమిషనర్ జాతీయ పతాకావిష్కరణ నిర్వహించారు. పారిశుధ్య రంగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పారిశుధ్య కార్మికులను శాలువాలతో సత్కరించి అభినందించారు. అనంతరం కార్యాలయం నుంచి అమరవీరుల స్థూపం వరకు ర్యాలీగా వెళ్లి, అమరవీరులకు నివాళులు అర్పించారు. స్థానిక 15వ వార్డు పరిధిలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించి, జంగిల్ క్లియరెన్స్ చేపట్టినారు. ఈ కార్యక్రమాల్లో హుజూరాబాద్ సీఐ కరుణాకర్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హరిప్రసాద్, పురపాలక సంఘ మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్ జి. సాంబరాజు, సీనియర్ సహాయకులు జె. శ్రీకాంత్, ఎండి. రషీద్, వార్డు అధికారులు, మెప్మా లు, మహిళా సంఘాల సభ్యులు, పట్టణ ప్రముఖులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముత్తిరెడ్డి గూడెం వద్ద కేంద్రీయ ఔషద గిడ్డంగి భవన నిర్మాణనికి శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి





**జనసముద్రం న్యూస్ జూన్3,యాదాద్రి భువనగిరి జిల్లా**

భువనగిరి మండలంలో ని ముత్తిరెడ్డి గూడెం వద్ద కేంద్రీయ ఔషద గిడ్డంగి భవన నిర్మాణనికి శంఖుస్థాపన కార్యక్రమం లో ముఖ్య అతిగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గున్ని ప్రారంభించరు ఈ సందర్భంగా వారు మాట్లాడు తు దాదాపు 3 కోట్ల 6 లక్షల రూపాయలు తో ఈ భవనం నిర్మించిన నున్నారు ఈ కార్యక్రమం గ్రంధాలయం చైర్మన్ అవైస్ చిస్తీ ఆర్డీవో కృష్ణ రెడ్డి.డి ఈ రాజన్. ఏయి రాధాకృష్ణ. ఇంజనీర్ అజిజ్. కాంట్రాక్టర్ మధు బాబు. తాంగేళ్లపల్లి రవి కుమార్. మార్కెట్ కమిటీ చైర్మన్ బాబు రేఖ. పోతాంశెట్టి వెంకటేశ్వర్ల. తదితరులు పాల్గున్నారు

## రావి భద్రారెడ్డి ఫంక్షన్ హాల్ లో 264 కల్యాణ లక్ష్మీ / శాదీముభారక్ చెక్కులు పంపిణీచేసిన కుంభం



**జనసముద్రం న్యూస్ జూన్3,యాదాద్రి భువనగిరి జిల్లా**

భువనగిరి పట్టణం రావి భద్రారెడ్డి ఫంక్షన్ హాల్ లో 264 కల్యాణ లక్ష్మీ / శాదీముభారక్ చెక్కులు (2కోట్ల 64 లక్షల 30వేల రూపాయలు), 52 సియంఆరెఎఫ్ చెక్కులు (20లక్షల రూపాయలు) లబ్దిదారులకు అందజేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి ఆర్ డి ఓ కృష్ణ రెడ్డి తహసీల్దార్ అంజిరెడ్డి గ్రంధాలయం చైర్మన్ అవెజ్ చిస్తీ మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబు రావు మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేష్ కృష్ణ రెడ్డి. నసం కృష్ణ. తాంగేళ్లపల్లి రవి కుమార్.కూర వెంకటేష్. చిక్కుల వెంకటేష్. బాబు రావు. తదితరులు పాల్గున్నారు.

## యాదాద్రి భువనగిరి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బాధ్యతలు స్వీకరిస్తున్న భాస్కర్ రావు గారికి ఘనంగా శాలువాతో సన్మానం



**జనసముద్రం న్యూస్ ,జూన్3,యాదాద్రి భువనగిరి జిల్లా :**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని భువనగిరి పట్టణంలో స్థానిక ఇంటిగ్రేటెడ్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు వారు గతంలో యాదాద్రి భువనగిరి లక్ష్మీ నరసింహ స్వామి ఈవోగా పనిచేసిన అనంతరం బదిలి పై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బాధ్యతలు తీసుకున్న వారికి రైస్ మిల్లర్ అసోసియేషన్ వాసవి క్లబ్ అధ్యక్షుడిగా పసుపు నూరి నాగభూషణం ఆధ్వర్యంలో భాస్కర్ రావు గారికి శాలువాతో ఘనంగా సన్మానించారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులకు సైకిళ్లు అందజేసిన ఎమ్మెల్యే కుంభం





**జనసముద్రం న్యూస్,జూన్3,**
**యాదాద్రి భువనగిరి జిల్లా :**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో పాల్గోన్న మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కలెక్టర్ హనుమంత రావు డిసిపి అక్షాంక్ష్ యాదవ్ అనంతరం రైతులకు వరి వంగడాలను, ప్రభుత్వ పాఠశలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినీ,విద్యార్థులకుసైకిల్లు అందజేసారు..

## పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు సైకిళ్ల బహుకరణ



**యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.03)**

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం కొండమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు కుమారి పట్నాల దివ్య ప్రియ,కుమారి గార్దాసు శరణ్యలు ఇటీవల పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు విద్యార్థినులను తల్లిదండ్రులను అభినందిస్తూ వారికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో సైకిళ్లను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గుమ్మడి ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లి ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు



**కామేపల్లి జన సముద్రం, జూన్ 3:**

తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని పలు గ్రామాల్లో జాతీయ జెండా ఎగరవేసి అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ సుధాకర్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో రవీందర్, ఎంఆర్సి కార్యాలయం వద్ద ఎంఈఓ , రైతు వేదిక వద్ద మండల వ్యవసాయ అధికారి తారా దేవి, సహకార సంఘం కార్యాలయం వద్ద సింగిల్ విండో చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం, ప్రభుత్వ మండల ఆరోగ్య కేంద్రం వద్ద మండల వైద్యాధికారిని శిరీష, పోలీస్ స్టేషన్లో ఎస్సై సాయికుమార్, కాంగ్రెస్ మండల కార్యాలయం వద్ద మండల అధ్యక్షుడు మనరసింహారెడ్డి, మండల ప్రత్యేక ప్రత్యేక అధికారిలు వివిధ గ్రామాలలో మండల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాని ఎగరవేశారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

## బీబీనగర్ లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

### -పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు గోలి పింగల్ రెడ్డి,పంజాల రామాంజనేయులు గౌడ్,పొట్టోల శ్యామ్ గౌడ్

**యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.03) జనసముద్రం న్యూస్**

బీబీనగర్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా బీబీనగర్ పట్టణ గ్రామపంచాయతీ లో,ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి.మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,పంజాల రామాంజనేయులు గౌడ్,పొట్టోల శ్యామ్ గౌడ్.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సంధిగారి బసవయ్య,మాజీ ఎంపిటిసి పంజాల




వెంకటేష్ గౌడ్,గడ్డం బాల్ రెడ్డి,బండారు ఆగమయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పెంటయ్య గౌడ్,మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్,మాజీ ఉపసర్పంచ్ దస్తగిరి,మాజీ వార్డ్ సభ్యులు బెండ ప్రవీణ్,టంటం రఘు,శ్యామల వేణు,శ్రీనివాస్గోరుగంటి,నరేష్,పొట్టఆంజనేయులు ,తుమ్మలనరసింహారెడ్డి,గుంటుపల్లిలక్ష్మీనారాయణ,గోలనకొండశేఖర్,మంగలింగేష్,చంగలి శ్రీరాములు, తాళ్ల జంగయ్య,అంతం లింగ రెడ్డి,రమణారావు, రాళ్లబండి వెంకటేష్,రాళ్లబండి మహేష్,జైనపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు దూడల మధు,ఆకుల సత్యనారాయణమరియు,కాసులసత్యనారాయణ,కాసుల వెంకటేష్,కాసుల మహేష్,నారగోని మహేష్ ,ఉప్పలంచిశ్రీకాంత్,ఓవల్ దాస్ శివయ్య,లోకదాసు ఉప్పలయ్య ,గోల్కొండ శేఖర్,పంజాల సదానంద గౌడ్ ,వీరు నాయక్,మంగ అశోక్,నరసింహ,సోమ శివకుమార్,నిఖిల్రెడ్డి,గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు ములకలపల్లి రాంబాబు ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణ అమరవీరులకు ఘనంగా పూలమాలలు వేసి నివాళు

**జనసముద్రం న్యూస్ జూన్3 హుజూర్నగర్ నియోజకవర్గం అలవాల రవి ఆర్సి**

హుజూర్నగర్ అడ్డరోడ్డు సెంటర్లో జెండా ఆవిష్కరణ చేసి పూలమాలలు వేసి ఘనంగా అమరులకు నివాళులర్పించారు ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం అనేది ఎందరో ఉద్యమ నాయకుల ప్రాణాలనుఫణంగాపెట్టి చావు ను లెక్కచేయకుండా చనిపోయినారు తెలంగాణ రాష్ట్రం సాధించడం జరిగిందని కెసిఆర్ గారు తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మారి మారిస్తే ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని పాతాళానికి తీసుకెళ్లడం దుర్మార్గం అని ఈ రేవంత్ ప్రభుత్వంఎలక్షన్ప్రక్రియభాగంగా ఉద్యమకారులకు ఇచ్చిన 250 చదరపు గజాల హామీని అమలు పరచకుండా ఆలయాపన చేయడం దుర్మార్గం అని ఎలక్షన్లో ఇచ్చిన హామీని వెంటనే అమలు చేసి





ఉద్యమకారులకు న్యాయం చేయాలని లేకపోతే రాబోవు కాలము కాంగ్రెస్ పార్టీ పుట్టగతులు కూడా ఉండవని ఈరోజు రేవంత్ రెడ్డి పరిపాలన లో పూర్తిగా విఫలమయ్యారని అందాల పోటీలను నిర్వహించడంలో ఉన్న శ్రద్ధ తెలంగాణ సంక్షేమ కోసం తెలంగాణ ను అభివృద్ధి పరచటంలో ఈ రేవంత్ రెడ్డి గారి లేదని తెలంగాణ ప్రజలు రాబోవు రోజుల్లో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం బాధపెట్టడం ఖాయమని బిఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోని ఖాయమని అన్నారు

ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు జిలకర అజయ్ దొడ్డ నరసింహారావు అడ్వకేట్ నగేష్ రామ్ రాథోడ్ పచ్చిపాల ఉపేందర్ ములకలపల్లి రాంబాబు పోల శ్రీనివాస్ గొబ్బిరామం సాయి నాగరాజు ఎస్.కె చాంద్ ఎస్ కే రఫీ శీలం వెంకీ మండల నాయకులు భాస్కర్ రెడ్డి ఎలమంద అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు..

### జాతీయ జెండా గులాబీ జెండా ఎగురవేసిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు..

**జనసముద్రం న్యూస్ జూన్ 03 ఎల్కతుర్తి మండలం.**

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద జాతీయ జెండా. గులాబీ జెండా ఎగరవేసి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎల్కతుర్తి మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ. తెలంగాణ కోసం కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి సబ్బండ వర్గాల ప్రజలను ఏకం చేసి ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాడి తెలంగాణ సాధించారని అన్నారు విద్యార్థులు మేధావులు తెలంగాణ కోసం అమరులయ్యారని అన్నారు

సాధించిన తెలంగాణను కెసిఆర్ రెండు పర్యాయాలు అన్ని రంగాలలో అభివృద్ధి చేసి దేశానికే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దారని అన్నారు అనంతరం ఎల్కతుర్తి మాజీ సర్పంచుల



ఫోరం మండల అధ్యక్షులు గొల్లె మాధవి మహేందర్ నూతన గృహప్రవేశం జరుపుకోగా వారి ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరి స్వామి, మాజీ వైస్ ఎంపీపీ తంగేడ నగేష్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తంగేడ మహేందర్, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు, మాజీ మండల అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి,మండల యూత్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి, సోషల్ మీడియా మండల అధ్యక్షులు గుండేటి సతీష్ నేత, మండల కార్యదర్శి జూపాక జడ్సన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు మదార్, వోడితల యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్, మండల సీనియర్ నాయకులు గుండా ప్రతాప్ రెడ్డి, దుగ్యాని సమ్మయ్య, హింగే రాజేశ్వరరావు, సాతూరి చంద్రమౌళి, ఇరువాల సతీష్, జంగం రాజు, హింగే శివాజీ,కోరే రాజ్ కుమార్, రాజేశ్వర్ రావు, బుస్సరీ శివాజీ ఉట్కూరి కార్తీక్, పాటి భాగవాన్ గౌడ్, అడ్డూరి నవీన్, అడ్డూరి అనీల్, అడ్డూరి శ్రీకాంత్, మైస పవన్, తదితరులు పాల్గొన్నారు

## త్యాగాల పునాధుల మీద ఏర్పడిన రాష్ట్రం

**- అమరుల త్యాగాలు వెలకట్టలేనివి**
**- విప్లవాల గని గోదావరిఖనిలో అమరవీరుల స్థూపన్ని అవమాన పరిచిన నగర పాలక అధికారుల పై కఠిన చర్యలు తీసుకువాలి:మద్దెల దినేష్**

**జనసముద్రం న్యూస్ : జూన్ 3 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )**

తెలంగాణ రాష్ట్రం దశాబ్దాల పోరాటాల తర్వాత, ఎన్నో త్యాగాల ఫలితంగా ఏర్పడిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం, ఇది కేవలం ఒక రాజకీయ సరిహద్దు కాదు, ఒక సంస్కృతి, భాష, సంప్రదాయాల యొక్క ఒక ప్రత్యేకమైన రాష్ట్రం 2014 జూన్ 2 న, ఇది ఒక కొత్త రాష్ట్రంగా ఆవిర్భావించి నేటికీ పదకొండు ఏళ్ళు అవుతున్న తరుణంలో ఈ పాదకొండేళ్ళలో ఏలిన ప్రభుత్వాలు వందేండ్ల విధ్వంసం జరుగుతుందని సామాజిక కార్యకర్త మద్దెల దినేష్ ఆగ్రహం వ్యక్తం చేసారు.

సోమవారం రోజున గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్వచ్ఛంద సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో అమరవీరుల స్తూపం దగ్గరికి చేరుకొని స్థూపానికి పూలమాలవేసి అనంతరం ఘనంగా నివాళులర్పించడం జరిగింది అన్నారు.

అనంతరం ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో సుమారు 1200 మంది విద్యార్థిలు యువత ప్రాణ త్యాగం చేసారని గుర్తు చేశారు.





నాడు యూనివర్సిటీలు ఉద్యమ నిలయాలుగా మారారని పిల్లాడిని నుండి వృద్ధుడి వరకు పిడికిలి బుగించి కన్నెర్ర చేసి ప్రాణాలు సైతం లెక్క చేయకుండాఉద్యమాలునిర్వహించడంజరిగిందన్నారు. మా నీళ్లు, మా నిధులు, మా ఉద్యోగాలు మాకు కావాలని పోరాటం చేసి రాష్ట్రాన్ని సిద్ధించుకుంటే దొరల పాలనా గడిల పాలనాలు కొనసాగిస్తున్నారని, మిగులు రాష్ట్రంగా ఏర్పడితే అప్పుల రాష్ట్రంగా మార్చారని ఆవేదన వ్యక్తం చేసారు.

ఇక రామగుండం నగర పాలక సంస్థ అధికారులు అయితే అవినీతి తప్ప మరొక ధ్యాస లేదని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ రోజున కానీ ప్రధాన చౌరస్తాలోని అమరవీరుల స్థూపన్ని ఘోరంగా అవమాపరిచారని అయిన ఆగ్రహం వ్యక్తం చేసారు.

పోరాటాల పురిటి గడ్డ విప్లవ చైతన్యం కలిగిన విప్లవాల గని గోదావరిఖని లో కనీసం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం అని తెలిసికూడా అమరవీరుల స్థూపనికి గౌరవ సూచికంగా అధికారికంగా ఎలాంటి అలంకరణ చేయకపోవడం అమరవిరులను అవమాన పర్చినట్టే అని వారు ఆగ్రహం వ్యక్తం చేసారు.


నిరంతరం రామగుండం నగర పాలక సంస్థ ముఖ్య అధికారులు అధికార పార్టీ నేతలకు అనుకూలంగా పనిచేస్తూ వారి మెప్పు పొందే ఎందుకే ప్రయత్నం చేస్తున్నారు తప్ప వారితో ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేకుండా పోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

అదేవిధంగా అమరవీరుల స్థూపాన్ని అగౌరవపరిచిన ప్రధాన అధికారులను సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ గారికి డిమాండ్ చేశారు.

ఇంకా ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు గోలివాడ చంద్రకళ, కంది సుజాత, సరిత, రామ, శిరీష, గడప శ్రీకాంత్, మల్లికార్జున్, రమాదేవి, స్వరూప, రామ, విజయ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు






**జనసముద్రం ప్రతినిధి తాండూర్ (జూన్ 3)**

తాండూరు పట్టణంలో మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విట్టల్ రెడ్డి జాతీయ జెండా ఎగురవేసి రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈకార్యక్రమంలో తాండూరు పట్టణ నాయకులు,వివిధ మండలాలఅధ్యక్షులు,కార్యవర్గసభ్యులు,సీనియర్నాయకులు,కార్యకర్తలు, రోహిత్ అన్న అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దెముల్ గ్రామపంచాయితీ ఆవరణలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**జనసముద్రం ప్రతినిధి పెద్దేముల్ (జూన్3)**

పెద్దేముల్ మండల కేంద్రంలో పెద్దేముల్ గ్రామంలో గ్రామపంచాయితీ ఆవరణలో పంచాయితీ కార్యదర్శి లాలప్ప అధ్వర్యంలో జాతీయ జెండాని ఎగురవేసి రాష్ట్ర అవతార దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అద్యక్షురాలు శోభారాణి,టీపీసీసీ మైనారిటీ కన్వీనర్ రియాజ్,గ్రామ కమిటి అద్యక్షులు డివై.వెంకటయ్య, సీనియర్ నాయకులు, డివై.నర్సిములు, జితేంధర్ రెడ్డి, రవిశంకర్,ఆనందాచారి,మాజీ ఎంపీటీసీ,ఆర్మీ రిటైర్డ్ విద్యాసాగర్,ఎర్ర రవీందర్,మాజీ వార్డ్ సభ్యుడు సత్తార్ మరియు పంచాయితీ సిబ్బంధి తధితరులు పాల్గొన్నారు.




## అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లులు మంజూరు - ఎమ్మెల్యే పాయం



**జనసముద్రం న్యూస్, మణుగూరు, జూన్ 3.**

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమ పథకాలు అందుతాయని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు.సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మణుగూరు కిన్నెర కళ్యాణ్ మండపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పినపాక మండలంలో నూతనంగా మంజూరైన ఇందిరమ్మ గృహాలకు పట్టాలను అందజేశారు. పినపాక మండలం,అమరారం గ్రామానికి చెందిన శీలం జ్యోతి, పోలబోయిన రమణ, కొట్టెం రజిత అనే మహిళలకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను అందజేశారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు, పినపాక మండలంలో గ్రామపంచాయతీ ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ సుధీర్ కుమార్, పినపాక ఎంపీడీవో సునీల్ కుమార్, ఎంపీఓ వెంకటేశ్వరరావు, గ్రామపంచాయతీ సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- జాతీయ జెండా ఎగురవేసి తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు..**
**- నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..**

**జనసముద్రంన్యూస్, జూన్ 3 ఎల్కతుర్తి మండలం.**

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సర్కిల్ సెంటర్ కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. జాతీయ జెండా ఎగురవేసి జాతీయ గీతాన్ని అలపించారు. తెలంగాణ రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీతోనే సిద్ధించిందని తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న వివిధ కార్యక్రమాలను వివరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు సుకినే సంతాజి, బొల్లె పోగు డాక్టర్ రమేష్ బాబు, సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు, సింగిల్ విండో డైరెక్టర్ ముప్పు మహేందర్, ఎల్కతుర్తి మాజీ సర్పంచ్ గొడిశాల యాదగిరి గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ (బక్కి), యూత్ కాంగ్రెస్ హుస్నాబాద్ అసెంబ్లీ



ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల చైతన్య, యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రటరీ మంద సుమన్ గౌడ్, మాజీ ఎంపీటీసీ గొర్రె ఆదం, బచ్చు బాపురావు, అంబాల రమేష్, బత్తిని శ్రీనివాస్, మేకల బాబు, కుర్ర ప్రకాష్, వీరమల్లు, రంజిత్ రెడ్డి, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశం లో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విట్టల్ రెడ్డి

**జనసముద్రం ప్రతినిధి తాండూర్ (జూన్ 3)**

తాండూర్ పట్టణం లో జరిగిన అడ్కిచెర్ల గ్రామానికీ చెంధిన మాజీ సర్పంచ్,పెద్దముల్ మండల్ మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు బి.జనార్ధన్ రెడ్డి మరియు గౌతాపూర్ గ్రామానికి చెంధిన పురుషోత్తం రెడ్డి,మల్ రెడ్డి నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులకు తన అభినందనలు తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పి.విఠల్ రెడ్డి వీరితో పాటు స్థానిక నాయకులు మాజీ గ్రంథాలయ చైర్మన్ రాజుగౌడ్, మాజీ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి,సీనియర్ నాయకులు పట్లోళ్ల నర్సిములు,బషీరాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు నర్సిరెడ్డి, తాండూరు పట్టణ పార్టీ అధ్యక్షుడు నయీం అప్పు,మాజీ కౌన్సిలర్ వరాల శ్రీనివాస్ రెడ్డి సీనియర్ నాయకులు తధితరులు పాల్గొన్నారు.



Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram